THE ANDHRA PATRIKA-MADRAS

భంణీ వారి
ప్రేమ
భానుమతి...నాగేశ్వరరావు...
నేడే చూడండి!

ఆంధ్రపత్రిక

శ్రీ మద్భగవద్గీత
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము
వెలరు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 14 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO. మంగళవారం 15-4-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

కాశ్మీర్ ముఖ్యమంత్రి అబ్దుల్లా ప్రసంగధోరణికి నెహ్రూ అసంతృప్తి

'అధ్యక్షపదవికి రాజెన్ బాబును పార్టీ అభ్యర్థిగా ఎంచడం లేదు'

యావద్భారత ప్రతినిధిగా ఉన్నతస్థానం అధిష్ఠించదగిన వ్యక్తి అని ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా డా. రాజేంద్రప్రసాద్ను రిపబ్లిక్ అధ్యక్షుడిగా నిలబెట్ట లేదని కాంగ్రెసు అధ్యక్షుడు పండిత నెహ్రూ నేడు యిక్కడ ప్రకటించారు.

రాష్ట్రీయ కాసవ సభలలోని కాంగ్రెసు పార్టీలకు లేఖవ్రాస్తూ పండిత నెహ్రూ ఇలా చెప్పారు అన్నారు ప్రతి కాంగ్రెసు పార్టీసభ్యుడు డా రాజేంద్రప్రసాద్కు వోటు చేయాలి జాతీయ మహాసాయకుడైయిన డా రాజేంద్ర ప్రసాద్ గారికి కాంగ్రెసేతరులుగూడా వోటు చేస్తారని ఆశిస్తున్నాము పార్టీ అభ్యర్థిగా ఆయనను మేము నిల్వబెట్ట లేదు యావద్భారత జాతి ప్రతినిధిగా ఆ మహనీయుడ్ని తిష్ఠవేసి అధిష్ఠించదగిన ఆయన అర్హుడైనందువల్ల ఆయనను నిలబెట్టాము గొప్ప మెజారిటితో ఆయన ఎన్నిక కావడం తథ్యము బహుశా ఈ మెజారిటి చాలా గొప్పదిగా వుండడం అర్థ్యకరము

ప్రొ॥ షా వ్యాఖ్య

కలకత్తా, ఏప్రిల్ 12 రాజ్యాంగ సభాసంద్వారా అధ్యక్షుడికి విస్తృతాధికారాలు లభిస్తూ వుండడంవల్ల పార్టీలకు అతీతులయినవారి ఆ ఉన్నత పదవిని అధిష్ఠింప అర్హులని, ఒకపార్టీ అభ్యర్థిగా డా రాజేంద్రప్రసాద్ అధ్యక్ష పదవికి పోటీచేయడం రాజ్యాంగ విధానముయొక్క అభిప్రాయానికి భిన్నమని చెప్పు ప్రొ॥ మాగారు జాతీయ కాసవసభ్యుల పరిషత్సభలో ఉపన్యసిస్తూ అన్నారు. 'రాజీనామా యిచ్చి ఏ పార్టీకి కాందవి అభ్యర్థిగా నిలిచినట్లయితే ఆయనకు పోటీలో చేయ నిలిచివుండేవాణ్ణికాదు. ప్రతిపక్షపక్షాలు ఆక్షేపం లేవదీయడమని వాగ్వాదం చేసినప్పటికీ నేను ఏపార్టీ పక్షమున నిలువలేదు' అని ప్రొ॥ షా గారు అన్నారు.

'డా॥ రాజేంద్రప్రసాద్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి'

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13. 'మన రాజ్యాంగ వ్యవస్థ ప్రకారంగా అభివృద్ధి కావాలంటే డా॥ రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక అవడానికిగాను అధ్యక్షపదవికి పోటీచేస్తున్నవారందరు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకోవాలి' అని కౌన్సిట్యూషన్ అట్ ఇండియా సొసైటీ కార్యదర్శి శ్రీ ప్రాణనాథ్ మెహతాగారు విజ్ఞప్తి చేస్తున్నారు 'డా॥ రాజేంద్రప్రసాదును పమర్థించడం కాంగ్రెసు ఆశయాలను, కార్యక్రమాన్ని సమర్థించడంకాదు ఆయన ఉన్నతమైన త్యాగమూర్తుడని, ఆ ఉన్నత పదవిని అలంకరించడానికి ఆయనకుగల యోగ్యత మరొకరికి లేదని అందరు అంగీకరిస్తారనే వున్నారు. కనుక ఈ విషయంలోనైనా మన సంకుచిత పార్టీ పక్షపాతాలను తంపుకొని జాతీయ శ్రేయస్సును విచారించవలసినదిగా' అని శ్రీ ప్రేమనాథ్ మెహతా తన ప్రకటనలో చెప్పుతున్నారు.

నికరంగా 5 గురు అభ్యర్థులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 భారతిప్రభుత్వాధ్యక్షుడి పదవికి డా॥ రాజేంద్రప్రసాద్, ప్రొ॥ కె టి, షా, హరిరాం, కృష్ణకుమార్ చటర్జీ, ఎల్ జి దేశాంగార్ల తిరస్కరణ దాఖలు చేయబడిన నామినేషన్లను రిటర్నింగ్ ఆఫీసర్ శాల్ నేడు స్క్రూటినీ అనంతరం ఆమోదించారు

ఓటర్ల జాబితా లేదన్న కారణంతో ఇంతకుముందే నిరాకరించబడ్డ శ్రీమతి సుమిత్రాదేవి నామినేషన్ మీద పంతం కంతూడా లేదని స్క్రూటినీ సమయంలో తెలియవచ్చింది ఈమె అభ్యర్థిత్వాన్ని సోషలిస్టుపార్టీ బలపరచలేదనీ దానిని ప్రతిపాదించిన సోషలిస్టు సభ్యులు ఆలోచించిగా ఆపనిచేశారనీ బొంబాయి సోషలిస్ట్ నాయకుడు త్రికందాస్ ప్రకటించారు

మంత్రులకు బహానాలు

మదరాసు, ఏప్రిల్ 14 ప్రస్తుతం కాలు వున్నవారికితప్ప మిగిలినమంత్రులందరికీ ప్రభుత్వం కాగ్లను పంపియ చేసింది మంత్రులు శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు, డా॥ యు కృష్ణారావు, రామనాథ్ గాజ, కె వెంకటస్వామినాయుడుగార్లకు స్వంతకార్లు వున్నాయి

రిపబ్లిక్ ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక

మే 12 న పోలింగు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 రిపబ్లిక్ ఉపాధ్యక్షుడి పదవి ఎన్నికకు ఎలెక్షను కమిషను ఈ క్రింది తేదీలు నిర్ణయించింది: నామినేషన్లకు ఆఖరు తేదీ ఏప్రిల్ 21 నామినేషన్ల పరిశీలనకు ఆఖరుతేదీ ఏప్రిల్ 23 నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరుతేదీ ఏప్రిల్ 25. అవసరమైతే పోలింగుతేదీ మే 12 పార్లమెంటు కార్యదర్శి శ్రీ ఎమ్ ఎన్ కౌలు రిటర్నింగు ఆఫీసరుగా నియమితులైనారు

ఓటర్ల పట్టికలో డా॥ రాధాకృష్ణన్ పేరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13. రిపబ్లిక్ ఉపాధ్యక్షుడి పదవికి కాంగ్రెస్ పక్షమున పోటీచేస్తున్న డా॥ రాధాకృష్ణన్ పేరు వోటర్ల పట్టికలో చేరి ఒక వారంరోజులు మాత్రమే అయింది ఢిల్లీలో గాని, మద్రాసులోగాని వారి పేరు వోటర్లపటికలో కనబడలేదు ఉపాధ్యక్ష పదవికి నిలవాల్సిందని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం కోరినప్పుడు వారు ఈ లోటు సర్దుబాటయింది నిబంధనల ననుసరించి ఎలెక్షను కమిషనువారికి 50 రూపాయలు చెల్లించి వారి పేరును వోటర్ల పట్టికలో చేర్పించారు

33 గురు కాంగ్రెసు వాదుల సస్పెన్షన్

మైసూరు కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయం

బెంగుళూరు, ఏప్రిల్ 13. పార్టీ అభ్యర్థులుగా తమను నిలబెట్ట చేయనప్పటికీ, ఇటీవలి ఎన్నికలలో పోటీగా నిలిచినటి 33 గురు కాంగ్రెసు వాదులను మరి 6 ఏండ్లపాటు కాంగ్రెసు సభ్యులుగా ఉండ వీలులేకుండా సస్పెండు చేయుటకు మైసూరు ప్రదేశ కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గంవారు నిన్నటి సమావేశంలో నిశ్చయించినట్లు తెలియవచ్చింది. ఈ సమావేశానికి హనుమంతయ్యగారు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ కాంగ్రెస్ సమస్యలు

ఢిల్లీకి రామానందతీర్థ, బింబాగార్ల ప్రయాణం

హైదరాబాదు, ఏప్రిల్ 13 సంస్థాన ముఖ్యమంత్రి రామకృష్ణరావు గారినుంచి వచ్చిన టెలిఫోను పిలుపు మేరకు హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు బిందూగారూ, కార్యదర్శులు రామచంద్రరావు, దేశాయిగారూ ఇవాళ ఉదయం విమానంలో ఢిల్లీవెళ్లారు ఆదివారమాలంలో స్వామి రామానంద తీర్థగారుకూడ వెళ్లారు హైదరాబాదు కాంగ్రెసు అధ్యక్షుడు 'నెహ్రూనుంచి టెలిఫోను పిలుపు వచ్చిందట

ఏ సందర్భంలో ఆయన అవిధంగా మాట్లాడవలసివచ్చిందీ అర్థంచేసుకోవాలి

ప్రజాపరిషత్తు సాగిస్తున్న విపరీత ప్రచారంపై భారత ప్రధాని ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: రణబీర్ సింగ్ పురాలో రెండు రోజులక్రిందట షేక్ అబ్దుల్లా చేసిన ఉపన్యాసాన్ని గురించి ప్రస్తావిస్తూ, "ఆయన ఈ ఉపన్యాస ధోరణి తన కేమంత హర్షించదగింది గా కనిపించ లేదని" ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ ఈ వేళ యిక్కడ అన్నారు

అయితే షేక్ అబ్దుల్లా సమస్యలను మనస్సులో పెట్టుకొని ఏభావాభినివేశంతో ఈ ఉపన్యాసం చేశాడా అనేది మనం ఆలోచించాలి," అని కూడా నెహ్రూ వివరించారు

ప్రధాని నెహ్రూ ఈ విధంగా తెలియజేశారు - "ఎవరుగాని ఒకానొక సందర్భంలోఅన్న ఒక మాటను, ఆ సందర్భంనుంచి వేరుచేసి విమర్శించటం సబబుకాదు

మతిసంస్థ అయిన జమ్ము ప్రజా పరిషత్తును దృష్టిలో నుంచుకొనే షేక్ అబ్దుల్లా ఈ ఉపన్యాసం చేశాడని నా అభిప్రాయం ఈ సంస్థ కాశ్మీర్ లో మత విభేదాలు రెచ్చిపెట్టి అంతః కలహాలను ప్రేరేపిస్తున్న విషయం అందరూ ఎరిగిందే

కాశ్మీర్ సంస్థానం ఇండియాకు ఇదివరకు దళులు పరచిన మూడుశాఖలనే కాక యింకా తిక్కన అన్న శాఖల మీదకూడ అధికారం అప్పగించివేసి ఇండియాలో అంతర్లీనమైపోవాలని ప్రజా పరిషత్తు వాంఛిస్తోంది అది అలా జరుగుతుంటటంలో తప్పేమీ లేదు కాని ప్రజా పరిషత్తు తన ఈ ప్రచారాన్ని సక్రమమైన మార్గాలలో నిర్వహించాలి. ప్రజా పరిషత్తు, చట్టబద్ధంగా 'పదుచుకోక' పోవటంవల్ల, ఇండియామీద 'పాకిస్తాన్ దుష్ప్రచారం పాగించడానికి అవకాశం కలుగుతోంది

పరిషత్తు ఇలా తెలిసి తెలిసి శత్రువులకు లాభం కలిగేపనులు చేయటంలోని అర్థం యేమిటో నాకు బోధపడటం లేదు" అని పండిత నెహ్రూ విమర్శించాడు.

జలియన్వాలాబాగ్ వీరుల స్మారక దినోత్సవ సందర్భంలో యిక్కడ జరిగిన ఒక బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ పండిత నెహ్రూ యిలా అన్నారు "పాకిస్తాన్ ఏ సిద్ధాంతం మీద ప్రతిష్ఠితంఅయిందో ఆ ద్విజాతి సిద్ధాంతాన్ని కాశ్మీర్ ముస్లింలు తిరస్కరించారు.

ఇప్పుడు యీ ప్రజాపరిషత్తు ఆ సిద్ధాంతాన్ని పునరుద్ధరించి, కాశ్మీర్ ప్రజలలో అంతర్విభేదాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తోంది ఇట్టిసందర్భంలో షేక్ అబ్దుల్లా పరిషత్తుకు తానుచెప్పవలసిన హితవేదో, వారికి అది నచ్చినా నచ్చకపోయినా చెప్పకతప్పదు షేక్ అబ్దుల్లా ఎలాంటి చిక్కును యెదుర్కోవలసి వస్తున్నదో, ఆయన పడుతున్న కష్టాలు ఏమిటో మనం కొంత అర్థంచేసుకోవాలి

ఏమైనా ఆయనచెసిన ఆ ఉపన్యాస ధోరణి సంతృప్తికరంగా లేదనే చెప్పాలి" అబ్దుల్లా ఆ ఉపన్యాసానికి ఒక వివరణ జారీచేయదలచినట్లు తనకు తెలియవచ్చిందనీ ఈ వివరణ రేపటికి పత్రికలలో ప్రకటింపబడగలదనీ, నెహ్రూ చెప్పుకొచ్చారు

అనంతరం ట్యునీషియా గూర్చిన ప్రస్తావన తెచ్చి, సామ్రాజ్యవాదాన్ని తుదముట్టించటమే ఇండియా ఆశయమనీ, ఈ ట్యునీషియా వివాదను భద్రతామండలి చర్చించను గూడా చర్చించకూడదని ఆగ్రరాజ్యాలు కొన్ని వాదించటం చూస్తే తనకు ఆశ్చర్యం అవుతున్నదనీ అన్నారు ఆఫ్రికా ఆసియా దేశాల సలహాసంఘం రాజ్యసమితి పాటించకపోయినట్లయితే, దాని ప్రాబల్యం ఆదేశాలలో క్షీణించిపోకతప్పదనిపండిట్ నెహ్రూ హెచ్చరిక చేశారు.

సాయుధపోరాట్యవ్యయాలను సైన్యంతో అణచి వేయగలటం అసంభవం ఐక్యరాజ్య సమితిని బలపరచడానికి ఇండియా మొదటన్నుంచీకూడా యథాశక్తిగా ప్రయత్నిస్తూన్నదనే విషయం జగద్విదితం

అంతర్జాతీయమైన వివాదాలను శాంతిపరంగా పద్ధతిపాటు చేయడానికి ఈ సంస్థ ఉద్దేశించబడింది ప్రపంచ శాంతిని పరిరక్షించటమే ఈ సంస్థ యొక్క ముఖ్యలక్ష్యం అనేది మరచిపోకూడదు చైనా విషయంలో ఐక్యరాజ్యసమితి పరియోచన ధోరణి ప్రదర్శించి వున్నట్లయితే, కొరియా యుద్ధమే వచ్చేదికాదు దూరప్రాచ్య సమస్యలన్నీ గూడా ఈ పాటికి పరిష్కారమై పోయేవి ఆఫ్రికా ఆసియా రాజ్యాల మాటలు పెడచెవిని పెట్టుట, ఐక్యరాజ్య సమితికి పరిపాటి అయిపోయింది ఇది సమితియొక్క పరువు ప్రతిష్ఠలకే భంగకరం" సమ్మట ఇండియాలోని ప్రెంచి ప్రాంతాల పంగతి ఎత్తి, "ఇండియా భూభాగంలో ఒక్క అంగుళం మేరకూడా విదేశీ పరిపాలన క్రింద వుండడానికి వీలులేదని" అన్నారు. ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించు కోవడానికి ఇండియా, ప్రయత్నిస్తున్నది ఈ ప్రయత్నం సంతృప్తికరమయినా యింకా కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు తప్పదు

ఇండియాలోని విదేశీ వలసలన్నీ కొలది సంవత్సరాలలో అంతరించి పోతతప్పవు

తిరస్కార దేశ ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పాగిస్తున్న కార్యక్రమాలపాల గురించి ప్రస్తావిస్తూ, ఇలా అన్నారు కొందరు కొందరికి ఎంతసేపూ ప్రభుత్వంలో వున్న లోటుపాట్లే తప్ప అదిచేసే మంచిపనులు ఏమీకన్పించవు ఇటీవల మనం అనుభవించిన బదీలోయ ప్రాజెక్టులూ, పెంపొందిన పరిశోధనాలయాలు చూసి తటస్థులైన విదేశీ పరిశీలకులు అనేకమంది ఆశ్చర్యం వెలిబుచ్చారు మనదేశంలో ఇప్పుడు ఒక మూతిపోత్సాహం వచ్చినదైతే చెల్లి విడుస్తున్నాయి కట్టెదుట కనిపిస్తున్న ఈ విషయాలను కాదనటం గుడ్డితనమే అవుతుంది. దేశంలోవున్న సంపద అందరికీ సమంగా పంచిపెట్టకూడాని కాని అసలు సంపద అనేదే లేనప్పుడు ఏమిటీ చెయ్యటం? అందుకని నేను చెప్పేదేమటంటే ముందుగా మనం అధికోత్పత్తి సాధించాలి, దేశసంపత్తిని వృద్ధిచేసుకోవాలి ఇందుకు తోడు జనాభా అభివృద్ధిచేసుకోవాలి ఇందుకుతోడు జనాభా అభివృద్ధిని గూడా అరికట్టడం అవసరం; లేకపోతే, దానివల్ల సమస్యాభారం దీనితో తీసిపోతుంది.

లండను, ఏప్రిల్ 14: టెహరాను లో లండన్ టైమ్స్ విలేకరిగా ఉన్న జేసిల్ బంటింగ్ 15 రోజులలోగా పర్షియాను విడిచి వెళ్లవలసిందిగా పర్షియా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

శ్రీ కంరన్ నాయర్ నిరాహారదీక్షా విరమణ

కార్మిక వివాద పరిష్కారంపై ప్రభుత్వంతో ఒడంబడిక

తిరువండ్రమ్, ఏప్రిల్ 13: తిరువాన్కూరు-కొచిన్ సమాఖ్య ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానంపట్ల నిరసనగా ఇప్పటికి పదిరోజులుగా నిరాహారదీక్ష సాగిస్తూన్న రిపబ్లికన్ పరిషత్ పార్టీ నాయకుడు శ్రీఎన్. శ్రీ కంరన్ నాయర్ నేడు తమ నిరాహారదీక్ష విరమించుకున్నారు

ఈ రోజున కార్మికులు నగరంలో బ్రహ్మాండమైన ఊరేగింపుజరిపి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేశారు ఇదివరకు యూరోపియనులు ఒక స్త్రీ ప్రయాణం చేస్తున్న కారును ఎవరో అడ్డగించారు కూడా ఆకారు ఎలాగో వారిబారినుండి తప్పించుకుంది వివిధ ప్రాంతాలనుండి వచ్చిన కార్మికులు, విద్యార్థులు ఊరేగింపుతో వచ్చి శ్రీ కంరన్ నాయర్ పెడలో పూలదండలు వేశారు ఊరేగింపులో ఒక భాగం ప్రముఖ మంత్రి ఎ జె జాన్ గృహం చేరుకున్నది అక్కడ కార్మిక నాయకులలో పలువురిని రప్పించి, ప్రముఖ మంత్రి వారితో చర్చించారు. ఆ తరువాత వారు హోమ్ శాఖామంత్రితోను, కార్మిక శాఖామంత్రితోను కూడా ఒక గంట సేపు సంభాషణలు జరిపారు అనంతరం పాయింకౌలంలోగా వివాదం పరిష్కరింపబడుతుందంటూ ప్రకటన జరిగినది

తూర్పు, ఈశాన్య, ఉత్తర రైల్వేల ప్రారంభోత్సవం

గోపాలస్వామి అయ్యంగారి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14. నేటి మధ్యాహ్నం భారత దేశంలో మరి మూడు కొత్త రైల్వేలకు ఇక్కడ ప్రారంభోత్సవం జరిగింది పూర్వ, పూర్వోత్తర ఉత్తర రైల్వేలకు రైల్వేమంత్రి గోపాలస్వామి అయ్యంగార్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు

రైల్వేల పునర్వ్యవస్థీకరణమన్నది చాలా ఆలోచించిన మీదటే జరుగుతున్నదనీ, పరీకరణంలో నిర్వహణా పొలధ్యిం ప్రధానంగా తీసుకోబడినప్పటికీ, ప్రాంతీయ ప్రజల అభిప్రాయాన్ని పాటించటానికి విశేషశ్రద్ధ తీసుకోబడిందనీ ఆయన తెలియజేశారు

ఈ పునర్విభజన కార్యక్రమంలో కల్లా చెప్పుకోతగ్గ విషయం దేశంలో ఉన్న ప్రధాన ఉక్కు, బొగ్గు పారిశ్రామిక మండలం అంతటికీ కలిపి ఒక రైల్వేను ఏర్పాటు చేయటమేనని, పూర్వ (ఈస్టర్న్) రైల్వేవిస్తారంతో ఇది సాధించబడిందనీ అయిన అన్నారు. ఈస్టిండియన్ రైల్వేలోని కొన్ని ప్రాంతాలు, బెంగాల్ నాగ్పూర్ రైల్వేను కలిపి ఏర్పాటుచేసిన తూర్పు రైల్వే విశాఖపట్నం, కలకత్తాలవంటి రెండు ముఖ్యరేవు పట్నాలను కలపటం, ప్రధాన పారిశ్రామిక మండలానికి రవాణా సౌకర్యం కలిగించటమేకాక, వివియోగం కాని ఖనిజసంపదతో నిండిఉన్న ప్రాంతాలలో జరుగుతున్నదని అయిన వెల్లడించారు

రైల్వే కార్మికులను ఉద్దేశించిమాట లాడుతూ పునర్విభజనవల్ల రిట్రెంచ్ మెంట్లు కానీ, మూతు, జాలుగు తొలగింపుల సిబ్బందిని నిర్బంధంగా బదిలీచేయటం కాకుండ జరగదని రైల్వేమంత్రి హామీఇచ్చారు. ఉద్యోగుల హక్కులు, సౌకర్యాలు, పదవులను కాపాడటానికి సాధ్యమైనంత పరమా చర్యలను తీసుకుంటామని నిర్ణయించారు అయిన అన్నారు. కొంతమంది అనవసరపు సిబ్బందిని అనవసరంగా ఉంచవలసి వస్తుందేమోనన్న విమర్శలకు సమాధానిస్తూ, వారు అనవసరం కావటమున్నది కేవలం శాస్త్రీయ విషయమేనని, దరిమిలా ఖాళీలుఏర్పడితే వాటి అందులో ప్రమేయంగల రిని, పనిలోనుంచి తొలగించరాదని వారు కోరుతున్న న్యాయబద్ధమయిన కోరికను పాటించాలని రైల్వేమంత్రి అన్నారు

దేశంలో రైల్వేలన్నిటినీ మీదను అధికారంవహించే సెంట్రల్ రైల్వే అథారిటీని గురించి ప్రస్తావిస్తూ, రైల్వే ఆర్థిక వ్యవహారాలు, ప్రయాణీకుల, రవాణా రేట్లు, అభివృద్ధి, నిర్మాణ కార్యక్రమాలు, జీతాలు, ప్రయాణీకుల సౌకర్యాలు, కార్మికవిధానం, పరకుల కొనుగోలు మొదలైనవాటి వన్నిటినీ ఈసంస్థే నిర్ణయించి, ప్రాంతీయ శాఖాధికారులచేత అమలు జరిపిస్తుందనీ, రైల్వే ఆర్థిక వ్యవహారాల్లో ప్రభుత్వానికి వస్తున్న ప్రాధాన్యతనుపట్టి ఈ సంస్థకు ఇన్నిన్ని అధికారాలు ఇవ్వబడినవనీ ఆయన తెలియజేశారు.

లాహోరు ఆస్పత్రిలో గఫర్ఖాన్‌కు శస్త్రచికిత్స

లాహోర్, ఏప్రిల్ 13 మూత్రరోగానికి సంబంధించిన ఒకానొక వ్యాధికి గాను ఖాన్ అబ్దుల్ గఫర్ గారికి ఈ వేళ యిక్కడ మేయో ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరిగింది శస్త్రచికిత్స అయిన తిర్వాత, ఆయన స్థితి సంతృప్తికరంగా వున్నట్లు అధికారికంగా ప్రకటించబడింది పాకిస్తాన్ పరాంతాంతాంత్రి జనాబ్ గుర్మాన్ ఆసుపత్రికివెళ్లి అబ్దుల్ గఫర్ ఖాన్ గారితో 15 నిముషాలు మాట్లాడివచ్చారు గఫర్ ఖాన్ గారు యింకా కొన్ని రోజుల పాటు ఆసుపత్రిలో నే వుంటారు.

రోడీషియాల ఫెడరేషన్‌కు తిరస్కృతి

సాలిస్‌బరీ, ఏప్రిల్ 13: ఉత్తర దక్షిణ రోడీషియాల ఫెడరేషన్ పథకాన్ని రోడీషియా జాతీయ మహాసభ వారు తిరస్కరించారు

తన శిరోజములకేదిమంచిదో ఆ మెకు తెలియును.

మీకు తెలియునా?

(కేశవర్ధిని వాడినవారిలో ఒకరు తలపోతో, అడిగినదేమిటి)

కెయిరపోతే అదెమార్గము పనుపడ కింది ఇప్పటినుండే మీ శిరోజములకు కేశవర్ధిని వాడండి, ఈ కేశవర్ధిని పర్యవసానము మీ కొప్పే అవుతుంది.

ప్రజలు తమ్మనుండ కేశవర్ధిని వాడితే, అది మెంబ్రాన్ పొడవును, కాంతిని వృద్ధిపరచుటే కాక, మధ్యవయసు మళ్ళేవరకు తలెంట్రుకలు నిండుగాను మనోహరకర్మలతో నల్లగాను మిగ మిగ లాడునట్లును చేయుటకు కేశవర్ధిని.

కేశవర్ధిని

కేశవర్ధిని వాడి అందమైన కురులను పెంచుకొనండి.

టునీషియా సమస్యపై చర్చకు సమితి సర్వసభ్య సమావేశం

ఆసియా, అరబ్ రాజ్యాల ప్రయత్నాలకు తగినంత బలం లభించకపోవచ్చు

సమితికేంద్ర కార్యాలయం (న్యూయార్కు), ఏప్రిల్ 12 ట్యునీషియా సమస్యపై చర్చించే నిమిత్తం ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంజరపడానికిఆసియా, అరబ్ రాజ్యాల ప్రతినిధివర్గాల వారు ప్రయత్నాలు సాగిస్తున్నారు, అయితే అట్టిచర్య జరగడానికి అవసరమైనన్ని దేశాలు ఈ ప్రయత్నాలను బలపరచడం జరుగకపోవచ్చునని ఇక్కడి పరిశీలకులు తెలుస్తున్నారు. పారిస్‌లో జరిగిన క్రిందటి జనరల్ అసెంబ్లీ సమావేశంలో మొరాక్కో సమస్యపై చర్చించాలనే ప్రతిపాదన ఇదేవిధంగా విగిపోయినది

పాకిస్తాన్ ప్రతినిధి ప్రతిపాదన

ఫ్రెంచి ప్రతినిధి హోవెనాట్ చేసిన ఆరోపణలకు తగిన సమాధానం ఇవ్వడానికై ముందలి సమావేశంలో పాల్గొనడానికి పది ఆసియా, అరబ్ రాజ్యాల ప్రతినిధులకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సోమవారంనాటి భద్రతామండలి సమావేశంలో పాకిస్తాన్ ప్రతినిధి ప్రొఫెసర్ అహ్మద్ బోఖారీ ఒక తీర్మానం ప్రతిపాదించనున్నారు

గతరాత్రి ఆసియా ఆఫ్రికా అరబ్ రాజ్యాల ప్రతినిధులు జరిపిన సమావేశానంతరం ఆ సమావేశానికి అధ్యక్షత వహించిన పర్షియా ప్రతినిధి అలీ గోలీ అర్దలాన్ పైవిధంగా ప్రకటించారు

జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరిపే ప్రతిపాదన గురించి చెబుతూ, తమ ప్రయత్నాలు సఫలమైనప్పటికీ ఒకటి రెండు మాసాలవరకు అట్టి సమావేశం జరుగకపోవచ్చునని కూడా అయిన అన్నారు.

ట్యునీషియా సమస్యను ముందిలి ఎజెండాలో చేర్చడంపై తాటస్థ్యం వహించినందుకు అమెరికా వైఖరిని "వాషింగ్టన్ పోస్టు" ఈ రోజున తీవ్రంగా విమర్శించినది.

"స్వాతంత్ర్య రక్షణార్థం ఫ్రాన్సుతో ముడిపెట్టకున్నా, అంతర్జాతీయ వ్యవహారాలలో స్వతంత్రంగా వ్యవహరించే హక్కు అమెరికా విడిచిపెట్టకూడదు బలవత్ప్రభుత్వాల క్షేమం కాపాడడానికి ప్రయత్నించకపోతే, తన బాధ్యతలు విస్మరించి తాటస్థ్యం వహించడము అమెరికాకు అపకీర్తికరం" అనికూడా ఆ పత్రిక వ్రాసినది

కొత్త మంత్రివర్గ అధికార స్వీకారం

ట్యూనిస్, ఏప్రిల్ 13 ప్రధాన మంత్రి సాలా ఎల్ దీన్ బహూస్ నిర్వరచిన మంత్రివర్గం నిన్న అధికారంలో ప్రవేశించినది ఈమంత్రివర్గంపట్ల నిరసనగా ట్యూనిస్‌లోని దుకాణాలన్నీ మూసివేయబడినవి.

నిన్న రాత్రి పొన్నీకు 18 మైళ్ళలో ఉన్న ఒక చిన్న రైల్వే వంతెనను ఎవరో బాంబు పేల్చి ధ్వంసంచేశారు. దూర గ్రామాలకు పంపబడి నిర్బంధంలోఉన్న ట్యునీషియనులలో ఇంతవరకు మొత్తం 119 మంది విడుదల చేయబడ్డారు.

2 లక్షలమంది భారతీయులకు సింహళప్రభుత్వ అన్యాయం

అధిక్షేపణ తెలుపవలసిందని కొలంబోలోని హైకమిషనర్‌కు భారత ప్రభుత్వాదేశం

కొలంబో, ఏప్రిలు 12. సింహళంలో చిరకాలవాసులై సింహళ పౌరసత్వమున్నటి 2 లక్షలమంది భారతీయులకు రాబోవు మే నెలలో జరుగనున్న ఎన్నికలయందు వోటింగు హక్కు లేకుండా సింహళ ప్రభుత్వం తొలగించింది ఈ విషయమై అధిక్షేపిస్తూ సింహళములోని ఇండియా హైకమిషనరగు శేషయ్యమీనను గారు సింహళ ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాయదలంచి యున్నారు అవిధముగా అధిక్షేపిస్తూ లేఖ వ్రాయవలెనని ఇండియా గవర్నమెంటు ఆదేశించినది సింహళ ప్రధాన మంత్రి డి ఎస్ సేనానాయకు గారితో కలసికొని మాట్లాడిరి కోలంబోమంత్రితో కూడా మాట్లాడిరి సింహళపౌరులైన వారి సంబంధిత తోటల్ వారితో వారు చేర్చాదమని సింహళ మంత్రులు వాగ్దానం చేశారు

1950 సం రిజిస్టరులో భారతీయుల పేర్లున్నూ, భారతీయులపేర వలెనే ఉన్నటువంటివారి పేర్లున్ను తొలగింపబడెను తమిళులు, ముహమ్మదీయులు కూడా తొలగింపబడ్డారు

ఇదివరకే భారతీయులలో చాలా అసంతృప్తి ప్రబలింది సింహళంలోని భారతీయ కాంగ్రెసు పథవాడు అహింసాత్మకమైన పోరాటం ఒకటి సాగించాలని ఆలోచిస్తున్నారు సింహళ ప్రధాని యొక్క జవాబును చూచి కొన్ని సమ్మెట ఈ పోరాటం సాగించవలసి ఉంటే సాగిస్తారు

గంటల పంచాంగం

సందన సంవత్సర చైత్ర బహు పంచమి 1953 సం॥ ఏప్రిల్ 15 మంగళవారం సూ॥ పంచమి ఉ 7-46 నక్షత్రం రే 5-47 తూ॥ రా 8-19 వర్జ్యం ప 12-8 ల 1-39 కు బహు షష్ఠమి ఏప్రిల్ 16 బుధవారం బహు॥ సప్తమి రా 8-45 తూ॥ రా 2-1 వర్జ్యం ప 12-28 ల 1-54 కు

ఆంధ్రపత్రిక

ఒడబడియు దొనరింపబడినది. ముద్రియము తన మనుజులు కగు శా కొడుంబకు నవిపేయమునకి వలాయుజుడు కరకమదర్శకపకుడు శ్రీలవ్ (మహాభారతము)

సందన సం॥ చైత్ర బహు పంచమి
మంగళ వారం

కాశ్మీరు - భారతదేశం

భారత దేశంలో మతతత్వానికి స్థానం వున్నంత వరకూ భారతసమితిలో కాశ్మీరు చేరికన్ని మినహాయింపులకు, పరిమితులకు లోబడివుండక తప్పదని ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా క్రిందటి గురువారం వెల్లడించారు భారత రాజ్యాంగాన్ని పూర్తిగా కాశ్మీరు సంస్థానానికి వర్తింపచేయాలనే ఆందోళన అవాస్తవిక మైనదని, ఉన్మాద జనితమని విమర్శించారు కాశ్మీరు ముఖ్యమంత్రి వైఖరిలో వచ్చిన ఈ మార్పు భారతీయులకే గాక, కాశ్మీరీలకు కూడా వింతగా, విపరీతంగా కన్పించకతప్పదు. యావత్ప్రపంచం ఏకమై అడ్డు వచ్చినా కాశ్మీర్‌ను కాపాడేందుకు కంకణం కట్టుకున్న ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ కూడా షేక్ అబ్దుల్లా అభిభాషణను ఆమోదింపలేకపోయినారు. హర్షింపలేకపోయినారు

క్రిందటి ఎన్నికల్లో మతతత్వవాదం ఘోర పరాజయాన్ని పొందిందనీ, దేశంలో మత అభిమాన, దురభిమానాలకు భారత దేశంలో స్థానం లేదని భారతీయ పౌరులు విస్పష్టం చేశారనీ పండిట్ నెహ్రూ ప్రభృతులు ఉద్ఘాటిస్తూ వచ్చారు. కాశ్మీర్ భారత దేశానికి దూరం కాకుండా మూసుకోవాలంటే భారతీయులు మత తత్వాన్ని నిర్మూలించాలని నెహ్రూ ప్రభృతులు క్రిందటి ఎన్నికల ప్రచారంలోనూ అంతకు ముందూ హెచ్చరిస్తూ వచ్చారు. కాశ్మీరు భారత దేశంలో చేరినా, చేరకపోయినా మతతత్వం అవాంఛనీయమనే భారతీయ పౌరులు భావిస్తూ వచ్చారు. కాశ్మీరు ఏమౌతుందో అనే భయంతో వోటర్లు క్రిందటి ఎన్నికల్లో మత తత్వ వాదులను కాదని కాంగ్రెస్ అభ్యర్థులకు వోట్లిచ్చ లేదు. ఈ పరిస్థితుల్లో కాశ్మీరు ముఖ్యమంత్రి ప్రవచనం భారత ప్రజా సామాన్యానికి వింతగానూ, విపరీతంగానూ కన్పించడంలో ఆశ్చర్యపడవలసింది ఏమీ లేదు..

జనవాక్య నిర్ధారణలో కాశ్మీరీలు భారత దేశానికి అనుకూలంగా తమ అభిమతాన్ని వెల్లడించగలరనే ఆశతో ఆ సంస్థానాన్ని పాకిస్తాన్ దురాక్రమణనుండి రక్షించేందుకు పూనుకోలేదు. ఏ నాటికైనా కాశ్మీరు భారత దేశంలోనే చేరిపోతుందనే నమ్మకంతో భారతీయులు కోట్లకుకోట్ల రూపాయిలను కాశ్మీరులో ఖర్చుచేయలేదు. కనుకనే కాశ్మీరు భారత దేశంలో చేరుతుందా, పాకిస్తాన్‌లో చేరుతుందా అనే విషయమై సామాన్యప్రజలు ఆందోళన చెందడం లేదు కాశ్మీరు లేక పోతే భారత దేశ మనుగడకే ముప్పు వస్తుందని ఎవ్వరూ భయపడడం లేదు భారత దేశం స్వాతంత్ర్యాన్ని పొందిన తరువాత సరిహద్దులలో నున్న దేశాల్లో భారత దేశంతో స్నేహంగా వుండే ప్రభుత్వాలు ఏర్పడితే బాగుండునని భారతీయులు, భారత ప్రభుత్వం కోరుకోవడంలో తప్పేమీ లేదు

కాశ్మీరు అబ్దుల్లా ఆ దేశాలను శిరసావహించి భారత దేశంలో చేరకుండా స్వతంత్రంగానే వుండి పోవడానికి నిశ్చయించుకోవచ్చును అప్పుడైనా క్రిందటి నాలుగు సంవత్సరాలుగా ఆ సంస్థాన సంరక్షణ బాధ్యతను స్వీకరించినందుకు భారతీయుల్లో ఒక్కరు కూడా పశ్చాత్తాపపడరు భారత దేశం కాశ్మీరు అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్గించుకోదని సంస్థాన ముస్లింలకు నచ్చ చెప్పడానికి షేక్ అబ్దుల్లాకు ఇంతకంటే ఏం కావాలి?

కాశ్మీరు వ్యవహారాల్లో భారతప్రభుత్వం జోక్యం కల్గించుకున్నదీ అంటే అది అబ్దుల్లాకు అధికారాన్ని కట్టబెట్టేందుకే అన్న విషయాన్ని సంస్థాన ముఖ్యమంత్రి అయినా కాదనలేడు ఎటొచ్చీ సంస్థానంలో అవాంతరం చెల్లించకుండా భూస్వామ్య విధానాన్ని రద్దు చేయడంమీదనే కొందరు భారతీయులు విమర్శించారు ఈ మాత్రపు విమర్శను కూడా కాశ్మీరు ముఖ్యమంత్రి సహించలేకుండా వున్నారు! బర్మా ప్రభుత్వం కూడా ఇదేవిధంగా ప్రవర్తించదలచినప్పుడు భారత ప్రభుత్వమే అభిక్షేపణ తెలిపియుండ లేదా? ఇతర దేశాలలోని ప్రభుత్వాలు అనువరిస్తున్న దేశాంగ, విదేశాంగవిధానాలను ఇతర దేశాల ప్రముఖులు, పత్రికలు విమర్శించడం లేదా? ఏమాత్రపు విమర్శనను కూడా సహింపలేనివారు అధికారపదవులలో వుండడానికి అర్హులా, అనర్హులా అనే విషయం ఎలావున్నా, అట్టివారు ఎంతోకాలం అధికారంలో వుండలేరు.

కాశ్మీరు ముఖ్యమంత్రి ప్రవచనం విని భారతీయులు ఎవ్వరూ కలతచెందరు. తమ ప్రవచనంవల్ల తమకే నష్టం కలుగుతుందని కాశ్మీరు ముఖ్యమంత్రే గ్రహించగలడు గురువారంనాటి తన ప్రవచనం అప్రస్తుతంగానూ అనుచితంగానూ వుందని శుక్రవారంనాటికి అబ్దుల్లా గ్రహించకలిగారు కనుకనే భారత సమితిలో కాశ్మీర్ చేరికకు సంబంధించిన నిర్ణయానికి తిరుగు లేదని తిరిగి విస్పష్టం చేయడంజరిగింది ఏదోవిధంగా కాశ్మీరు సమస్య పరిష్కారం కావలసిన సమయం ఆసన్నమౌతున్న సందర్భంలో ఇట్టి తొందరపాటు ప్రవచనాలుకూడదు.

చుట్ట, బీడీ, సిగరెట్టు ముట్టమని ఒట్టు

200 విద్యార్థుల సగస్వతీసాక్షి ప్రమాణం

జబల్పూరు, ఏప్రిల్ 13 మధ్య ప్రదేశ్‌లో జబల్పూరు పరిసరంలో పొన్నాలలోచెరిన హరీ ఆనే పూర్వో ఒక మిడిల్ స్కూలులో చదువుచున్న విద్యార్థులు 200 మంది చుట్ట, బీడీ, సిగరెట్టుముట్టమని ఒట్టు పెట్టుకొని సరస్వతీసాక్షిగా ప్రమాణంచేశారు విద్యార్థుల ఎదుటైనా ఈ కట్టుబాటును ఉల్లంఘిస్తే రూ॥ రు॥ జరిమానా చెల్లించడానికి ఒప్పుకున్నారు

వారి ఉపాధ్యాయులు చుట్ట, బీడీ సిగరెట్టులవల్ల కలిగే అనర్థములను గూర్చి వారికి బోధించగా వారికీపథం తోచాడు.

'భారతీయులపట్లరష్యా ప్రజలకు గాఢమైనసుహృద్భావంవున్నది'

స్వదేశానికి వచ్చిన రాధాకృష్ణగారి వివరణ

బొంబై, ఏప్రిల్ 14: యుద్ధవిషయమై ప్రసంగించడం రష్యాలో ఒక నేరమని రష్యాయందలి భారత రాయబారి పదవినుండి విరమించుకొంటున్న డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు నేడు యిక్కడ ప్రకటించారు

డా॥ రాధాకృష్ణన్‌గారు నేడు నిరూపణంలో లండనునుండి యిక్కడికి వచ్చారు. వారు కొజన్‌టోపీ ధరించి వుండిరి. ఈ టోపీని రష్యన్లు మీకు బహూకరించారా? అని ఆయన్ను చుట్టుముట్టిన రిపోర్టర్లు అడిగ్గా 'ఈ టోపీధరించడం వాకు చాలా యిష్టము ఎప్పుడు నేను దాన్ని ధరిస్తూవుంటాను' అని ఆయన అన్నారు

ప్రశ్నలకు సమాధానమిస్తూ డా॥ రాధాకృష్ణన్ ఇంకా ఇలా అన్నారు రష్యన్ల శాంతి కాముకత్వము అకృత్రిమమైనదని వాకు రూఢిఅయింది భారతీయులయెడల రష్యనుల సుహృద్భావము గాఢమైనదని రెండుసంవత్సరాలు రష్యాలో వుండడంవల్ల నేను తెలుసుకొన్నాను మన సమస్యలను రష్యనులు అర్థం చేసుకొన్నారు మన విదేశాంగ విధానమువారికి నచ్చింది భారతదేశం యొడల రష్యాప్రజలకు, వాయకులకు గౌరవంకలదు మనఆంతరంగిక సమస్యలను ధైర్యంతో, సమర్థతతో పరిష్కారం చేసుకొంటే మనం యొక్క ప్రయోజన కారులుగా వుంటాము"

మార్షల్ స్టాలిన్‌తో తన సంభాషణ విషయమై వ్యాఖ్యానింప డా॥ రాధాకృష్ణన్ విశదీకరించారు సోవియటు వాయకునితో మీరు చేసిన సంభాషణ విషయమై లండనులో శ్రద్ధచూపినదా అని అడిగ్గా ఆవిషయమై మీరు లండన్ను అడగాలి అని రాధాకృష్ణన్ గారు అన్నారు. రేపు వారు మద్రాసుకు బయలుదేరి వెళ్లుతున్నారు.

మధ్యవర్తిత్వంమాట నిజంకాదు

లండన్, ఏప్రిల్ 13: పశ్చిమ రాజ్యాలు సోవియటు యూనియను మధ్య తాను మధ్యవర్తిగా వుంటాడనే వార్త నిజంకాదని మాస్కోలో భారత రాయబారి పదవిని విరమించు కొని భారతదేశం వెళ్లుతూ యిక్కడికి వచ్చిన డా॥ రాధాకృష్ణన్ అన్నారు. 'నేను మధ్యవర్తినిగాదు గిద్యవర్తినిగాదు అంతా ఊహాగానమే. నా పేర అనేక ప్రకటనలు జరుగుతున్నవి. ఎట్టి ప్రకటనలూ నేను చేయలేదు.' అని డా. రాధాకృష్ణన్ అన్నారు.

ప్రాక్ పశ్చిమదేశాల మధ్య మధ్యవర్తిత్వంచేయ మీరు యిష్టపడితారా? అని అడిగ్గా 'ఆప్రశ్న ఉత్పన్నం కాదు' అని డా॥ రాధాకృష్ణన్ గారు అన్నారు.

మాస్కోనుంచి బయలుదేరడానికి పూర్వం గతశనివారం డా॥ రాధాకృష్ణన్ అరగంటసేపు మార్షల్ స్టాలిన్‌తో మాట్లాడారు. డా॥ రాధాకృష్ణన్‌తప్ప ఈ రెండేండ్లలోను స్టాలిన్‌ను దర్శించి మాట్లాడగలిగిన విదేశీయ రాయబారు లెవ్వరులేరు. లండన్ ఈవినింగ్ న్యూస్‌లో

ప్రకటన

లండన్ ఈవినింగ్ న్యూస్‌లో ఒక వ్యాఖ్యాన కర్త ఇలా వ్రాశాడు: గత శాంతిమిషన్ డా॥ స్టాలిన్ డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు చెప్పినదానిని సంపూర్ణ బాధ్యతతో పైట్‌హాలు వేచి వున్నది. భారత హైకమిషనరు శ్రీ కృష్ణమెనన్ చర్చిలుకు ఈ సంభాషణ యొక్క సారాంశమును తెలియజేశారు."

ఈ విషయాన్ని శ్రీ కృష్ణమెనన్ దృష్టికి తీసుకొనిరాగా ఈసందర్భమున పత్రికలలో పడ్డదంతా కేవలము ఊహాగానమే అని ఆయన అన్నారు మాస్కోనుండి భారతదేశం వెళ్లుతూ డా॥ రాధాకృష్ణన్ యిక్కడికి వచ్చారనీ స్టాలిన్‌తో తన సంభాషణ విషయమై ఆయన పత్రికాప్రతినిధులతో గాని, మరెవ్వరితోగాని మాట్లాడలేదని మెనన్ అన్నారు.

23 మంది సజీవ దహనం

యు. పి లో విషాద సంఘటన

మురాదాబాదు, ఏప్రిల్ 13. గత శుక్రవారంనాడు ఉత్తర ప్రదేశ్‌లోని శాహాబ్దా ద్వారా కాలూకాలో దాలుపూరు అనే గ్రామంలోని యిండ్లన్నీ తగలబడిపోయినాయి ప్రచండమయిన గాలివీచి మంటలు నలువైపులా వ్యాపించాయి ఆ మంటలలో 23 మంది కాలిచనిపోయినారు. 8 మందికి తీవ్రగాయాలైనాయి అప్పటికి చేర్చబడినారు. మరణించిన 23 మందిలో 9 మంది పిల్లలు. 10 మంది స్త్రీలు ఉన్నారు. 15 మేకలు 8 ఎద్దులుకూడా మంటలలో మరణించాయి.

రాజాజీతో కాళేశ్వరరావుగారి సమావేశం

మద్రాసు, ఏప్రిల్ 13: అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేటిసాయంత్రం ముఖ్యమంత్రి రాజాగోపాలాచారిగారిని కలుసుకుని సంభాషించారు.

కృష్ణానది నీటిమట్టం

ఈ 13 వ తేదీ ఉదయం విజయవాడవద్ద కృష్ణానది నీటిమట్టంఆపకట్టకు 2.60 [illegible] మీటరుగా ఉన్నది.

గెల్చిన సభ్యుని అర్హత రద్దు

డా॥ అమూల్ దేశాయి ఐదేళ్ల వరకు ఎన్నికల కనర్హుడని నిర్ణయం

బొంబాయి, ఏప్రిల్ 13: బొంబాయి ప్రభుత్వపు హోం శాఖామంత్రి మురార్జీ దేశాయిగారిని గత ఎన్నికలలో సోషలిస్టు అభ్యర్థియైన డా॥ అమూల్ దేశాయిగారు 19 వోట్ల తేడాతో థుల్సార్ నియోజకవర్గంలో ఓడించారు. కాని డా॥అమూల్ దేశాయిగారు నిర్దోషమైన తేదీలోగా నిర్దోషమైన పద్ధతిప్రకారము తమ ఎన్నికల ఖర్చు లెక్కలను జాబులు చేయలేదు అందువల్ల ఆయన కు సంబంధించిన ఎన్నికలలో పోటీ చేయుటకు అనర్హుడని ఎలెక్షను కమీషనరు నిర్ణయించాడని బొంబాయిలోని అధికార వర్గాలద్వారా తెలియచున్నది

మనూభాయి దేశాయి అను మరొక సోషలిస్టు అభ్యర్థి థుల్సారు నియోజకవర్గమునందొక రిజర్వుడు పథ్యత్వ స్థానానికి పోటీచేసి గెలువలేదు ఇతడు కూడా తన ఎన్నికల ఖర్చు లెక్కలను సక్రమంగా సకాలంలో జాబులుచేయనందున అదేవిధంగా 5 ఏండ్లవరకు ఎన్నికలకు అనర్హుడని నిర్ణయింపబడెను.

ఈ పొరబాటు కేవలం వ్యవహార నియమావళికి మాత్రమే సంబంధించినది కనుక, దానిని మన్నించే అధికారం చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ సుకుమార్ సేన్‌గారికి ఉన్నదని, తాను ఆయనకు అపీలు చేయబోతున్నానని, డా॥ అమూల్ దేశాయ్ తెలియజేశారు

ప్రంటు శాసన సభ్యుని రాజీనామా

హైద్రాబాద్ అసెంబ్లీ స్పీకరు ఆమోదం

హైదరాబాదు, ఏప్రిల్ 13: పెద్దముదిగాల నియోజక వర్గంనుంచి పీడీయఫ్. టికెట్టుమీద హైదరాబాదు శాసనసభకు ఎన్నికైన ఎ వెంకటరామారావుగారు పెట్టిన రాజీనామాను స్పీకరు వైద్యనాథ్‌గారు ఆమోదించారు. వీరి రాజీనామాతో శాసన సభలో ప్రంటుబలం 87 కు పడిపోయింది

హైదరాబాదు ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తాఖీదు

హైదరాబాదు, ఏప్రిల్ 13: వి శంకర్, కేశవరెడ్డి, జఫర్ హుసేన్, మధుసూదనరావు, ప్రభాకారిఅనే అయిదుగురు కమ్యూనిస్టు డిటెన్యూలను ఈనెల 18 వ తేదీనాడు తమ కోర్టులో హాజరు పరచవలసిందిగా సుప్రీంకోర్టు వారు హైదరాబాదు ప్రభుత్వానికి ఒక తాఖీదు పంపించారు

వైస్‌ఛాన్సలర్ల మహాసభ

హైదరాబాదు, ఏప్రిల్ 12 వ్యవసాయవిద్య పునర్వ్యవస్థను గురించి తగ్గ సవరణలలో ఢిల్లీయందు జరిగిన నిర్ణయాలను పునః పరిశీలనచేయుటకు భారతి విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల మహాసభ ఈనెల 22, 23 తేదీలలో ఇక్కడి పరిపాలనా కౌన్సిల్ సమావేశం కానున్నది.

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి కె యం మున్షీగారు ఈ మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

మహాసభ ముగిసిపోయిన పిమ్మట సభకు విజయంచేసిన ఉపాధ్యక్షులూ, మున్షీ దంపతులూ అందరూ అజంతా, ఎల్లోరా సుహేలయాల దర్శనార్థమై బౌరంగాబాదు వెళుతారు 26-వ తేదీకి హైదరాబాదుకు తిరిగివస్తారు

అటుపిమ్మట మున్షీగారు సంస్థాన ఆహార మంత్రి కొన్నారెడ్డిగారితో పాటు ఆహారపరిస్థితుల ప్రత్యేక పరిశీలనార్థమై నల్గొండజిల్లా పర్యటన గావించి వస్తారు.

మే 1 వ తేదీ నాటికి కొరియా యుద్ధ విరమణపై అంగీకారం?

సమితిఅసెంబ్లీప్రత్యేకసమావేశంజరిపే ఏర్పాట్లు

న్యూయార్కు, ఏప్రిల్ 13. మే 1 వ తేదీకి కొరియా యుద్ధవిరమణసంధిపై ఉభయ పక్షాలవారికి అంగీకారం కుదురుతుందనే ఆశాభావం అధికమౌతున్నది అందుచే జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరిపే ఏర్పాట్లను సమితి అధికారులు చురుకుగా కొనసాగిస్తున్నారు.

కొరియా యుద్ధ విరమణ సంధిపై అంగీకారం కుదిరినట్లు ప్రకటన జరిగిన తరువాత మూడు వారాలలో జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరపడానికి క్రిందటి ఏడాది పారిస్‌లో సమావేశమైన జనరల్ అసెంబ్లీ నిర్ణయించినది. కొరియా పునఃర్దరణ మార్గాలు అన్వేషించడానికి, కాణ్యయ సమస్యలు పరిష్కరించి ధనిశ్చయం నిర్ణయించడానికి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో కృషి జరుగుతుంది.

యుద్ధ విరమణ సంధిపై అంగీకారం కుదరడానికి ఇంతవరకు ప్రతిబంధకంగాఉన్న యుద్ధ ఖైదీల మార్పు సమస్య విషయంలో తమ ప్రతిపాదన భంగకరంకాని విధంగా సమితి ప్రతినిధులతో సమాధానపడడానికి కమ్యూనిస్టులు సంసిద్ధంగా ఉన్నారట. సమితి పైన్యాల అధీనంలోఉన్న యుద్ధఖైదీలందరిని విడుదలచేయాలని కమ్యూనిస్టులు మొదటినుంచి వాదిస్తూన్నారు కాని, ఉత్తర కొరియాకు తిరిగి వెళ్ళడానికి నిరాకరించే యుద్ధ ఖైదీలను కమ్యూనిస్టులకు అప్పగించడానికి సమితి ప్రతినిధులుని రాకరిస్తూన్నారు.

భారతనౌకాదళాభివృద్ధి

సర్వసేనాని వివరణ: విశాఖపట్నంలో యుద్ధనౌకల నిర్మాణం

కలకత్తా, ఏప్రిల్ 12 ప్రాచ్య సముద్ర జలాల్లో బ్రిటిష్ నౌకాదళం ఇదివరకు నిర్వహించిన పాత్రను ఇకముందు భారతి నౌకాదళం నిర్వహించకపోవటానికి తగిన కారణమేమీ లేదని భారత నౌకాదళ సర్వసేనాని వైస్ ఎడ్మిరల్ కీజే కెడిక్కడ విశాఖపట్నం గోష్ఠిలో హెచ్చరించాడు.

కట్చే పంపు భారత నౌకాదళ నిర్మాణ కార్యక్రమాన్ని వివరిస్తూ ఆయన ఈ ప్రస్తావన చేశారు.

త్వరలోనే విశాఖపట్నం నౌకా నిర్మాణశాలలో నౌకాదళానికి కావలసిన నౌకలు నిర్మించ బడతవనీ, బొంబాయిలో మెందటిరకం కొర్వెట్టా ఏర్పడుతుందనీ, అప్పుడే దానితోపాటు అరేబియనుయిందనీ ఆయన తెలియజేశాడు

ఆయన ఆగోష్ఠిలో ఇంకా ఈకింది అంశాలను వెల్లడించాడు

"భారత నౌకాదళపు ఆకయం అనుబంధ విమాన శాఖను ఏర్పాటు చేద్దామనే. దీనితోపాటు త్వరలోనే ఒక విమాన వాహకనౌకను కూడా కొనాలని ఉద్దేశించబడ్డది. ఆనౌక వచ్చినప్పుడు వెంటనే దానిని తీసుకువెందుకువిలుగా కొందరు నావికులకు కావలసిన శిక్షణ ఇచ్చే నిమిత్తం శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయబడుతున్నవి

వీటిలో ముఖ్యంగా కొచిన్ నౌకాశ్రయానికి విశేష ప్రాధాన్యత ఇవ్వబడుతున్నది. ఇది కొద్ది నెలల్లోనే కొంచం ఎక్కువ కాలంలో బ్రిటిష్ నౌకాదళంలో ఉన్న అత్యుత్తమ కేంద్రంగా తయారు కానుంది నౌకలనుంచి విమాన దళాలు దిగటానికి వీలుగా ఒక విమాన మైదానం కూడా నిర్మించ బడుతుంది.

భారత నౌకాదళాభివృద్ధి కార్యక్రమంలో మొదటి ఘట్టం గడచి రెండవ ఘట్టం ప్రారంభ మయింది అన్ని అంగాలూ సమపాళంగా ఉంటే నౌకాదళానికి కావలసిన హంగులన్నీ భారత దేశానికి ఇప్పుడు సమకూరినవి. దీనికి కావలసిన పథకాలన్నీ పూర్తి అవుతున్నవి నౌకాదళానికి అనుబంధంగా పనిచేసే విమాన బలంలోకి కావలసిన విమానాలతోపాటు అర్డర్లు ఇవ్వబడ్డవి. ఇంగ్లండుకు శిక్షణ కోసం పంపిన వారు అప్పుడే తిరిగి వస్తున్నారు కూడా.

అవాంతర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా తూర్పుతీరంలో ఒక పెద్ద నౌకా వ్యవస్థను నెలకొల్ప నిర్ణయించ బడ్డది విశాఖపట్నం నౌకా నిర్మాణ శాలలో నౌకాదళపు నౌకలు నిర్మించ బడతవి. ఇది మన దేశంలో యుద్ధ నౌకా నిర్మాణానికి ప్రారంభి మవుతుంది ఇప్పటివరకూ మనం మనకు కావలసిన నౌకలన్నిటిని బ్రిటిష్ నుంచి తెప్పించు కుంటున్నాము. అయితే నౌకల ఇంజన్లు, బాయిలర్లు మొదలయిన వాటి నిర్మాణానికి మరికొంతకాలం పట్టవచ్చును

కొచిన్‌లో ఇప్పుడు నౌకా, వైమానిక, యుద్ధవ్యూహ సంబంధమయిన శిక్షణ సమగ్రంగా ఇవ్వబడుతున్నది

భారత నౌకాదళానికి బ్రిటిష్ నౌకాదళం ఎప్పుడూ ఆప్తమిత్రంగా ఉంటుంది. భారత నౌకాదళం ఎంతి త్వరలో బలపడితే ప్రపంచ శాంతి రక్షణకు అంత త్వరలో తోడ్పడ గలగు. ఒక ఆకయంగల అన్ని నౌకాదళాలు ఒకేపద్ధతిలో పనిచేస్తే, సముద్రాలమీద శాంతిని కాపాడే ప్రపంచ నౌకాదళం ఏర్పడుతుంది

'సంస్కృత భాషాభ్యాసాన్ని ప్రోత్సహించాలి'

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్యభాషా కళాశాల వార్షికోత్సవంలోప్రధానన్యాయమూర్తిప్రభృతులఉద్బోధ

తిరుపతి, ఏప్రిల్ 12: శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య భాషాకళాశాల 67వ వార్షికోత్సవం యస్. సోమసుందరంగారి అధ్యక్షతన జరిగినది. మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పి రాజమన్నార్, న్యాయమూర్తి పి సత్యనారాయణ ప్రభృతి ప్రముఖులనేకమంది వార్షికోత్సవసభకు వచ్చారు

సభాప్రారంభములో కళాశాల ప్రిన్సిపాల్ పి వి రామానుజస్వామిగారు సభాసదులకు స్వాగతం చెబుతూ, మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు సహా అనేకమంది ప్రముఖులు యీ ఉత్సవసభకు రావడంవల్ల ఉత్సవం కోధయిందనుకుంటే మేగాక, యీ ప్రాచ్య భాషా కళాశాల పట్ల వారి శ్రద్ధాసక్తులుకూడా వెల్లడి యౌతున్నవని అన్నారు వాస్తవానికి యీ సభా వేదిక, మద్రాసు హైకోర్టు పూర్ణ బెంచిలా ఉన్నదని అన్నారు తిరువాతి ప్రిన్సిపాల్ గారు వార్షికనివేదిక చదివి వినిపిస్తూ, ఈ కళాశాలలో కళామణి విద్యుదంకోర్సు నెలకొల్పుటకు, ఉత్తర్వులు జారీచేయబడినట్లు తెలియజేశారు. తెలుగు 'ఎ' విద్యార్థి కోర్సులో 4 సంకీర్ణ శాస్త్రాలు, హిందీ 'బి' విద్యార్థి కోర్సులో 4 సంకీర్ణ శాస్త్రాలు యేర్పాటు చేయబడినవని, కొత్తగా యీ రెండు శాస్త్రములు యేర్పాటు చేయడంతో, యీ రెండు కోర్సులు సమగ్రమైనవిగా చేయబడినవని చెప్పారు.

క్రితం సంవత్సరం 28 గురు విద్యార్థులు, 178 విద్యార్థులు ఉన్నారు ఈయేడు విద్యార్థులసంఖ్య 196 పెరిగింది. విద్యార్థినులు 22 మంది ఉన్నారు సంస్కృతం తరగతులలో విద్యార్థులసంఖ్య కొంచెంతగ్గింది. సంస్కృతి విద్యార్థులసంఖ్య తగ్గకుండా చేయగలిగినంత చేస్తున్నాం కాని, సంస్కృత భాషలో పాండిత్యం సంపాదించడం కష్టభూయిష్టమనేమో, యితర భాషల వల్ల యీ రోజుల్లో ఎక్కువ ఉపయోగం కనపడుతుండేమో, సంస్కృతి తరగతులలో విద్యార్థులసంఖ్య తగ్గడానికి కారణంగా చెప్పవచ్చు. సంస్కృతభాషలో గొప్ప పారమ్పర్యం యిమిడిఉన్నా, అదివిస్మరింపబడుతుంది వెంటనే కట్టుదిట్టమైన చర్యతీసుకొని ఆ భాషను పునరుద్ధరించకపోతే ప్రయోజనం ఉండదు కళాశాలకు స్వంత గ్రంథాలయ మంటూలేదు ఓరియంటల్ ఇన్‌స్టిట్యూట్ వారి గ్రంథాలయమే విద్యార్థులకు, అధ్యాపకులకు ఉపకరిస్తున్నది ఆ లైబ్రరీలో 10898 వ్రాతప్రతులు, 20 651 తెలుగు, సంస్కృతం, తమిళ, హిందీ, ఇంగ్లీషు ముద్రితగ్రంథాలు ఉన్నవి. అందులో 1951 మరో 461 పుస్తకాలు సంగా వచ్చాయి రీడింగురూములో 60 రిసర్చి జర్నల్స్, పత్రికలు తెప్పించబడుతున్నాము.

1939 లో ఈ ప్రాచ్యభాషాసంస్థను ప్రారంభించినది లగాయితూ, ప్రొఫెసర్లు తెలుగురత్న తమ తీరిక వేళలను పరిశోధక పుస్తకప్రచురణకు కృషి చేసేటు ప్రోత్సహించడమే, మేనేజ్‌మెంటు వారు తమ విధానంగా పెట్టుకొన్నారు ఈ కళాశాలలో పనిచేస్తున్న ప్రొఫెసర్లలో కొందరు పరిశోధన కృషి చేయటకు చాలా అర్హతగలవారే కాని, విద్యార్థులకు బోధించడానికి ఎక్కువకాలం పడుతోంది అందువల్ల వారి పరిశోధన కృషి పరిమాణం చాలా తక్కువగానే కన్పిస్తుంది

న్యాయ ప్రొఫెసరు టి. వీరరాఘవాచారిగారు తంగరామానుజ ఛందోగ్యోపనిషత్ భాష్యమును సంస్కరిస్తున్నారు వ్యాకరణశాఖకు చెందిన ఎ సోమేశ్వర శర్మగారు తీరస్వామిని పాత వ్యాయ మోగోపవర్గవృత్తిని అని వ్యాకరణ గ్రంథమును సంస్కరించారు. ఈ గ్రంథముయొక్క వ్రాతప్రతి భారతదేశంలో ఒకే ఒకటి లభ్యమైంది సిద్ధాంతకౌముది అనే వ్యాకరణ గ్రంథానికి తెలుగులో వ్యాఖ్యానంకూడా యీయన వ్రాశారు త్వరలోనే యీ గ్రంథ ప్రచురణ జరుగుతుంది వ్యాకరణ శాఖాధిపతి ఆర్ రామమూర్తి శర్మగారు, తిర్వాహంబ్య అనే ద్వైత వేదాంతి గ్రంథాన్ని అమూల్య వ్యాఖ్యానంతో సంస్కరించారు. ఈ పుస్తకంకూడా త్వరలోనే ప్రచురింప బడుతుంది. ఆర్ పార్థసారథి అయ్యంగారు సంస్కరించిన, భగవద్గీత 'క్రియాధికారం' మను ప్రాచీన వేదాంతి గ్రంథము ప్రస్తుతం ముద్రింప బడుతున్నది"

ఈ కళాశాల నిర్వహణకుగాను యీయేడు 78 వేల రూ॥ లు ఖర్చైనవి శోభన పదుపాయమువైన 26 వేల రూ॥ ల ఖర్చుకూడా సైమెంటులో చేరిఉన్నదని మేనేజ్‌మెంటు వారికి ప్రభుత్వం 6 వేల రూ॥ ల గ్రాంటుగా యిచ్చిందనీ ప్రిన్సిపాలుగారు తమ నివేదికలో తెలియ పర్చారు.

పరీక్షలో విశిష్ట స్థానములు ఉత్తీర్ణులైన విద్యార్థులకు యస్. సోమసుందరంగారు బహుమతులు పంచిపెట్టారు సోమసుందరంగారు తమ అధ్యక్షోపన్యాసంలో యిలా అన్నారు

"మాతృభాషల అభివృద్ధికి చేయూతనివ్వాలనే సంకల్పంతో దేవస్థానం వారు యీ కళాశాలను ప్రారంభించారు. ఇది ఎంతయో ప్రశంసనీయమైన దర్శ. కడచిన 67 ఏండ్లుగా యీ కళాశాల అభివృద్ధి పథంలో నడపిన నిర్వాహకులు అభినందనీయులు"

"సంస్కృతి తరగతిలో విద్యార్థుల సంఖ్య యేటేటా తగ్గుతుండడం విచారకరం. సంస్కృతం అత్యంత ప్రాచీనమైన భాషలలో ఒకటి ప్రతివారు తెలుసుకోదగ్గభాష. సంస్కృతంయెడ శ్రద్ధాసక్తులు పన్నగిలడానికి కారణాలేమిటో తెలుసుకొని, ఆ కారణాలను తొలగించడానికి కళాశాలనిర్వాహకులు కృషి చేయాలని నా విజ్ఞప్తి సంస్కృతభాష నేర్చుకోవడం చాలా కమమన్న భావంతో, ఆ భాషను నేర్చుకోకుండా ఉండడం మంచిదిగాదు. ఆ భాషను నేర్చుకోవడానికి, జన సామాన్యంలో సంస్కృత భాషఅంటే అదరాభిమానాలు కలిగేట్లు చేయడానికి ఎంతప్రేమ అయినా తీసుకోవాలి."

పూర్వకాలంలో దేవాలయాలు కేవలం దైవారాధనకు మాత్రమే ఉపయోగపడేవిగావు, సంస్కృతి, పౌరస్వతము, జనంలో ప్రచారం చేయడానికి కేంద్రాలుగా ఉండేవి. తిరుపతి దేవాలయాధిపతులు, ప్రాచీన సంప్రదాయాన్ని అనుసరించడం ముఖ్యమైన విషయం అన్నిమఠాలు, దేవాలయాలు కళ, పౌరస్వతము ప్రజలలో వ్యాపకం చేయడానికి తీవ్రకృషి చేయటంలో తిరుపతి దేవస్థానం మార్గ దర్శకం కాగలదు"

కర్తె వెంకటస్వామి నాయుడుగారికి మద్రాసు మంత్రివర్గంలో స్థానం లభించినందుకు హోమసుందరం గారు అభినందించారు.

సందన సమర్పణతో వార్షికోత్సవ సభ సమాప్తి అయినది (స్వ.వి.)

శ్రీనివాసశాస్త్రి స్మారకోపన్యాసాలు

గవర్నరు శ్రీ ప్రకాశ్‌గారి ప్రసంగం

మద్రాసు, ఏప్రిల్ 14: మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు విన్న పాయంత్రం రసెల్‌పోలులో ఇచ్చే రైటానర్ బిల్ శ్రీ నివాస శాస్త్రి స్మారకోపన్యాసాలను ప్రారంభిస్తూ ప్రతికక్షులయెడ సౌమ్యభావంతో, పెద్దమనిషిగా సమస్యలను శ్రీనివాస శాస్త్రిగారు పరిష్కరించేవారన్నారు స్మారకోపన్యాసం చేస్తూన్న అల్లాడిగారిని రాజ్యాంగనిర్మాతలలో ఒకరుగా పేర్కొంటూ వారిలోని సుగుణాలు వారు బాధ్యతవహ

రాష్ట్రంలో గోధుమ మైలోధాన్యాల నిల్వలు

భారత ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వ అభ్యర్థన

బుదరాసు, ఏప్రిల్ 13. బుదరాసు రాష్ట్రంలో గోధుమలు, మైలోనిలవలు విశేషంగా పెరిగిపోయివుండే కారణమున ఆ పదుపరవాణా కొంత వరకు తగ్గించాలని ఇండియా ప్రభుత్వమును మదరాసుప్రభుత్వం కోరినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 19817 టన్నుల మైలో 82861 టన్నుల గోధుమలు నిలవకలవు. గోధుమల కొనుగోలుగూడా వారానికి 5000 టన్నులమంది దాటాపు పెయ్యిటన్నులకు తగ్గింది. దీనికి కారణం పై పదుకు ధర పెరగడమే కాలభాగం కారణమని తెలుస్తోంది.

ధాన్య సేకరణ

రాష్ట్రంలో ధాన్యసేకరణ ఏప్రిల్ 5 వ తేదీతో అంతమైనవారంలో అంతకు క్రితంవారంతోటి 8106 టన్నులు తగ్గింది. ఈవారంలో మొత్తంమీద 15941 టన్నులియ్యం సేకరణఅయింది. రాష్ట్రంలో పైతేదీవాటికి ధాన్యం నిలవ మొత్తం 440140 టన్నులు మార్చి 29 వ తేదిని 485298 నిలవఉండింది వరకంలో ఏప్రిల్ 10 వ తేదిని 15761 టన్నులియ్యం 58 శాతాల పదుకు ఉండింది.

సింగపూరుకు టపా

యస్. యస్. జలదుర్గ అనే స్టీమరు మదరాసునుండి సింగపూరుకు ఏప్రిల్ 19 వ తేదీ బయల్దేరి వస్తుంది ఆ స్టీమరులో పోవలసిన టపా ఏప్రిల్ 18 మధ్యాహ్నం 3 గం టలలోగా జనరలుపోస్టాఫీసులోను ఉప. 10 గంటలలోగా యితర పోస్టాఫీసులలోను చేయవలెను.

కల్మండపం రోడ్డులో వైద్యశాల

రాయపురం వాస్తవ్యుల సౌకర్యార్థం కల్మండపం రోడ్డులో కార్పొరేషను వైద్యశాల 11 వ తేదీని ప్రారంభమైంది.

రేడియో

ఏప్రిల్ 16 బుధవారం

విజయవాడ

ఉ: 7 తెలుగువా: 7–15 మద్రాసు (బి) వరె 7.30 మద్రాసు వరె 8 ఆంగ్లమువా:

మ: 1 మద్రాసు (బి) వరె 1.30 మద్రాసు (ఎ) వరె 1.40 హిందీలో వా: 1.50 తెలుగువా: 4 చిత్రవాణి (బి).

సా: 5–30 రామవరపు మన్మథరావు వీణ 5–50 దేవులపల్లి మన్మథరావు 6–10 స్థానిక ప్రకటనల వాతావరణము 6–20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6.30 గ్రామస్థులకార్యక్రమం పోపిలే (ఎంకిపాట) విశేషాలు కోళ్ళ వెంకటం రచన (ప్రవచనం) రచన. ప్రకటనలు 7 తెలుగువా: 7.15 గ్రామస్థుల కార్యక్రమం ఉత్తర గోగ్రహణం పురాణం 7.30 సంగీత శిక్షణ 7–45 కాంచిత్రం వార్తా సమీక్ష 8 రామవరపు మన్మథరావు, వీణ 8.30 దేవులపల్లి మన్మథరావు (గాత్రం) 9 ఆంగ్లమువా: 9–15 గ్రామఫోను కోరిన పాటలు

మద్రాసు (ఎ)

ఉ: 7 స్వాగతం 7–15 తమిళమువా: 7–30 వి పిళ్ళాయ్ వీణ 8 ఆంగ్లమువా:

మ: 12–30 ఆ ఎస్ పిరరావన్ వయోలిన్ 1 మహిళామంజరి (తమిళం) 1.30 గీతమంజరి (బి) 1–40 హిందీలో వా: 1–50 గానమంజరి (బి) 2 తమిళమువా: 2.10 హిందీపాటలు 2 30 మహిళ యతీంద్రశ్రీనుడు ఎస్ గోవిందరాజన్ 4 మద్రాసు (బి) వరె 4–30 పాశ్చాత్య సంగీతము

సా: 5–30 బందెబాన్ సారంగి, 6 ఆంగ్లమువా: 6.10 స్థానిక ప్రకటనలు వాతావరణం వాణిజ్య వా: (ఆంగ్లమువ) 6–20 ఆ మందరి (గాత్రం) 7 గీతమంజరి 7–15 తమిళమువ వా: 7–30 అంత్రపమ్మేళనము 7.45 పాడవత్తకం వోక్కం (తమిళ (ద్రవంగం) 8 వాణి వరిత్ర (కీర్తనలు) 8–15 ఆ విశ్వనాథన్ (గాత్రం) తి అంగ్లమువా: దేవనంగీతం (ద్రవంగం) (అంగ్లం) 9.30 మద్రాసు (బి) వరె

మద్రాసు (బి)

ఉ: 7 తెలుగువా: 7–15 అరియుమపడి కామమాలయ్య (గ్రామం) 7–30 మద్రాసు (ఎ) వరె మ: 12 ఆంగ్లమువ కార్యక్రమం 12–15 ఎస్ రాజేశ్వరరావు (గాత్రం) 12–30 మద్రాసు (ఎ) వరె 1 గీతమాలిక (బి) 1.30 ఆంగ్లమువ వా: 1.40 గీతమంజరి (బి) 1–50 తెలుగువా: 2 గోటువాద్యము నిలయ విద్వాంసులు 2–10 హిందీపాటలు 2.30 మద్రాసు (ఎ) వరె 4 వ ఎస్ బాలసుబ్రహ్మణ్యం (గాత్రం) 4.30 మద్రాసు (ఎ) వరె

సా: 5–30 మద్రాసు (ఎ) వరె 6–20 సాయంసంగీతం 6–30 గ్రామస్థుల కార్యక్రమం పోపిలే (ఎంకిపాట) విశేషాలు అరవపు రాజాది కోళ్ళ వెంకటం రచన (ప్రకటనలు 7 తెలుగువా: 7–15 గ్రామస్థుల కార్యక్రమం ఉత్తర గోగ్రహణము (పురాణం) 7–30 మద్రాసు (బి) వరె 7–45 పాశ్చాత్యపుస్తకము ప్రధానాకర్షణములు (ప్రవంగములు) (ప్రవంగం) 8 వ్యయాదివత్సర హాస్యరూపకం 8–30 మద్రాసు (ఎ) వరె 9–30 తంబోర్కొట్టై ఎస్ రామమూర్తి 10 రాత్రి యు సంగీతము

హైదరాబాద్

ఉ: 7 తెలుగువా: 7–15 ఆ. మహావధాన వీణ 7–45 చిత్రాలా ఆర్ ఆ హోబాజర్ 8 ఆంగ్లమువ వా: 8–15 క్యారేటేకర్ విథర్ అహమ్మద్‌ఖాన్ 8–45 చిత్రాలా ఆర్ ఆ హోబాజర్ 9 ఉర్దూలో వా:

మ: 12–30 ఎస్ మజర్ (బి) 12–5[illegible] మహారాష్ట్రమువ వా: 1 ఖుర్దీద్ 1–10 కరంబారి(బి) 1–30 ఆంగ్లమువ వా: 1–40 గీతమంజరి 1–50 తెలుగువ వా:

సా: 5–30 పిల్లల కార్యక్రమం 6 ఆంగ్లమువ వా: 6–10 స్థానిక ప్రకటనలు 6–15 క్యాల్‌మూల్ విథర్ మహమ్మద్‌ఖాన్ 6.30 కవిసాహిత్యం (సంస్కృతం) (ద్రవంగం) 6 45 గ్రామఫోను కాగూర్ మహాపిశాచ ప్రబోధకీర్తనం విశేషాలు మార్కెట్‌రరలు వాతావరణం 7 తెలుగువ వా: 7–15 గ్రామఫోను స్థల కార్యక్రమం కిటికీలో శ్రీమూర్తి (నాటిక) రచన అని పెట్టె సుబ్బారావు స్థలం పాటలు కె శారదాంబ 7–45 కన్నడమువ వా: కె ఉర్దూలో వా: 8–15 అనహనం పఠనాలు (అంగ్ల ప్రవంగం) 8–30 టి మహావధాన వీణ 9 అంగ్లమువ వా: 9–15 హిందీలో వా: 9–30 జస్ దయాపాత్రా (హిందీనాటిక) 10 తరాజా విథర్ అహమ్మద్‌ఖాన్.

శాసనసభా కార్యక్రమ సలహా సంఘం

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి ప్రకటన

మదరాసు, ఏప్రిలు 14: శాసనసభా కార్యక్రమ నిర్ణయ సలహాసంఘమును ఏర్పాటుచేస్తూ, పార్లమెంటు స్పీకరు పుత్తిద్య పనుసరించి ప్రకటించబడిన ప్రకటనను శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నేడొక ప్రకటన చేశారు.

అందులో వారు ఇల్లా తెలియజేశారు: "ఇటువంటి సంఘమును యేర్పాటుచేయుటవల్ల శాసనసభా కార్యనిర్వహణ ప్రభుత్వము కక్షి, ప్రతిపక్షమువకు కూడా సుఖపు అవుతుందని అన్నారు. కేంద్రములో ఇలాంటి సంఘం యేర్పడగా మే రాష్ట్రాలలోకూడా ఇలాంటిది ఏర్పడతాయి. అందులోనే ప్రముఖదంపుంది స్పీకరు సభాధ్యక్షుడు ఎంత తెలివి కలవారైనా ఒకపిల్లుపై చర్చ ప్రారంభమైన తరువాత, అది ఎల్లావస్తుందో చెప్పలేరు అదీగాక వారికి అప్రధానంగా తోచినదానికి ప్రాధాన్యం ఏర్పడవచ్చును. అమల్లోకి వచ్చేటప్పటికి ఇది కేవలం చర్చను అణచివేయటము అవుతుంది బిల్లులకు సైనుపేబిల్ వేయటం ప్రజాస్వామ్య సిద్ధాంతాలను గౌరవించాలంటే అవరణ పాధ్యంకాదు. చర్చను క్రమబద్ధంగా నడిపే మనుతో ప్రతిపక్షము, మైనారిటీల హక్కులను అణచివేయుటకు కిటకంగా పనికి వస్తుంది ఏ నియమాలు లేనప్పుడే నియంతృత్వం ఎంతదూరం వెళ్ళింది అదాయపన్ను (విచారణ కమిషన్) సవరణ బిల్లుపై పార్లమెంటులో చర్చ జరుగుతుండగా అబిల్లు మూడవ రీడింగులో పథ్యులను మాట్లాడనివ్వనప్పుడు జరిగిన చర్చను గమనిస్తే తెలిసిపోతుంది. ఆ సందర్భంలో స్పీకరు నిర్ణయం నిరంకుశంగా వుందని కుంగ్రా అన్నారు. అది అతరాలా నిజం. ఇప్పుడున్న నిబంధనలక్రిందే ఇది జరిగింది ప్రభుత్వానికి ఏమనుబలం వున్నపథలో సలహా సంఘం ఏర్పడితే ఎల్లా వుంటేది మీరే ఊహించుకోవచ్చును. ప్రతిపక్షము, అల్పసంఖ్యాకుల అభిప్రాయాలను వెల్లడించుటకు వీలులేకుండా ప్రభుత్వం తనపని తాను కొనసాగించుకు పోతూ వుండేదన్నను. కార్యవర్గం నిరంకుశంగా వ్యవహరించకుండా అదుపులో వుంచేందుకనే ప్రాపీజరు నిబంధనలు ఏర్పడ్డాయనీ ప్రజాస్వామ్యం ఊపిరి తెలిపినవారు గ్రహించగలరు.

కార్యక్రమమును కంట్రోలు చేసే అధికారం ప్రభుత్వాలకు వుంది చర్చలను పరిమితం చేయుటకు బిల్‌లు వుండనే వున్నారు. స్పీకరుకు పునరుక్తి లేకుండా బుద్ధి పూర్వకంగా నియమము ఉల్లంఘన జరగకుండా చూసే అధికారంవుంది. ఈపరిస్థితులలో ఇంకో సలహా సంఘం అనవసరం. కనుక శాసనసభ్యులు మూడవ రీడింగులో చర్చను నిరాకరించి స్పీకరు చేసిన ప్రతిపాదనను పరిశీలించి ప్రతిఘటించాలని శాసనసభ్యులను కోరుతున్నాను.

సిమెంటు బ్లాకు మార్కెట్ నేరం

ఏలూరులో వర్తక ప్రముఖుల అరెస్టు

ఏలూరు, ఏప్రిల్ 11: ఈ పట్టణంలో ప్రముఖవ్యాపారస్తులైన శ్రీయూ కేటి శేషగిరిరావుగారినీ, వారి కుమారుడు సుబ్బారావుగారినీ, సిమెంటు బ్లాకు మార్కెటులో అమ్మినవారనీ, బట్టా సూర్యనారాయణను, కె. యం ఇబ్రహీమ్ అనువార్లను, కడపప్పు బ్లాకుమార్కెటులో అమ్ముచున్నదని మరదాలి పాపమ్మనుఅరెస్టు చేసి, జామీనుమీద వదలివారు పై అరెస్టులో చేయడంలో, ఏలూరుపోలీసు నిరంకారాలు పోలీసువారికి సహకారం చేశారు. స్వ వి.

హరిజన నివాసాలకై 12 ఎకరాల భూమి

సికాబూబాబాదు, ఏప్రిల్ 11 హరిజన సంక్షేమ కేంద్ర నిర్మాణానికై కరంగల్లుజిల్లా అధికారులు సికాబూబాబాద్ మాన్ ఫ్యాక్టరీ వద్దనుల 12 ఎకరాల ఒక విశేష స్థలాన్ని మంజూరు చేశారు. ఈ సంక్షేమ కేంద్రంలో వారాక ధాన్యం దిబో, వసూలు రాత్రి పాఠశాలలు, సహకార పరపతి సంఘం, హరిజన విద్యార్థులకై ఒక వసతిగృహం కూడ ఉంటాయి.

పాతపదవులకు కొత్త మంత్రుల రాజీనామాలు

మదరాసు, ఏప్రిల్ 14 మదరాసు కార్మికశాఖ మంత్రి డాక్టర్ యం. కృష్ణరావుగారు మదరాసు కార్పొరేషను పర్యవేక్షణకు మంత్రి శ్రీ వెంకటస్వామినాయుడుగారు తిరుపతి దేవస్థానంబోర్డు అధ్యక్షులకును విద్యామంత్రి డాక్టర్ యం వి కృష్ణరావుగారు గ్రామోద్ధరణమంత్రి శ్రీ యస్ వి పి. పట్టాభిరామరావుగారు ఆంధ్ర విశ్వవిద్యాలయ పథ్యత్వాలకును రాజీనామాలిచ్చారు.

'అన్నిపార్టీలకూ అతీతమైన రాజ్యస్థాపనలో మద్రాస్ మార్గదర్శకం కాగలదు'

ముఖ్యమంత్రి రాజాజీ విశ్వాసం

రాష్ట్రంలో కాంగ్రెస్ పరాజయం అందరినీ ప్రమత్తులను చేసిందని వివరణ

మద్రాసు, ఏప్రిల్ 14: "చెన్నరాష్ట్రంలో కాంగ్రెసుకు ప్రాప్తించిన 'ఈ చెడూ ఒక మంచికే' అన్నట్లుఖుంది. యావద్భారతంలోను విజయభేరీ మోగించిన కాంగ్రెసుకు చెన్నరాష్ట్రంలో కల్గిన ఈ అపజయం మనల అప్రమత్తులచేసి కట్టుబాటుతో నడవటానికి మంచి గుణపాఠం నేర్పింది జీవితంలో పర్వదశలనూ దవిచూసి, ఇక వివిధ రామాయణాలను సేకరించి పారాయణచేసి పరిశోధనచేద్దామని ఆయత్తమై ఆత్మసామ్రాజ్యపట్టాభిషేకానికి సన్నద్ధుడనైన నన్ను ఆనాడు రామచంద్రుని కర్తవ్య నిర్వహణకు వనవాసమునకు దామ్మని దేవతలు హెచ్చరించినటుల, ఈనాడు సెక్రటేరియట్ అనే అడవిని పాలింపుమని శాసనసభ్యులు కర్తవ్యప్రబోధముచేసినారు పదవి పెద్దదా, చిన్నదా అనే శంక లేక 'కర్మణ్యేవ అధికారస్తే' అనే గీతావాక్యాన్ని అనుసరించి దేశప్రజలకు నా విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించడానికి ఈ భారాన్ని స్వీకరించాను" అని మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం తిరువల్లిక్కేణి సముద్ర తీరంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ చెప్పారు

ఈశ్వరేచ్ఛవల్లనే ఈ జగత్తంతా కదులుతోందనీ, తాను ఈశ్వరాజ్ఞవల్లనే ఈ పదవికి వచ్చానని, స్వరాజ్యమన్నది ఒకపక్షరాజ్యం కాక సర్వప్రజారాజ్యమనీ, అన్ని పార్టీలకు అతీతమైన రాజ్యం ఏర్పడటంలో యావద్భారతానికి మదరాసు రాష్ట్రం ఆదర్శం కాగలదనీ, సర్వప్రజా ప్రాతినిధ్యమైన ప్రజాస్వామ్యం ఇక్కడి పని చేయగలదని ఆశిస్తున్నానని రాజగోపాలాచారిగారు అన్నారు మదరాసు జిల్లా తమిళ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శివజ్ఞానగ్రామణిగారు సభకు అధ్యక్షత వహించారు అనేక వేలమంది ప్రజలు సభకు హాజరయ్యారు. రాజాజీ రాకడంతోనే రాజాజీకై అనే నినాదాలతో ప్రజలు జయఘోష పెట్టారు.

సముద్రతీరాన ఎత్తుగ ఏర్పాటుచేసిన విద్యుద్దీపాలతో అలంకరించిన వేదికపై మదరాసు ప్రభుత్వ ధర్మాదాయాల మంత్రి శ్రీ కళత్తై వెంకటస్వామినాయుడు, విద్యామంత్రి శ్రీ మల్లవరపు వెంకటకృష్ణారావు పరిశ్రమలుమంత్రి డాక్టరు యు కృష్ణారావు, పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు కొత్త రఘు రామయ్య, సి ఆర్. వరదేంహం, శ్రీ రాజా ముత్తయ్యచెట్టియార్, శ్రీ సి పి సుబ్బయ్య, వెంగల్వరాయన్ ప్రభృతులు ఆసీనులయ్యారు

శ్రీ శివజ్ఞానగ్రామణి రాజగోపాలాచారిగారికి హృదయపూర్వకంగా స్వాగతమిస్తూ వారుఅయిదు పాలుల రాజ్యంచేసినా ఆరేండ్లు రాజ్యం చేసినా రాష్ట్రప్రజలు కష్టాలు తీరిపోగలవనీ, వారిపలు కురవగలవనీ, ప్రజలకు వచ్చిన ఇక్కటం పోగలదనీ ఆశిస్తున్నామన్నారు

టి వెంగల్వరాయన్‌గారు రాజాజీ నామినేట్ పథ్యుడుగా వచ్చినందుకు ప్రకాశంగారు విమర్శించినారనీ, వారు చెప్పిన గ్రంథంలోనే డిపాజిట్ పోయినవారు కాసవదిగకు పంటపై రాకడం ఆక్షేపించబడిందనీ, రాజాజీ పరిపాలనలో ప్రజలకువచ్చిన కష్టాలు పోగలవని ఆశిస్తున్నామన్నారు.

శ్రీ సి పి సుబ్బయ్యగారు ఆరేండ్లుగా చెన్నరాష్ట్రవాసులు రాజాజీని మరచిపోయారనీ, ఆ అపరాధానికి మన్నింపుకోరడానికి యీ బహిర్గండమైన సభ యేర్పాటైందనీ అన్నారు స్వరాజ్యంపోరాటంలో అంతా ఒకటిగా పనిచేసిన ప్రకాశం ప్రభృతులంతా తిరిగి కలిసిపనిచేసేభాగ్యం కలుగుతుందని తాము ఆశిస్తున్నామన్నారు.

శ్రీ రాజగోపాలాచారిగారు అరగంట సేపు అరవంలో మాట్లాడుతూ ఇలా చెప్పారు: నందన సంవత్సరం ప్రజలందరకు ఆనందదాయకం కావాలనీ, శుభోదయంఅవాలనీ ఆశీర్వదిస్తున్నాను ఇక్కడచేరిన వారందరిలోకి నేను పెద్దవాణ్ణి. అయినందున ఆశీర్వదించే హక్కు నాకు ఉన్నదనుకుంటున్నాను ఇక్కడ కొందరు బావలుగూర్చిప్రస్తావించారు. బావలుకురవడానికి దేవుణ్ణి ప్రార్థించండి అని నేను చెప్పాను. బావలోసం వరుణదేవుని కటాక్షంకోసం మనం ప్రార్థనచెయ్యడంకన్న అంతకన్న చెయ్యదగినది లేదు నిజానికి యెంత అభివృద్ధిఅయినా బావలుకురిపించలేకపడితే తిరస్కరించేస్తే మనం సాధించలేనిదంటూ ఈ పృథ్వీలో లేదు. ప్రార్థన వల్ల సాధించలేనిదంటూలేదు ప్రార్థన తప్ప గత్యంతరంలేదు. ఏ పార్టీ రాజ్యంచెయ్యవచ్చినా, శేష మనుష్యులు ఏ పార్టీలుమారినా బావరాదు మనమంతా వరుణదేవుని కటాక్షానికై మొరపెట్టాలి

మంచివాళ్ళు కొందరుచేరి ప్రార్థన చేసినా, తిరస్కరించినా, మన అభిప్రాయం ఈశేషరాయని పెద్దలు చెప్పారు లోకంలో ఇట్టివి పూర్వం జరిగాయి మనకు విశ్వాసం ఉంటే కట్టుబాటు ఉంటుంది. కట్టుబాటు అనేది లేకపోతే ఇలా జరుగుతాయి. కాబట్టి పోతే ఇపుడు యెవరు వచ్చినా, బ్రిటిషు వచ్చినా లాభంలేదు"

"నేను నవజీవనం పోయాను అని ఒకసారి చెప్పాను. ఇపుడు మళ్ళీ అదే చెబుతున్నాను. రామాయణాన్ని అమూలాగ్రంపారాయణచేసి, పరిశోధనచేద్దామని వివిధ రామాయణాలను సేకరించి ఆత్మసామ్రాజ్యపట్టాభిషేకానికి సన్నద్ధుడనయ్యాను కొడ్డిగా తిప్పితే దక్షుడు పొగడేడు ఆలవాడు శ్రీరామచంద్రుని పట్టాభిషేకానికి ఏర్పాట్లన్నీ జరిగినయి. దేవతలు మొరవల్ల, రాక్షస సంహారానికి అరామడు అడవికి వెళ్ళాల్సి వచ్చింది. అదేవిధంగా విశ్రాంతి తీసుకొని రామాయణం పారాయణ చేసుకుందామన్న నాకు సైక్లేరియట్ అనే అడవికి పొమ్మని పట్టుబట్టారు. రామాయణ పఠనాభిలాషతో ఉన్న నాకు కష్టాన్ని ప్రాప్తింపచేశారు ఆడాడు రామచంద్రుడు పిలవకుండా నే కొందరు నిన్ను విడిచి ఉండలేమని అడవికి వెంటనంటి వెళ్ళారు ఈ వాడు నావెంట 15 మంది ఈ సైక్లేరియట్ అనే అడవికి బయలుదేరారు. ఈ నవజీవనం చాలా కళకూరితమైనది. ఈ అరణ్యవాసంలో ఇంకా ఎల్లాంటి కష్టాలు వస్తాయో చెప్పలేను. ఎటువంటి రాతకులు ఎదురుపడతారో వీరందరినీ ఎల్లారక్షిస్తారో - ఆ భగవానుడికి దయఉంటే ఈ నవజీవనక్షేత్రం గడవగలదు. అనేక కష్టాలు, శోధనలు వస్తాయి ఇప్పుడు అరణ్య మధ్యంలో ఉన్నాము. కష్టాలు మంచికే వస్తాయనుకుంటాను."

"పూర్వం ఇన్ని పార్టీలు లేవు. ప్రజలంతా ఒకపక్షంగాను, ప్రభుత్వం ఒకపక్షంగానే ఉండేది ఈరోజు తెలుచుకుంటే అల్లాంటిరోజు ఎన్నడైనా ఉన్నదా? వెన్నడైనా లభించునా అనే సందేహం నాకు కలుగుతోంది అయితే అల్లాంటి రోజులు లేవన్నాయని మన అనుభవమే చెబుతోంది ఎల్లా అయితేనేం స్వరాజ్యంవచ్చింది. అత్రాసులో కొంత తొందరపడి ఏదో పంపకం చేశారు. బ్రిటిషువారు పూర్తిగా దేశాధిపత్యానికి నీళ్లు వదులుకొని వెళ్లి పోయారు వారికి మనపై మాత్సర్యంలేదు. విరోధభావం లేదు మనం వృద్ధిలోకి రావాలనే వారు కాంక్షిస్తున్నారు. మనకు వారు దగ్గిర స్నేహితులయ్యారు. అల్లానే మనం వారిమీద ఉంటే బాగున్ని మరచిపోయాం. ప్రపంచంలో ఇటువంటి సంఘటన సభూతో సభవిష్యతి"

కాంగ్రెసు భవిష్యత్తు

స్వరాజ్యం వచ్చాక కాంగ్రెసుపని తీరిపోయిందని మహాత్ముడు అన్నారు. కాయ ఏర్పడేటప్పుడు పువ్వు రాలిపోతుంది అయితే పువ్వు రాలిపోతేనే కదా ఇక కాయ అయిపోయింది అని అనుకుంటాం. కాంగ్రెసు అనే పువ్వు గూడా రాలిపోతోందనుకున్నారు పువ్వుతో పని తీరిపోయినప్పుడు పువ్వు దానంతట రాలిపోతుంది. అది రాలిపోయినప్పుడు పాలుగారదు. పెత్తుకొరాదు. అది నిశ్చయంగా రాలిపోతుంది"

"మనుష్య స్వభావం అదిగాదు కాంగ్రెసును వదలండి అంటే విచారపడతారు. దానిలోపం పట్టుకు ప్రాకులాడుతారు తమిళనాడులో ఈ పువ్వు వాడిపోయిందే అని అందరికీ ఆశ్చర్యంగా ఉంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెసును ఒక ఊపు ఊపిచూద్దామని ప్రజలు అనుకున్నారు ఊపిచూచారు కాంగ్రెసు ప్రయోజనమైంది. ఇక ముందు ఎల్లా నడవాలో పాఠం నేర్చుకున్నారు కాయ ఫలం అవుతుంది పువ్వు గానే ఉంటుందని అనుభవజ్ఞులం లేనివారు అనుకుంటారు ఇకనుంచి ప్రజాస్వామ్యం పరిణామ గాడిలోపడి స్థిరముగా ఉంటుంది. అయితే ఇక్కడ ఏర్పడిన పరిస్థితి చాలా మందిని కలవరపెట్టింది. కమ్యూనిస్టులు అల్లరిలు చేసు ఇప్పుడు వచ్చిన వారు చెడుగూడా మంచిరావడానికే వచ్చిందనుకున్నాను.

"తుళ్ళరాజులేదిక అవు అల్లాడదు వరుణదేవుడు కటాక్షిందుడు; సూర్యచంద్రాదులు, పంటభూతాలు పశుపక్ష్యాదులు వీటన్నిటినీ పడిపించే పారమార్థికమైన శక్తి ఏదో అగోచరంగా ఉంది. పువ్వు వికసించినది అంటే అవరూపాత్మకశక్తి (ప్రభావ మే. మన ఉనికి మనుషులన్నీ అపరరూపాత్మకశక్తిని తుళ్ళరాజును అనుసరించే జరుగుతూ ఉంటాయి నేను ఈ పదవిని ఇప్పుడు స్వీకరించడానికిగూడా అభిగవదాజ్ఞే కారణం

"భారతదేశంలో దక్షిణదేశాన కక్షులకు, పక్షాలకు అతీతమైన ప్రజాస్వామ్యం ఏర్పడితేగాని దేశానికి మోక్షంలేదు. అట్టి ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచడంలో యావద్భారతానికి మద్రాసు మార్గదర్శి కాగలదని ఆశిస్తున్నాను అందుకు సుయోగ్యంగా ప్రజలమనస్సు మారుదలపొందాలి అను కష్టాలన్నీ ఎదుర్కొని ప్రజాస్వామ్యాన్ని పర్యవజన ప్రాతినిధ్య పంథగా నిర్వహించుకోవడానికి శక్తిని భగవానుడు ప్రజలకు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను."

తాము పెద్ద చీపురుకట్ట అని రాజాజీ

మదరాసు, ఏప్రిల్ 14: చక్రవర్తి రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం తిరువళిక్కేణి సముద్రతీరాన బహిరంగసభలో మాట్లాడుతూ తమను ముట్టి పోయిన పెద్ద చీపురుకట్టతో పోల్చుకున్నారు తమను ఉపయోగించి ఈ రాష్ట్రంలోని కాంగ్రెసువారు కక్షలన్నీ తుడిచివేద్దామనే ఉద్దేశ్యంతో తమను ఆహ్వానించారన్నారు; పెద్దదనైనా, తుడిచేపనైనా సర్వసమభావం ఉండాలన్నారు.

(సమ్మ ఒక్కణ్ణే చూసినగాదు-మొత్తం మీద) ఎందుకు అక్కడ ఇల్లా జరిగింది అని విస్తుపోయారు బుద్ధి అధికం అయినందువల్ల కేజిల్లాఅయింది(సవ్వు) పుస్తకాలు ప్రాప్తి పరిస్థితులు సరిగ్గా తెలియవు అనుభవంవల్ల తెలుస్తుంది!

"ఈ కక్షదశలో నన్నా మనం అంతా దేశమంతా ఒకటే, ప్రజలంతా ఒకటే నన్నభావం ఏర్పరచు కోవాలి ఆకక్ష, ఈకక్ష అని తారతమ్యభావం ఉండరాదు. మనమంతా ప్రజలపక్షం మనకేభావం గలగాలి కాంగ్రెసు అనేది ప్రజలపక్షం. ఏ ఒక్కరికీ చెందిందిగాదు"

"మనమంతా ప్రజలపక్షం అని చెప్పడానికే నాకీకష్టకార్యాన్ని నప్పజెప్పారు. ఇది చాలాకష్టకార్యం. నన్ను నిజంగా ఆడవికి పంపించారు పెద్దపులైనా, చిన్న పులైనాసరే ఏపనియైనాసరే నేనుసిద్ధం అని వెనుక ఒకసారి చెప్పాను నేను ముఖ్యమంత్రిపదవి స్వీకరించినందుకు అనేకమంది అభినందన తంతులు పంపిస్తున్నారు అందులో పాకీవారిసంఘం ఒకటి అ సేకమంది తంతులు ఇచ్చినా ఈ సంఘానికి ఒక్కదానికే నేను సమాధానం ఇచ్చాను" మీలో ఒక్కరినిగా నన్నూ భావించుకొని వర్తించండన్నాను. దేశంకోసం ఎట్టిపని వచ్చినా ఘనమైన కార్యంగా భావించి నిర్వర్తించాలి"

నేను ఢిల్లీలో మంత్రిగా ఉండేరోజుల్లో కలకత్తాలో గవర్నరు పదవి ఖాళీఅయింది నెహ్రూగారు ప్రధాన మంత్రికి బాహా పడికే కలకత్తా నన్ను పంపించేస్తున్నారని ఒక పత్రికా రచయిత వ్రాశాడు. అదితెలియక అనుభవంలేక చిన్నతనంవల్ల వ్రాసిందిగాని నిజమ్గాదు. నేను ముందు ఆపని వద్దన్నాను కాదు మన్నే వెళ్ళాలన్నారు. గవర్నరు పదవి అంటే పెద్దటోపీవేసుకు డాబూదర్పం ఉండాలనుకున్నాను. పెద్దమేడల్లో ఉండాలిసివస్తుంది కాకు అదంతాకొత్త నేను నేర్చవన్నాను. పైగా క్లయివు మొదలు వారంన్ హేస్టింగ్సువరకూ అక్కడ వ్యవహరించిన విహారస్థలమది. అది వద్దన్నాను. ఏపని చెయ్యడానికైనా మనం నేర్చుకలసిండ, ఏదైనా లాయకీయేనని అయన అన్నారు. గీతావాఖ్యాన్నమనుపరించి, గొరవాగొరవాలు పాటించకుండా ఈపనికి సేవకోవాలన్నారు. భయపడవద్దన్నారు. అయితే గవర్నరుపదవి పెద్ద పదవి అధికారం మనుటకు ఏమీ లేదు ఇప్పుడు ఒక ఉద్యోగిని ట్రాన్సుఫరు చెయ్యవచ్చును. గ్రామ మునసబును ఉద్యోగంలోంచి తీసివెయ్య వచ్చు. అప్పుడు బెంగాల్ చాలా కల్లోలంగా ఉంది కాకపోతే అపూర్వమైనది అనుకున్నాను. గాంధీజీగూడా అక్కడికి వెళ్ళి ఉన్నారు. అధికమైన భయంతో నేనూ వెళ్ళాను. అక్కడ హిందూ ముస్లిం విభేదాలు ఇరువులతో తగూలకు మందు లుండు ఉన్నాయి. మనకు ఇప్పుడు ఇంట్లో తిగూలు ఇంట్లోతిగూలకు పోలీసువార్లను పిలిపించలేము. అంతకన్న హెచ్చుభయంతో వచ్చాను ఇంటిపోరు ఈశ్వరుడైనా తీర్చలేడని మన పెద్దల సామెత ఢిల్లీలో మంత్రిగాఉంటూ, నేను పోతానంటే ఇంకో అభిమానాలు ఉండివెళ్ళమన్నారు. వారిమాట వినక వచ్చినందుకు దండన భాగాజరిగింది. ఇదంతా జాతీయ ప్రభావం అవాలి. ఢిల్లీలో ఉంటే నన్ను ఈ విధంగా బలవంతపెట్టేవారు కాదు వారు తోళ్ళంలో నమ్మకంలేదు'.

'ఇదివారు కష్టకాల ప్రారంభం అనుకుంటున్నాను పెద్దగందెల చేయదలచుకుంటే పెద్దవెదురును తెస్తారు ప్రజాస్వామ్యానికి మేలుచేయడమే నా లక్ష్యం.

కక్ష పథలో పొల్లూపడానికి వచ్చానని అన్నారు పొల్లూపడానికి, కలపడానికేగాదు. ప్రజల మనస్సులలోకరిగిపోవడానికి వచ్చాను. నీళ్లలో ఉప్పు కలసినట్లు మన మనస్సులన్నీ కలసి ఏకమైపోవాలి మనమంతా పార్టీదృష్టి పోయి, దేశం, ప్రజ అనే బుద్ధిని అలవరచుకోవాలి (ప్రజాస్వామ్యం అనేది ఒక పార్టీదేగాక ప్రజలందరిది, దేశమంతటిదీ నని మనం ఆదరించి చెప్పాలి పరస్పర ద్వేషం నశించాలి. పక్షపాలపడు పనిచప్పగించినా ప్రజాపాలక పదవి అప్పగించినా ప్రజల నిమిత్తం తిరతిమ భావంలేక కర్తవ్యాన్ని మనం నిర్వర్తించాలి విరోధం భావంపోవాలి పోతుంది కష్టాలతో పాటు విరోధాలుగూడా పోగలవు యోచించగా యోచించగా మనకు తగిన కార్యక్రమం [illegible]

రాయలసీమ క్షామనివారణకు అఖిలపక్ష ఐక్యసంఘం

విజయవాడ సమావేశంలో ఏర్పాటు

విజయవాడ, ఏప్రిల్ 14: నిన్న రాత్రి యిక్కడ జరిగిన అఖిలపక్ష సమావేశంలో, రాయలసీమ క్షామనివారణ కృషికి, ప్రకాశంగారు అధ్యక్షులుగా 27 మంది సభ్యులతో ఐక్య కేంద్రసంఘ మొకటి యేర్పాటు చేయబడింది

తమ తమ ప్రాంతాలలో, రాయలసీమ క్షామనివారణ నిధి ప్రోగుచేయడానికి సంఘాలు యేర్పాటుచేసి, ఆ సంఘాలు వస్త్రాలు చేనేత, ధనము, ధాన్యము, గడ్డి మొదలగునవి, యీ కేంద్ర ఐక్య క్షామనివారణ సంఘానికి పంపాలని, ఆంధ్ర ప్రజానీకానికి సభ వారు విజ్ఞప్తిచేశారు

రాయలసీమ క్షామనివారణకు 12 ముఖ్యమైన పనులను సూచిస్తూ వాటిని వెంటనే అమలు జరపాలని సంఘం మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు క్షామబాధిత ప్రజలకు తీవ్ర నోపాధి కల్పించేందుకు అవసరమైన పనులు చేపట్టాలని, మైనరు ఇరిగేషన్ స్కీములు వెంటనే ప్రారంభించాలని, జమీందారీ ప్రాంతాల

ఉచితము

పెంగ్రుకలను పలుచగా చేయు మా మూలిక నెం 502. (రిజిస్టర్డు) దాదాపు మొదట ఏరకమైన జుట్టు గూడ నల్లబడి పోవును. ఎల్లప్పుడూ నల్లటి వెంట్రుకలు మాత్రమే పెరుగుచూ మందును రాలి పోయెడి జుట్టును అపి కాంతివంతముగాను ఉంగరాలు తిరుగునట్లుగాను చేయును పీసా 1-8 రు 1-15-0 లు ఒకరికి పూర్తి వైద్యానికి 3 పీసాలు రు 5/- దీనిని వ్యాప్తి కోసికి తెప్పించుటకు ప్రతి పీసాకోసం గడ్డి దనమునకు. అదనముగనుక 15 సంవత్సరముల పూర్వి యివ్వబడిన ఒక చేతి గడియారము, ఒక మ్యాగ్నెట్ ఉంగరము ఉచితంగా పంపబడును ఒకేసారి మూడు పీసాలు తెప్పించుకొనువారికి 6 చేతి గడియారములు. 6 ఉంగరములు, కేవలం ఉచితంగా పంపుడుము మరియు రుసుము లేనిదో అరిడు తిరిగి యివ్వబడును

Sanyasi Aushadhalya
(A P M) Putlighar, Amritsar

ప్రకటన

బ్రిందుమూలముగ తెలియ చేయునదేమనగ గుణకీర్తనల్లుబండలి శ్రీ మహోదయ జస్టుగ్ వారియాన్ గారికి నేమిచ్చియున్న 11-8-1949 తేదీగల పవర్ ఆఫ్ అటార్నీ రద్దు చేయబడినది. కనుక శ్రీ మహోదయ జస్టుగ్ వారియాన్ గారికి మా ప్రాతినిధ్యము వహించుటకు లేక మమ్మును రెండు చేయుటకు లేక ఏ రీతిని గాని మా తరఫున వ్యవహరించుటకు అధికారము లేదు.

వెజ్రాన్ జీ వైరాజీ అండ్ కో,
వైరాంజీ పూర్ మూన్ జాల్వా వాలా,
ప్రొప్రయిటరు.

అమ్మకమునకు లేక అద్దెకు

శ్రీ రామనగర్ కు అల్వారు పేట పిథికి మధ్య వాకాపు 2 గ్రాం ప్లేలో ఒక క్రొత్త బంగాళా రెండు అంతస్తులు, అన్ని ఆధునిక సౌకర్యములు, భూమిలోపల రు 800/-ల పైన అద్దె రాగలదు. పెట్టుబడి కట్టడపు ఖర్చు రు 1,400 చ. అ. లు. అంతస్తు కట్టడపు ఖర్చు 1200 చ. అ. పూర్తి రాబా. రు 40,000 లకు పైబడి అద్దె కోరడమైనది దీనిని సమర్థవారికి ప్రాయండి: సుప్త, 18, ముకుర్ జల్లమత్తువిథి, జి. టి మద్రాసు. ఫోన్ : 8582. తక్షణం స్వాధీనము చేయబడును.

చెప ఎరువు

(మద్రాసు గవర్నమెంటు పిసరీమ డిపార్టుమెంటువారి కరూరు కాండివరి)

వరి, చెరకు మొదలైన పల్లపు పొలములకు, కొబ్బరి, అరటి, పసుపు, నారింజ, మామిడి మొదలగు ప్రత్యేక పైరులకు

పాకిస్థాన్ కాలనీయను వివరములకు:
శ్రీ లలితానంద మెమ్మూరు కమర్షియల్ హోల్ ఏజెంట్సు
దుగ్గిరాల. (గుంటూరు జిల్లా)

ఏమ్మరడోయ్! చూచారా ఈ నవర్సులు?

THE NATIONS CHOICE

సావరిన్ స్వీట్స్

కొహినూరు కన్ఫెక్షనరీ ప్రొడక్ట్స్ కంపెనీ లిమిటెడ్.

మదనకామేశ్వరలేహ్యం

ఇది మేహములు, విస్కోక, విస్తుత, శుక్ల నష్టము, అతి మూత్రము, మొదలగు వాటిని అణచివేసి, మంచి బలమును వీర్య వర్ధకత్వమును కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు 2 పోస్టేజి ప్రత్యేకము

పి సి ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేద వర్తకులు, పెరిదేపి,
(నెల్లూరుజిల్లా)

హీరాకుడ్ డాం ప్రాంతంలో కలరా

పాటకజనం పరారు

(స్వకీయ విశేషము)

కటక్, ఏప్రిల్ 10 హీరాకుడ్ డాం నిర్మాణస్థలంలో కలరా చెలరేగడంవల్ల అక్కడ పనిపాట్లు చేసుకొంటున్న పాటకజనం పరులుపడి పారిపోతున్నట్లు తెలియవచ్చింది. గోజూరులో పనిచేస్తున్న పదిహేను ఇరవై మందిలో చాలామంది స్వగ్రామాలకు వెళ్ళిపోయినారట.

కలరా మొదట మార్చి 21-న కనిపించిందని, ఏప్రిల్ 5 వరకూ 170 మందికి తగిలి 27 మంది అసువులుబాసారని అధికారవర్గాలు తెలిపింది. గత ఆదివారం ఎవరికీ పోకలేదు. సోమవారం నలుగురికీ, మంగళవారం ఒకరికీ తగిలిందట.

మహానది ఎడమగట్టున గల కార్మికవాడలోనే కలరా సంభవించిందని, ఇందుకు కారణం మంచినీటి సప్లయి సరిగ్గా లేకపోవడమేనని తెలిసింది. డాం నిర్మాణానికి నీలుగా నదీ ప్రవాహాన్ని తుడిచిపెట్టుట మరలించారట. అందుచేత ఎడమవైపువున్న కార్మికులు గుంటలలో నీళ్ళే వాడుకోవలసి వచ్చిందట. మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలలో వ్యాధి ఉధృతంగా ఉండిందట. ఆ ప్రాంతంలోని వైద్యులందరినీ సమీకరించి ఇంజక్షన్లేమ్లు వేయించారు. కార్మికవాడలకు పంపులద్వారా నీరు సప్లయి చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కార్మికులు ఇరుగు పొరుగు రాష్ట్రాలనుంచి వచ్చినందువల్ల నీరు తగినంగా నిలవక్కువచ్చి వస్తున్నట్లు ఒరిస్సా ఆరోగ్యశాఖ డైరెక్టరు ఆయా రాష్ట్రాల ఆరోగ్యశాఖల డైరెక్టర్లకు తెలియచేశారు. హీరాకుడ్ నుంచి వచ్చేవారిని గమనిస్తూ వుండవలసిందిగా జిల్లా ఆరోగ్యోద్యోగులకు కూడా తెలియచేయడమైనది. ప్రస్తుతం వ్యాధి ఆ ప్రదేశానికే పరిమితమై వున్నదనీ అదుపులోనే వున్నదనీ తెలుస్తున్నది.

భోపాల్‌లోకూడా పరిహారంలేకుండా జాగీర్లరద్దు

భోపాల్, ఏప్రిల్ 12: భోపాలులో జాగీర్లను పరిహారంఇవ్వకుండా రద్దుచేయుటం జరుగుతుందని ఇక్కడి ప్రభుత్వవర్గాలద్వారా తెలుస్తున్నది. జాగీర్దారుకు భూమిపై యాజమాన్యపు హక్కులు లేవని తాము అభిప్రాయపడుతున్నామని, అందువల్ల పరిహారం ఇవ్వకపోవటంతో రాజ్యాంగ సంబంధమయిన చిక్కు లేవీ రావని వారు సూచించారు.

భూమి అవలు ప్రభుత్వానికి చెందినదనీ, రాజులు జాగీర్దారుకు అమరకపు హక్కులుమాత్రమే ఇచ్చారనీ వారు చెపుతున్నారు. ఈ కార్యక్రమాన్ని అమలుజరిపేనిమిత్తం ఒక బిల్లు తయారవుతున్నదని, దీనికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందనీ తెలుస్తున్నది.

భోపాలులో 120 జాగీర్దార్లు ఉన్నవి అందులో 44 నవాబ్ బంధువులకు చెందినవి. మొత్తం సంస్థానంలో జాగీర్ల విస్తీర్ణం మూడోవంతు ఉంటుంది. 8 లక్షల ఆదాయం వారికి వస్తుంది.

వింధ్యప్రదేశ్ అసెంబ్లీ సంతానంఉపన్యాస సమయంలో సోషలిస్టులు వుండరట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 లెఫ్టినెంటు గవర్నరు శ్రీ సంతానం ఉపన్యాసం వినడానికింధ్యప్రదేశ్ ఎసెంబ్లీ ఏప్రిల్ 21 పనూ వేళమైనప్పుడు సభలో విరోధపక్షం పార్టీ హాజరు కారని ఆ పార్టీ కార్యదర్శి వేదు చెప్పాడు. "తన ఉపన్యాసంపై చర్చ జరుగ నీలు లేదని శ్రీ సంతానంగారు ప్రకటించడమే మేము సభకు వెళ్ళకపోవడానికి కారణము వింధ్యప్రదేశ్ కొండప్రాంతాల్లో రెండేండ్లను ండి తొమ్మిదిస్థానాలు యేర్పడివున్నవి ఈ తొమ్మిదివారణకు ప్రభుత్వం చర్యలేమి పుచ్చుకోలేదు. వింధ్యప్రదేశ్ ప్రభుత్వ పంచవర్ష అభివృద్ధి పథకంలో అధికాంశాల జాబితాలకు ప్రాముఖ్యం యిచ్చారుగాని ప్రజల ఆర్థిక క్షేమానికి ప్రాముఖ్యం యివ్వలేదు' అని పోలిటికల్ పార్టీ కార్యదర్శి జోషీగారు అన్నారు.

లంచగొండి ఉద్యోగులకు శిక్షలు

మదరాసు, ఏప్రిల్ 11: 1951 డిసెంబరు నెలలో 282 మంది పై నేరాలు ఆరోపించబడినవి. వెనకటి నెలాఖరుకు విచారణలో ఉన్న కేసులను కలుపుకొని ఈ లెక్క నేరాలు రుజువు కావందున వీరిలో 19 మంది విడిచి వేయబడ్డారు 11 మంది పై నేరాలు రుజువు చేయబడినవి వీరిలో ఇదరికి స్వల్పశిక్షలు విధింపబడినవి

మౌంటురోడు పోస్టుటెలిగ్రాఫ్ ఆఫీసు రిక్రియేషను క్లబ్బు

పైక్లబ్బు ప్రారంభోత్సవమును పార్లమెంటు సభ్యుడు శ్రీ వి గిరిగారు రేపు 13 తేదీ సా 5-30 గం. మౌంటురోడు పోస్టాఫీసులో జరుపుతారు హోపల్ సర్వీసెస్ డైరెక్టరు శ్రీసుదర్శన్ గారు అధ్యక్షత వహిస్తారు సుదరాసు పోస్టుమాస్టరు జనరలు శ్రీ పి. వి. రాజన్ గారు కూడా పాల్గొంటారు.

హైదరాబాదులో ఆహార ధరల - హెచ్చింపు

2 వారాల్లో జరుగుతుందని సప్లయి మంత్రి ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 12 కేంద్ర ప్రభుత్వం ఆహార సబ్సిడీలను విరమించేసిన పరిణామంగా, హైదరాబాదు రాష్ట్రంలో ఆహారధరలు పెంచబడుతుందనీ రెండువారాల్లో ఈ హెచ్చింపు ప్రకటించబడుతుందనీ రాష్ట్రసప్లయిమంత్రి డా॥ ఎం చెన్నారెడ్డిగారు పేడిక్కడ ప్రకటించారు

హెచ్చింపు నీలయినంత తక్కువగా నే ఉండేట్లు తాను ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలియజేశారు

ఈయన ఈవేళ నే భారతప్రభుత్వ ఆహార, రవాణా శాఖోద్యోగులతో సంప్రదింపులు జరిపి, ఇక్కడకు తిరిగి వచ్చారు

"హైదరాబాదుకు త్వరలోనే 22 వేల మొదలు 25 వేల టన్నులవరకూ గోధుమలు, 18 వేలటన్నుల జొన్నలు కేంద్రంనుంచి సప్లయి కాబోతున్నవి. ఈనెల రెండు మూడువేల టన్నుల బియ్యంకూడా రాబోతున్నవి ప్రస్తుతం కేవ్‌లో 8 టన్నుల బియ్యాన్ని పెంచాలనికూడా ప్రయత్నిస్తున్నాను. అది ఎప్పుడు సాధ్యమవుతుందో చెప్పలేను" అని ఆయన వివరించారు.

కొత్తరకం, చౌక సేద్యపు పనిముట్లు

నిర్మాతలకు బహుమతు లివ్వడానికి హైద్రాబాదులో ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 10 చౌక ధరల్లో అందుబాటయ్యే పరికరాలతరకపు వ్యవసాయ పనిముట్లను నూతనంగా రూపొందించి, నిర్మించగలిగే పల్లెటూరిశిల్పకారులకు బహుమతులిచ్చే ఒక ప్రణాళిక ను హైదరాబాదు ప్రభుత్వంవారు మంజూరు చేశారు. ఒక్కొక్కటి 250 రూపాయలువచ్చే బహుమతులు మొత్తం పాలు గిస్తారట.

ఆర్జెంటైనాలో రాయబారి

హైదరాబాదు, ఏప్రిల్ 10 అర్జెంటైనా లో భారతరాయబారిగా నియమింపబడిన నవాబ్ అలీ యావర్ జంగ్ బహదూర్ గారు ఇవాళ ఉదయం విమానంలో ఢిల్లీకిబయలుదేరి వెళ్ళారు అక్కడ వారంరోజు లుంటారు ఆ వారం రోజుల్లోనూ ఆయన విదేశీవ్యవహారాల మంత్రివర్గం తాలూకు అనువిత్యకార్యకలాపాలను ఆకళించుకో దలిచారు

పెలాఖరు ప్రాంతాల్లో ఆయన బ్యూనోస్ అయర్సుకు పయనమవుతారు.

హైద్రాబాదులో అభివృద్ధి సాధక సంఘం

హైద్రాబాదు, ఏప్రిల్ 10 సంస్థానంలోని మూడుజిల్లాల్లో, ప్రారంభింపబడనున్న ప్రజాభ్యుదయ కార్యక్రమ ప్రణాళికల నిర్వహణకుగాను హైదరాబాదు ప్రభుత్వంవారు త్వరలోనే ఒక అభివృద్ధిసంఘాన్ని ఏర్పాటు చేయనున్నారు. పదకొండుసంఘానికి ముఖ్యమంత్రి అధ్యక్షుడుగానూ, అభివృద్ధిశాఖ కమిషనరు కార్యదర్శిగనూ ఉంటారు ఈ ప్రణాళికలు ఒక్కొక్క దానికి 75 లక్షల రూ లు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది వల్లగొండ, రాయచూరు, వరంగల్ జిల్లాల్లో ఇవి నెలకొంటాయి.

డాంగేకు పాస్‌పోర్టు నిరాకరణ

బొంబాయి, ఏప్రిల్ 11 చైనా కార్మిక సమితి ఆహ్వానంపై చైనాకు ఆ భా. శ్రేడీ యూనియన్ కాంగ్రెసు రాయబార వర్గాన్ని తీసుకొని వెళ్లదలచిన శ్రీ ఎస్. ఏ డాంగేకు బొంబాయి ప్రభుత్వం వారు పాస్‌పోర్టు నిరాకరించారు. పెకింగులో జరిగే మే డిసెంబర్సువాలలో పాల్గొనడానికి ఏప్రిల్ 26 తేదీలోపుగా శ్రీ రావలసిందని ఒక నెల రోజులు చైనాలో పర్యటించాల్సిందనీ కమ్యూనిస్టు నాయకుడు, ఆ భా. శ్రేడీ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి అయిన డాంగేగారికి ఆహ్వానం వచ్చింది చైనాకు వెళ్లడానికి పాస్‌పోర్టు యివ్వాల్సిందని డాంగేగారు భారతప్రభుత్వానికి వ్యక్తిగతంగా పండిత నెహ్రూగారికి వ్రాశారు ఇట్టి ఆహ్వానాలే హింద్ మజ్దూర్ సభకు భా. ఆ. శ్రే యూనియనుకు కాంగ్రెసుకు వచ్చాయి హింద్ మజ్దూర్ సభవారు కి మందితో కూడిన రాయబారాన్ని పంప ఉద్దేశిస్తున్నారు ఆ. భా. శ్రేడు యూనియన్ కాంగ్రెసు తన ఉద్దేశాన్ని యింకా వెల్లడించలేదు

కేశ జొన్నవిత్తుల సూర్యనారాయణగారు

విజయవాడ, ఏప్రిల్ 91 యస్. ఆర్. ఆర్. కళాశాలలో గణితశాస్త్రాధ్యాపకులుగా పని చేస్తున్న శ్రీ జొన్నవిత్తుల సూర్యనారాయణ (45 ఏళ్లు). నిన్న సాయంత్రం స్నేహితులతో మాట్లాడుతూ ఆకస్మాత్తుగా గుండెఆగి మరిపోయారని తెల్పటానికి విచారిస్తున్నాం. వారికి భార్య, ఒక బిడ్డ ఉన్నారు. (స్వ. వి.)

క్రమంగా ఖర్చుల నివేదిక పంపనందుకు ఎన్నిక రద్దు

ఎలెక్షను కమిషనరు చర్య

బరోడా, ఏప్రిల్ 10 బరోడా నగర జనరల్ నియోజక వర్గాన్నుంచి బొంబాయి ఎసెంబ్లీకి కాంగ్రెసు టిక్కెట్టుపై ఎన్నికయిన శ్రీ దత్తరగ్ భాయ్‌జుబెర్ భాయ్ ఖరేకూడా ఎసెంబ్లీ సభ్యత్వానికి అనర్హుడని ఎలెక్షను కమిషనరు నిర్ణయించారు క్రమపద్ధతిలో ఎన్నికల ఖర్చులను తెలియచేయకపోయినందుకు ఆయనపై ఎలెక్షన్ కమిషనరు యీ చర్య పుచ్చుకొన్నాడు. రెండేండ్లవరకు ఈయన ఎసెంబ్లీ ఎన్నికలలోగాని, పార్లమెంటరీ ఎన్నికలలోగాని పోటీ చేయగూడదు; పోటు చేయగూడదు యీ కారణానికి బరోడా స్థానానికి పోటీ చేసిన మరిద్దరి పైనను, తామి నేమలు దాఖలైన తరువాత పోటీనుంచి విరమించుకొన్న నలుగురిపైనను చర్య తీసుకొన్నారు.

పత్రికా సంస్థల పరిశీలన కమిటీ కావాలి

అ భా. పత్రికా రచయితల మహాసభలో చలపతి రావుగారి అధ్యక్షోపన్యాసం

కలకత్తా, ఏప్రిల్ 13: అఖిలభారత పత్రికా రచయితల మహాసభ కలకత్తాలో సమావేశమైంది మహాసభకు అధ్యక్షత వహించిన యం. చలపతిరావు గారు తమ అధ్యక్షోపన్యాసంలో యీ క్రింది విషయాలు చెప్పారు.

పత్రికా ముద్రణ అనే పరిక్రమలో పనిచేసే వారికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఏమీ లేవు. వారి అభివృద్ధికి కాలపీస పదుపాయ పథకాలు లేవు ఈ పత్రికల కార్యాలయములలో పనిచేసే టటువంటి పత్రికా రచయితల ప్రస్తుత స్థితిగతులను గూర్చి విచారణ చేయుటకై కొత్త పార్లమెంటు అమలులోకి రాగానే పత్రికా సంస్థల పరిశీలన కమిటీ ఒకటి నియమింప బడవలెను.

పత్రికా రచయితలు ప్రత్యేక వృత్తి సంఘాలుగా ఏర్పడ వలెను పత్రికా రచయితలకు స్థిరమైన వేతన ప్రయోజనములను పనిగంటల కాలమును, ప్రావిడెంటు ఫండును, భీమాలను, పనుకరీ చరతు నిర్ణయములను కాపాడుచేటటువంటి చట్టమును ప్రభుత్వం చెయ్యాలి.

జర్మనీ విషయమై రష్యాప్రతిపాదన

పాశ్చాత్య రాజ్యాలు నిరాకరించ గలవు

మాస్కో, ఏప్రిల్ 11. జర్మనీ విషయమై పాశ్చాత్య రాజ్యాలకు రష్యా పంపిన ప్రత్యుత్తరం యొక్క పూర్తి పాఠాన్ని రష్యన్ పత్రికలు ఈవేళ ప్రముఖంగా ప్రచురించాయి (ఈ ప్రత్యుత్తరంలోని ముఖ్యాంశాలు పత్రికలో ఇదివరకే ప్రకటించబడ్డాయి)

జర్మనీ శాంతి ఒడంబడిక, జర్మనీలో అంతిటా స్వేచ్ఛగ ఎన్నికలు జరిపి అఖిల జర్మన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం అనే ఈ రెండు విషయాలనుగురించి రష్యా, అమెరికా బ్రిటన్ ఫ్రాన్సులు తిక్కణమే సంప్రదింపులు జరపాలని రష్యా ఈ లేఖలో పునరుద్ఘాటించింది

ఐక్యరాజ్యసమితి కమిషన్ బదులు రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సుల ప్రతినిధులే ఒక కమిషన్‌గా ఏర్పడి జర్మనీలో ఎన్నికలు జరపడానికి పరిస్థితులు ఎంతవరకు అనుకూలంగా వున్నదీ పరిశీలించవలసిందిగా రష్యా సూచించింది. ఈ సూచనకు బ్రిటన్ అంగీకరించే అవకాశం ఏమీ లేదని తెలుస్తున్నది. ఇంతవరకు జర్మనీకి సంబంధించిన ఏ విషయాన్నిగురించి అగ్రరాజ్యాల ప్రతినిధులు చర్చలు జరపినా ప్రతిష్టంభనే ఏర్పడుతూ వచ్చింది ఈ పద్ధతి నిరుపయోగం అని తేలిపోయినే పాశ్చాత్య రాజ్యాలు ఇప్పుడు ఈ ఎన్నికల విషయమై ఐక్యరాజ్యసమితి కమిషన్ చేత పరిశీలించాలని ప్రతిపాదించటం జరిగింది ఇట్టి పరిస్థితిలో రష్యాచేసిన ఈ ఎదురు ప్రతిపాదనకు పాశ్చాత్య రాజ్యాలేవీగూడి ఆమోదిస్తాయని తోచదు

కొత్త అణుశక్తి కేంద్ర ప్రతిష్ఠాపన

వాషింగుటను, ఏప్రిలు 11 అమెరికాలో అణుశక్తి ఉత్పత్తిచేసే మరొక పెద్ద యంత్ర ప్రతిష్ఠాపన 100 కోట్ల డాలరుల ఖర్చుతో నెలకొల్పబడునని అణుశక్తి కమిటీ నేడు ప్రకటించింది ఈ యంత్ర ప్రతిష్ఠాపనకు తగిన ప్రదేశంకొరకు అన్వేషణ జరుగుతోంది ఒహియో నదీప్రాంతంలో నే తగిన స్థలముదొరకవలెనని సంకల్పింపబడింది.

ఆస్ట్రేలియాలో అటంబాంబు పరీక్ష ప్రమాణాలు

లండను, ఏప్రిలు 11 ఈసంవత్సరము ఆస్ట్రేలియాలో జరుపబడే అటంబాంబు పరీక్షా ప్రయోగాలకు పత్రికా ప్రతినిధులను బ్రిటిషు గవర్నమెంటు రానివ్వదని బ్రిటిషుప్రధాన పత్రికలు నేడు కామన్సు సభలో ఒక పద్యుని త్రోసిపుచ్చుకోవడం జరిగింది.

సూడాన్ రాజకీయ భవిష్యత్తు

బ్రిటిష్ సివిల్ సెక్రటరీ ప్రకటన

ఖార్టూమ్, ఏప్రిల్ 11 "సూడాన్ భవిష్యత్తు ఎలా వుండాలో సూడాన్ ప్రజలే ఉత్తరోత్తరా నిర్ణయించుకోవాలి సూడాన్ ఈ నిర్ణయం ఏ విధంగా చేసుకోవాలి, ఎప్పుడు చేసుకోవాలి ఈ మొదలైన విషయాలన్నీ సూడాన్ ప్రభుత్వం బ్రిటన్ తీసుకున్నవలతో సంప్రదించి తేల్చుకోవలసి వుంటుంది" అని సూడాన్ సివిల్ సెక్రటరీ సర్ జేమ్స్ రాబర్ట్‌సన్ శ్రీందటిరాత్రి ఇక్కడ అన్నాడు

సూడాన్‌లో బ్రిటన్ ప్రవేశపెట్టదలచిన కొత్త రాజ్యాంగం రాజకీయమైనదేనని, దీనివిషయంగా తేలిపోవి అనుమానాలూ భయాలూ పెంతుతో వద్దనీ, అవసర పనలో ఇచ్చాడు

ఈ రాజ్యాంగం ప్రకారం సూడాన్‌కు స్వయం పరిపాలనాధికారం ఇవ్వబడుతుంది; గవర్నరు జనరలు నామమాత్రమైన అధిపతిగా వుంటాడు సైన్యం మటుకు పూర్తిగా ఆయన ఆజ్ఞానుయాయి క్రింద వుంటుంది; విదేశాంగ వ్యవహారాలనుగూడా గవర్నరు జనరలే చూస్తూ వుంటాడు.

భర్త యుండగా మరొకనిని వివాహ మాడినందుకు శిక్ష

మార్కాపురం మేజిస్ట్రీటుతీర్పు

మార్కాపురం, ఏప్రిల్ 10:— కంభం తాలూకా కంభం గ్రామానికి చెందిన షేక్ పాలీ అనుబాబు షేకు హుసేన్ పాహెబు అనువతివిని అదే రకపు వివాహమాడి యుండెన్నీ, యిరువురూ పాండాదుకు చెందిన దందు హుసేన్ పాహెబు అనువతినిని వివాహమాడినందుకు స్థానిక సబ్‌డివిజనల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రీటు శ్రీ యం భాస్కర రామశాస్త్రిగారు ఇండియన్ పీనల్ కోడ్ 494 శెక్షనుక్రింద పదకొండుపాలీకి 15 రోజులు శిక్ష రు 10/- ల జరిమానా, జరిమానా చెల్లింపనియెడల మరొకవారం శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు వివాహమాడిన దందు హుసేన్ పాహెబు అనువతినికి ఐ. పి. సి 109, 114 శెక్షనులక్రింద ఒకమాసం కఠినశిక్ష 100/-రూపాయలు జరిమానా జరిమానా చెల్లింపనియెడల మరొకమాసం కఠినశిక్ష విధించారు భార్యాదియు మొదటి భర్త అయిన షేకు హుసేన్ పాహెబుకు సప్తపరిహారం క్రింద క్రి॥ ప్రో॥ కోడ్ 545 శెక్షను ప్రకారం రు. 250/- ల మొదటి ముద్దాయి యజమాన్యులపేరిటగా తీర్పులో చెప్పారు ఈ వివాహమును ప్రోత్సహించిన పాలీకి పినతండ్రి దస్తగిరి పాహెబు అనువతినికి 8 మాసములు శిక్ష రు. 150 లు జరిమాన జరిమాన చెల్లింపని యెడల ఒక నెల కఠినశిక్ష వివాహము చేయించిన కురవపు పయ్యుడ్ అహమ్మద్ అను వతినికి ఒక నెల కఠినశిక్ష రు 25/-ల జరిమానా జరిమానా చెల్లింపని యెడల రెండువారాలు కఠినశిక్ష విధించారు.

(స్వ వి)

కాకినాడలో పద్మరాజుగారికి సన్మాన సన్నాహం

కాకినాడ, ఏప్రిల్ 10 ప్రపంచ కథానికల పోటీలో బహుమతిపొందిన పాలసమిమ్మ పద్మరాజుగారిని ఇక్కడికి ఆహ్వానించి, సన్మానించుటకు గాను స్థానిక ప్రముఖులు గతరాత్రి ఎం వి వి కె రంగాచారిగారి అధ్యక్షతను సమావేశమై ఒక సన్మానసంఘమును ఏర్పాటుచేశారు. లక్కరాజు సుబ్బారావు, పి. భద్రయ్యనాయుడు, పి. పార్థసారథి, డా॥ ఎస్ అమ్మన్న పంతులు, రావి వెంకటరావు, వి సూర్యప్రకాశం, కె శివకామేశ్వరరావు, వి రామచంద్రకీర్తి, వి హెచ్ సూర్యనారాయణ శర్మ. జయంతి శ్రీ రామమూర్తి, ఎం. వి శాస్త్రి (కవీశ్వరు) గార్లు యీ సంఘములో కలరు. సన్మానసభ ఏప్రిల్ 19 న జరుగుతుంది. (ఓ వి.)

క్రీడా రంగం

ఆగాఖాన్ హాకీ టూర్నమెంటు

బొంబాయి, ఏప్రిల్ 12: ఆగాఖాన్ హాకీ టూర్నమెంటులో నేటి సాయంకాలం యాసీలానియన్సు (20) పల్సను రైల్వేజట్టును ఓడించి ఫైనల్‌లో ప్రవేశించారు

అంతకుముందు జరిగిన ఆటలో కలకత్తా పంజాబ్ స్పోర్ట్సుక్లబ్ జట్టు రెండు గోల్సులో బొంబాయి రాష్ట్ర పోలీసు జట్టును ఓడించి ఫైనల్ చేరుకున్నది

ఆర్యన్ జింఖానా ఓటమి

కింగ్‌పూరు, ఏప్రిల్ 13: మూర ప్రాచ్యంలో పర్యటక ప్రారంభించిన ఆర్యన్ జింఖానా జట్టును నేడిక్కడ జరిగిన ఆటలో కంబైన్డ్ ఇండో మలయన్ ఫుట్‌బాల్ జట్టు ఓడించారు. స్కోరు 4-3.

జట్‌పోల్ కన్ ఫుట్‌బాల్ టూర్నమెంటు

ముంబాయి, ఏప్రిల్ 13: జట్‌పోల్ కన్ ఫుట్‌బాల్ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్‌లో నేటి సాయంకాలం తిరుచిపోర్టింగ్ యంగ్‌స్టర్సు, గ్రాన్ హోపర్సు జరిగిన ఆట డ్రా అయినది. ఎక్స్‌ట్రా టైమ్ ఇచ్చినా ఏపక్షం విజయం సాధించలేక పోయినది

ఉభయ పక్షాలవారు రెండేసి గోలు చేశారు.

భీమవరంలో ఆటల పోటీలు

భీమవరం, ఏప్రిల్ 7: స్థానిక లార్డ్ హార్డింజ్ బాయ్‌స్కౌట్ క్లబ్ వారిక దినోత్సవాల సందర్భంలో నిన్న ఆటలపోటీలు జరిగినవి. శ్రీ జి వెంకయ్యనాయుడుగారు అధ్యక్షత వహించారు ఆయా ఆటల పోటీలలో గెలుపొందిన వారికి జిల్లా మునసబు శ్రీ వి కామేశ్వరరావుగారు బహుమతులు పంచి పెట్టారు ఆయాఆటల ఫలితాలు ఇవి - టెన్నిస్ డబుల్స్-టి విశ్వేశ్వరరావు, జి గోవిందరావులు వి కామేశ్వరరావు, పి పద్మరాజులను ఓడించారు టెన్నిస్ సింగిల్స్-కె. జానకయ్యమూర్తి, వి. వి. సోమయాజులను ఓడించారు. కంట్రాక్టు బ్రిడ్జి-టి లక్ష్మీనాథరావు, కె. జానకయ్యమూర్తి, టి. వి సుబ్బారావు, జి. నరసింహులను ఓడించారు. చదరంగం-వి. వి. సోమయాజులు, టి వి. సుబ్బారావును ఓడించారు కారమ్స్ డబుల్స్-జి గోపాల్ విఠల్, ఎమ్ వి. శర్మధరరావులు వి సీతయ్య, వి. నాగేశ్వరరావులను ఓడించారు బాడ్మింటన్ సింగిల్స్-కె జానకయ్యమూర్తి వి వి సోమయాజులను ఓడించారు. బాడ్మింటన్ డబుల్స్-జి గోవిందరావు, డి భాపిరాజులు జి కృష్ణంరాజు, డి ఆదినారాయణలను ఓడించారు జావెలిన్ టెన్నిస్ సింగిల్స్ కె. వి. నరసింహరాజు, జి. సాంబశివరావును ఓడించారు. పింగ్-పాంగ్-కె వెంకటేశ్వర్లు, టి వి. సుబ్బారావును ఓడించారు.

పింగ్ పాంగ్ ఆటలో జి. గోపాల్ విఠల్‌కు వి సీతారామశాస్త్రిగారు స్పెషల్ కప్ బహూకరించారు టెన్నిస్‌లో శ్రీ సుందరరావుగారు టి వి సుబ్బారావుకు స్పెషల్ కప్ బహుమతి చేశారు. (స్వ వి)

విశాఖపట్నం నౌకా నిర్మాణ కేంద్ర ఉద్యోగులకరువుభత్యం

విశాఖపట్నం, ఏప్రిల్ 11: నౌకా నిర్మాణ కేంద్రం పేనేజమెంటుకూ, ఉద్యోగుల కూ వచ్చిన తగాదాలు విజయవాడ పరిశ్రమల విచారణ సంఘ శాస్త్రీయ నిర్ణయం ప్రకారం ప్రస్తుత హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్ర డైరెక్టర్ల బోర్డువారు, ఉద్యోగులకు కరువు భత్యంలో లోగడ తగ్గించిన 88 1/8% తిరిగి ఇవ్వడానికి నిశ్చయించారు యిది 1951 జూలైనుంచీ లెక్కగట్టి ఇప్పటి లోగడ తీసివేసిన 18 మందిలో 17 మందిని తిరిగి చేర్చుకోవటానికీ, వారికి తిసివేసిన రోజునుంచీ జీతభత్యాలు ఇవ్వడానికీ కూడా నిశ్చయించారు. ఒకతను ఈలోగా మరణించాడు

(యు ప్రె)

పూర్తిగా ఉచితం

చురుకుగా ఉండండి

చురుకుగా కనబడేందుకు మాసాగనైన ఉన్నిశాలువలు, అందమైన సిల్కు చీరెలు పూర్తిగా ఉచితంగా తెప్పించుకోండి.

క్యాటలాగుకు వ్రాయండి:

CAROLINE AGENCIES (INDIA)
43, SADASHIV LANE — BOMBAY 4

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెచ్చాధీకులోను బ్యాంకు బ్రాంచీలలోను ఇవ్వబడు సేవింగ్ డిపాజిట్లు మూడు నుండి పదునెలలవరకు రు 5,000/-లు అంతకు పైబడు మొత్తములు దీనుకు వడ్డీరేట్లకు తీసుకొనబడును.

3 & 4 నెలలకు	సం॥కి 2½%
5 నెలలకు	2¾%

(అట్టి డిపాజిట్లు 1953 సెప్టెంబరు 30-న తేదీ తరువాత నిలవయుండనీయబడవు)

(బోర్డు వారి ఆజ్ఞమీద)
ఎమ్. గోపాలయ్యర్,
కార్యదర్శి



ప్రత్యేకమైన ఉక్కుతోను ఇతర మిశ్రమ లోహములతోను తయారు చేయబడిన మైసూరు కిర్లోస్కర్ లేతులు. లేతుమెషీనులో నుండదగిన అన

పేరుపొందుటకు ముఖ్యమైన కారణములు

డీసెల్ కూపరు ఇంజనులు



★ శీఘ్రమైన కోల్డ్ స్టార్టింగ్
★ బలమైన పెద్ద నిర్మాణము
★ బరువైన పనికి అనువైన మోటైలో ఇనుప పోత
★ నాణ్యగు స్టోరేజీ మాత్రమును వరించే ఆప్రాపిడ్ ఇంజక్షనూ
★ పొడుపు పీడ లాబ్రికేషన్
★ అన్ని పార్టులు అందుబాటులో తీయుట.

కోరికాంబర్ మరియు వర్టికల్ ఇంజనులుదొరకును.
పైలాట్ క్రేజీ హార్సుపవరు మొదలు 64 క్రేజీ హార్సు పవరువరకు కొంటి పవ్వలు చేయబడును.
ఇతర రకములు 116 మొదలు 256 క్రేజీ హార్సుపవరు వరకు అర్డరు ప్రకారము నిర్మింప బడును.

కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్
సతారా రోడ్డు, సతారా డిస్ట్రిక్టు

"వాల్చందు గ్రూపు" పరిశ్రమ

SISTA S-CE-50- Telugu

ఏజంట్లు: మార్షల్ సన్సు అండ్ కో.(ఇండియా)లిమిటెడ్ సెకండ్ లైన్ బీచ్ మద్రాసు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ అండు స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లా పాపయ్య పాత్రుడు అండు బ్రదర్సు

11, దక్షిణ మాడవీధి, పైలాపూరు, మద్రాసు

కుంభకోణము బ్రాంచి: 7, శారంగపాణికోవిల, తూర్పువీధి | తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియప్పిళ్లైవీధి, తెప్పకుళం.

P. O

PANDYAN INSURANCE COMPANY

పాండియన్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(ఇండియాలో స్థాపింపబడినది)

అగ్ని, నౌకా, మోటార్, ప్రమాదముల భీమాలకు

సమర్థమైన సర్వీసు నిచ్చును.

హెడ్ ఆఫీసు మధురై.

బ్రాంచీలు:
బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూర్, తిరువేంద్రం కోయంబత్తూరు

మొత్తము ఆస్తులు రు 87,00,000 మించినవి.

OK OK OK OK OK OK OK OK
శుభమైన చలువ
ఏదంటే OK ఓ.కే. చలువే
ఓ.కే. బట్టల సబ్బు

కాసబిన్

ప్రసిద్ధమైన దగ్గు మందు

ఇదిజలుబు, దగ్గు, ప్రారంభదశలోను ముదిరినను, కొమ్ము పడికము, న్యూమోనియా, కక్కుపాయిదగ్గు, పుప్పుసము తదితర శ్వాస సంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స.

బెంగాల్ కెమికల్

కలకత్తా బొంబాయి-కాన్పూర్.

ఏజంట్లు: ఎస్. దేశాయ్ కాండర్ అండ్ కో.,
41, బందరువీధి, మద్రాసు

తిరుపతిలో శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల ఉత్సవం

భక్తాగ్రేసరుని కీర్తనలకు జనబాహుళ్యంలో యితోధిక ప్రచారమవసరమని ప్రముఖుల విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, ఏప్రిలు 11: పరమభక్త శిఖామణియగు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల ఉత్సవాలు, నిన్న పేరు యిచట మహావైభవముగా జరుప బడినవి. పండితోత్తములు, సంగీతవిద్వాంసులు, వేదాంతవిదులు అనేకమంది యీ ఉత్సవకార్యక్రమంలో పాల్గొన్నారు.

నిన్న ప్రాతఃకాలమున, అన్నమాచార్యుల తిరుమలాచార్యుల రాగి శాసనులు వెంకటేశ్వర స్వామి చిత్రపటమున కిరువైపులా అమర్చి, దైవ మర్యాదలతో ఊరేగించి, త్యాగరాజ మంటపమునకు తీసుకొని వచ్చారు. శ్రీ భాగవతులు గానాలాపనం కరింపబడిన త్యాగరాజ స్వామి పందిరికింద ఉత్సవ కార్యక్రమం ప్రారంభమైంది శ్రీరాడి రామకృష్ణయ్యగారు ఉత్సవసభకు అధ్యక్షత వహించారు. అధ్యక్షోపన్యాసప్రారంభమున, రామకృష్ణయ్యగారు వెంకటేశ్వరస్వామికి అంజలిఘటిస్తూ, వెంకటేశ్వరుడు ఆంధ్రకులదేవుడని స్తుతించారు సామాన్యంగా అవతార పురుషులకు, సాహిత్య పురుషులకు సంగీత విద్వాంసులకు, ఉత్సవాలు జరపడం పరిపాటి అన్నమాచార్యుల ఉత్సవం యీ సంప్రదాయానికి తిరిగటంగా ఉన్నది ఇంతకుముందు తెలుగు దేశంలో త్యాగరాజ ఉత్సవాలు గూడా జరపడం లేదు దక్షిణాదిన, తెలుగు విద్వాంసులకి వైభవోపేతంగా జరుపబడుతున్న ఉత్సవాలను చూచి, యిప్పుడిప్పుడే తెలుగు దేశంలో త్యాగరాజ ఉత్సవాలు యిచట జరపడం యెంతైనా ప్రశంసనీయం' అని రామకృష్ణయ్యగారన్నారు.

సంగీతం, సాహిత్యం విషయంప్రస్తావిస్తూ, యీ రెంటికి అవినాభావసంబంధం ఉన్నదని, యీ రెంటి సమ్మేళనం అత్యంత ఆనంద దాయకమని అన్నారు.

'సుప్రసిద్ధ తమిళ సంగీత విద్వాంసులకేకముంది, సాహిత్య జ్ఞానం లేకుండా తెలుగు కీర్తనలు పాడుతున్నారు ఈపాటలుకర్ణకఠోరాలుగా ఉంటాయి వారికి సంగీతే ప్రధానం గాబట్టి అందలి సాహిత్యానికి తప్పుఅర్థం వచ్చేట్లు గూడా పాడడం అలవాటైంది' అని రామకృష్ణయ్యగారు విమర్శించారు. తాళ్లపాక అన్నమాచార్యుల కీర్తనలలోని సాహితీ సంపదను ప్రదర్శించుటలో విశేష క్రమ తీసుకొన్న రాళ్లపల్లి అనంత కృష్ణశాస్త్రి గారిని, రామకృష్ణయ్యగారు అభినందించారు

తరువాత, వెంకటేశ్వర కళాశాల తెలుగు శాఖాధిపతి శ్రీ వేన్నాపల్లి గారు ప్రసంగిస్తూ, అన్నమాచార్యుల అమూల్య గ్రంథాలను ఆంధ్రలో కానికి ప్రదర్శించగలిగిన కీ॥ శే॥ వేటూరి ప్రభాకర శాస్త్రిగారికి శోకాల్పర్పించారు. ప్రభాకరశాస్త్రిగారు తాము చేపట్టిన పని సాధించగలిగారని, అన్నమాచార్యులను తిలంయుకొని నప్పుడెల్లా, ప్రభాకర శాస్త్రిగారిని తిలంయుకొలేకుండా ఉండలేమని రెడ్డిగారన్నారు. ఆంధ్రదేశంలో మరెక్కడా అన్నమాచార్యుల ఉత్సవాలు జరుపకుండా ఉండడం చాలా విచారకరమని అన్నమాచార్యులతో అత్యంత సాన్నిహిత్యం ఉన్న యీ దేవస్థానం వారుగూడా త్రిరం 4 యేండ్లనుండి మాత్రమే యీ ఉత్సవాలు జరుపుతున్నారని, అదిలో రెడ్డిగారు తమ ఆవేదన వెల్లడించారు.

"మనకు ప్రసాదించి పోయిన ఇంగీతంలోపమే, అన్నమాచార్యులను మనం ఆరాధించడంలేదు సంగీత సాహిత్యములకు నిధియైన తన కీర్తనలద్వారా, వెంకటేశ్వరస్వామికి ఆయన చేసినసేవ అపారం. భావాలకు, భక్తికి, నిలయమైన ఆయన కీర్తనలే, ఆయన గొప్పతనానికి కారణం" అని రెడ్డిగారన్నారు అన్నమాచార్యుల కీర్తనలు, కృతులు, జనసామాన్యంలో ప్రచారానికొచ్చేట్లు కృషి చేయాలని చెప్పారెడ్డిగారు విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షులు శ్రీ రాడి రామకృష్ణయ్యగారు తమ ఉపసంహార వాక్యములలో యిలాఅన్నారు "అన్నమాచార్యులకు పూర్వం (18 వ శతాబ్దానికి పూర్వం) తిరుపతి, తిమ్మరుసు ఆధీనంలో ఉన్నట్లు చరిత్ర పరిశోధనలవల్ల తెలుస్తున్నది కృష్ణదేవరాయల కాలంలో కే, వెంకటేశ్వరస్వామి తెలుగు దేవుడైనాగు పాటినుండి తెలుగు దేశంలో వెంకటేశ్వరస్వామి మహత్తు పలు పైపులా వ్రాకింది. అన్నమాచార్యుల కీర్తనల విషయం ప్రస్తావిస్తూ, చందోబద్ధమైన భక్తి భావి ప్రపూరితమైన కీర్తనలని, కవి పదత్వమునకు మచ్చుపని అన్నారు. ఈ కీర్తనలు బయిటకు తెచ్చి ఆంధ్రలో కానికి అందజేసిన వేటూరి ప్రభాకరశాస్త్రిగారికి శోకాల్పర్పించారు

తాళ్లపాక అన్నమాచార్యులవారికి కులకు కర్యార హారతులు యిచ్చిన తిరువాతి, పభికులకు ఫలతాంబూలాలు పంచి పెట్టారు. సాయంత్రం గాన సభతో పాటి ఉత్సవ కార్యక్రమం ముగిసింది

రెండవరోజు ఉత్సవ కార్యక్రం

అన్నమాచార్యుల రెండవరోజు ఉత్సవ కార్యక్రమం యివాళ ఉదయం ప్రారంభమైంది తిరుపతి ప్రాచ్య పరిశోధన సంస్థ డైరెక్టరు వి. వి. రామానుజస్వామిగారు, సభా పతులకు స్వాగతం చెప్పి, శ్రీ॥ శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రి గారి విద్యా రామకృష్ణయ్యల బయట బడిన అన్నమాచార్యుల కృతులను ప్రచురించుటకు, ప్రాచ్య పరిశోధన సంస్థ తీసుకొంటున్న శ్రమను గురించి చెప్పారు. ఏటా అన్నమాచార్యుల కీర్తనలు ముద్రింపబడుతుంటే ఉన్నవని వేటూరి ప్రభాకరశాస్త్రిగారు చనిపోయిన అనంతరం, ఎర్రపల్ల అనంత కృష్ణశర్మగారు, అన్నమాచార్యుల కీర్తనల విషయంలో చాలా శ్రద్ధ తీసుకొని పనిచేస్తున్నారని, రామానుజస్వామి చెప్పారు

ఉత్సవ సభకు అధ్యక్షత వహించిన మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పత్తిపాటి సత్యనారాయణగారు, తమ పూర్వ పుణ్యఫలితం వల్ల నే యీవాటి సభకు అధ్యక్షత వహించే మహాభాగ్యం తమకు లభించిందని అన్నమాచార్యులు, ప్రహ్లాద, నారద సనక సనందనాదుల శ్రేణికి చెందిన మహానుభావుడని స్తుతిస్తు తమఉపన్యాసంలో ఇలా చెప్పారు.

"శ్రీ నాథుడు, పోతన మహాకవులు పదిహేనవ శతాబ్దమున ప్రథమార్థ భాగములో ఉన్నారు. దాదాపు అదే సమయమున, అనగా యిప్పటికి మునుపు 528 సం. ముల క్రితం రాయలసీమలో అన్నమయ్య జన్మించెను. వైష్ణవ మతము స్వీకరించినతిరుపతి అన్నమయ్య అన్నమూర్తి మూర్తి పాదపద్మాలను సేవించి తన్మయుడయ్యెను ఈ సమకాలపరిపాదితాతి, వారాయణుడు కాళిదాసు మాడ్కి దేవి ప్రపాదమున విద్యసంపాదించెను. పశికందుగా ఉన్నప్పటికే, తిల్లి వెంకటపతిపాటలు పాడినిదే, అన్నమయ్యనిద్రపహాయ్యేవాడు కాదట ఈయన విష్ణుభక్తి ఉగ్గుపాలతో పుట్టినవి కాబోలు. పదుబారవయేట, శ్రీనివాస దర్శనమునకు వస్తుండగా వెంకటాద్రి సమీపించగా వేదుద్భావచేతి, దూర్గాయాసముచేత అలసి, చెట్టుల దగ్గర పెట్టుకొని నిద్రించు చుండగా, అలిమేలుమంగమ్మతల్లి దర్శనభాగ్యం ఆయనకు లభించినది కుర్రవానిఉదంతము తెలిసి, జాలికొంది, వాయనా చెప్పులువదిలిపచ్చినగాని స్వామిదర్శనము లభించనిది చెప్పినదట. ఆప్రకారము చేయనిశ్చయించుకొని, ఆపెనుద్దేశించి ఒక కీర్తకము చెప్పాడట.

అన్నమాచార్యుల రచనలను గురించి, అధ్యక్షులిలా అన్నారు

"బమ్మెర పోతి రాజు, రాజులను లక్ష్యముచేయలేదు విజయనగర సామ్రాజ్యమునకు చెందిన నరసింహరాయుడు అన్నమాచార్యుల మృదు మధుర గానమును వినగోరి పిలిపించి, ఆయనపాటలను విని పంతోషపూర్వకముగా బహూకరించాడు. మరియొక పారి రప్పించి దేవస్తుతిని విన్నాడు ఈ పారి తిరుమలగూర్చి సంకీర్తనచేయమని నరసింహరాయుడు కోరగా "హరిమయమంగుని కొనియాడు నాజిహ్వ వినుకొనియాడెంగా నేర" దని తిరస్కరించాడు. అంతే రాయలకుపట్టరాని ఆగ్రహమువచ్చి, అన్నమాచార్యులకు పంకెలను వేయించి చెరసాలలో పెట్టించాడు. భక్త రామదాసుమాదిరే వెంకటపతిని స్తుతించగా ఆళ్వారులాలు విడిపోయినవి భటులు రాయలకు ఈ సంగతినిని వేదించినాడమ్మళ్ళ, తిరిగినుమనులో తిరిగి పంకెళ్లు వేయించాడు "శ్రీనివాసస్తుతిచేయ ఈపారిగూడా పంకెళ్లు తొలగిపోగా, రాయలు అన్నమాచార్యుల పదములకు మ్రొక్కి అపరాధమును పైపని ప్రార్థించాడు. అన్నమాచార్యుడు భగవత్ సాక్షాత్కారము గలవాడని నిరూపించుటకు ఆయన జీవితములో యిలాంటి అద్భుత సన్నివేశాలు యిలాంటి అద్భుత సన్నివేశాలు ఉన్నవి తాయ వతో క్కడపం కీర్తనలపద్ధతినిమార్గ్నమైనవి. శ్రీ త్యాగయ్య త్యాగయ్య మొదలగు భక్తులకు ఆదర్శమైనాడు పిరందరూ పూరి జాములు పురుషార్థమును గురించి సంకీర్తన చేశారు. యోగవైరాగ్య కృంగార మార్గములు, భక్తుడు 82 వేల సంకీర్తనలు వ్రాసినట్లు ద్విపద రామాయణం సంస్కృతమునకు వెంకటాచల మహాత్మ్యము మొదలుగాగల ఉద్గ్రంథములు నెన్నింటినో రచించిన మహానుభావుడు. ఇటి ద్రవిడులువ్రాసి రచనలు, ఆయన మహాభక్తి ఇన్ని తరాలవరకు కొలగర్భమున మరగుపడి ఆంధ్రప్రపంచమునకు తెలియకపోవుట శోచనీయం. నా మిత్రులు శ్రీ. శ్రీ. ప్రభాకరశాస్త్రి గారి కృషివల్ల నే, యీ అమూల్యరత్నములు, బయటపడినవి.

ఆయన ప్రారంభించిన కార్యమును దేవస్థానంవారు పటుదలతో కొనసాగించుచుండుట మహానందము ఉత్సవముల ద్వారాను, వెంకీర్తనల పాటద్వారాను, అన్నమాచార్యుల కీర్తనలను జనసామాన్యంలో ప్రచారం చేయుటకు దేవస్థానంవారు చేస్తున్న కృషి ప్రశంసనీయము. కాని ప్రభుత్వమువారు ఈ పరమభక్తుని కీర్తనలు కొన్నింటినైనా పాఠ్యగ్రంథములో చేర్చి, పాఠశాలల్లో బాలబాలికలు, ఉదయము, సాయంత్రము పాడునట్లు చేయవలెను, పిన్నవయస్సులో నాటిన భక్తిబీజములు, పెద్ద వయస్సు వాటికి పెరిగి వృక్షములై పరిఢవిల్లగలవు. బాలబాలికలకు పత్రికీర్తన నేర్పుటకు తక్కని మార్గం. పిదప సత్యనారాయణగారు కొన్ని కీర్తనలను చదివి, వాటిలోని భావగాంభీర్యాన్ని, భక్తిరసాన్ని వివరించారు.

"మంత్రి జపము, కష్టపాపన సులభమస్యాములు గావు. నామ జపము, నామసంకీర్తన, భక్తియోగముతో కూడినవి. మనసును పవ్వార్గములో పెట్టుటకు యింతకన్న సులభి మైనమార్గము లేదు. ఆ బాలగోపాలము, కృషిచేసి యీ కీర్తనలుపాడి, వాటిభావములను తెలుసుకొని సంసారమునుండి తరించుదురని ఆశిస్తున్నాను" అని అధ్యక్షులు తమ ఉపన్యాసాన్ని ముగించారు

తరువాత తిరుపతి ఆడిషనల్ జిల్లా మునసబు శ్రీ కె. ఎం. కృష్ణమూర్తి గారు, అన్నమాచార్యుల మహిమను గురించి ఉపన్యసించారు

న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణ రావుగారు, అన్నమాచార్యుల పాటల పోటీలో గెలుపొందినవారికి పారితోషకములు పంచి పెట్టారు.

పారితోషకములు పొందినవారి పేర్లు

మొదటి బహుమానం కే విజయ, రెండవ బహుమానం కే హరిరావు, మూడవ బహుమానం కే లక్ష్మి, నాల్గవ బహుమానం సి పద్మా, ఐదవ బహుమానం సి. వి. కౌసల్య

శ్రీ మతి డి. శ్యామల, శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగార్లు సభలో పాటలు పాడి చేశారు. నిన్న రాత్రి యీ దినుక విద్వాంసులు అన్నమాచార్యుల పాటలతో కచ్చేరి జరిపారు.

శ్రీ యుతులు పి. అంకయ్య పుసయూర్, పి. వీరయ్య చౌదరి, ఏ శ్రీనివాస రాఘవన్, బాల మురళీకృష్ణ, కే. మల్లికార్జునరావు, ప్రయాగ నరసింహశాస్త్రి. (స్వ. వి.)

ప్రభుత్వోద్యోగులకు 'మామూళ్ళు'

ఇంజనీర్ల వద్దకు పడవల ఆసాముల రాయబారం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, ఏప్రిల్ 9. ప్రభుత్వ శాఖల్లోని కొందరు ఉద్యోగులకు "మామూళ్లు" ఇవ్వటం, వారు పుచ్చుకోటం అవాస్తవమైన సంగతి అందరికీ విదితమే. రిజిస్ట్రేషన్, కోర్టులు, పోలీసు, రెవన్యూ, పి. డబ్లియు. డి, కాబడి ఆదాయపు పన్నులశాఖ రాశాఖలలోని ఉద్యోగులకు మామూళ్లు మామూలైపోయాయి ఈ మధ్య కొందరు పడవల ఆసాములు స్థానిక ఇంజనీర్లల వద్దకు వచ్చి, మామూళ్ల విషయంలో తమకు, ఇరిగేషన్ లాంచీ సూపరింటెండెంట్లకు రాజీచేయమని విన్నవించుకున్నారు ఇంతకుముందు పడవకు అర్థరూపాయి మామూలట ఇప్పుడు 'పరల పెరుగుదలల దృష్ట్యా' రూపాయి మామూలు అడుగుతున్నారట దానివల్ల పన్నెండణాలకు తగ్గించుకోవలసిందిగా సిఫారసు చేయమని ఈ ఆసాములు ఇంజనీరను కోరారు వాస్తవానికి లంచం పుచ్చుకున్నట్లు ఋజువైతే ఆ ఉద్యోగిని డిస్మిస్ చేయాలి కాని "మామూలు"-లంచం క్రింద కన్పిస్తుందా? ఈ లంచం, కాబడిలో ఒక భాగంగా అనాదిగా వస్తోంది- అందువల్ల మామూలు అయింది "మామూలు" శిక్షార్హమైన పని నిందార్థాభ్యాసం కాదని, లోగడ ప్రభుత్వాన్నిల్ తీర్పు చెప్పిందట ఆ తీర్పును మన్నిస్తే, ఈలాంటి సూపరింటెండెంట్ల దర్జా వ్యాయమస్మృతి మైనదయి పోయి, అచారమవుతుందికాని వ్యాయం కాకుంటే, ఇప్పుడు వందలమందిని డిస్మిస్ చేయాల్సి వస్తుంది, ఈ విషయమై తమ తీర్పు నివ్వాలని తెలియ జేయవలసిందిగా స్థానిక ఇంజనీరింగ్ శాఖవారు పైవారికి వ్రాశారని తెలుస్తోంది.

లైసెన్సు లేకుండా తాకట్టు వడ్డీ వ్యాపారం

జగ్గయ్యపేటలో యిద్దరి అరెస్టు: జామీనుపై విడుదల

జగ్గయ్యపేట, ఏప్రిల్ 8. స్థానిక పురాణపర్తపుడు చింతా వెంకటశేషానందం తన భార్య అన్నపూర్ణమ్మ పేరుతో లైసెన్సు లేకుండా తాకట్టు పెట్టుకుకటూ వడ్డీవ్యాపారం చేయుచున్నందుకు పోలీసు సబ్ ఇన్స్పెక్టరు గారు లెఖపుస్తకములు పట్టుకొని ఉభయులపైన కేసు పెటినారు ముద్దాయిలను జామీనుపై వదలినారు.

కౌన్సిల్‌లో ఆంధ్ర ముస్లిముల ప్రాతినిధ్యం

మదరాసు, ఏప్రిల్ 13. యస్. యం కే బియబాని అబుల్ అజీం ఖాన్, డా॥ ముహమ్మద్ ఇస్మాయిల్ యస్ హబీబుల్లా, ముహమ్మద్ బేగ్ గార్లు కవర్నరుగారిని కలుసుకొని పార మెంటు కుగాని రాష్ట్రాలఅంసీకారాని ఒక ముసీం అయినా ఎన్నకోబడలేదని ఆంధ్రముస్లిముల హక్కులను రక్షించటానికి పార్శ్యాపైనంతిముంది ముస్లిం ముఖ్యమంత్రులకు కవర్నరుగారు వాగ్దానము చేయుచుకలేనని విజ్ఞప్తి అందజేశారు.

జనసామాన్యానికిఅభ్యుదయాన్ని సాధించే విధానాలే ఆదర్శాలు

సన్మానసభలో కొత్త మంత్రులు డా॥ఎం.వి. కృష్ణరావు, పట్టాభిరామారావుగారల ప్రసంగాలు

మదరాసు, ఏప్రిల్ 14. కొత్త మంత్రులుగా నియమితులైన డా॥యం. వి కృష్ణరావు, శ్రీ యస్. వి పట్టాభిరామరావుగార్లను అభినందించుటకుగాను నిన్న సాయంత్రం గాంధీ బగలులో శ్రీ వి యస్ జి రావు నివాసమైన "రమణ" అనే గృహంలో అతిథి సత్కారబృందంవారు అల్పాహారవిందు చేశారు. ఆంధ్ర న్యాయమూర్తులు పురప్రముఖులు కర్తృ మహాశయులు శాసనసభ్యులు పలువురు విందుకు విచ్చేశారు

శ్రీ ఏ యస్. జి రావుగారు మంత్రులకు అతిథులకు స్వాగతమొసగుచూ డా॥ యం. వి కృష్ణరావు, శ్రీ పట్టాభిరామారావుగారు మంత్రిపదవులు బడసినందుకు అభినందించి శ్రీ గిరిగారిని వారినిగూర్చి మాట్లాడమని కోరారు.

శ్రీ వి. వి గిరిగారు కొత్త మంత్రులను అభినందించి వారు మంత్రివర్గంలో ప్రజామనోరంజకముగా పేరు చేసి పేరు ప్రతిష్ఠలను బడయగల్గుదురని ఆశించారు మనకు స్థిరమైన మంత్రివర్గం తప్పక ఉండాలి అయితే అది ప్రజాస్వామ్య సిద్ధాంతాలనుపరించి పురోభివృద్ధికి దోహదం యివ్వగల ప్రభుత్వంగా మండకపోతే మనకృషి వృథాయగును. ఈ ప్రయత్నం మదరాసు రాష్ట్రంలో విఫలమైతే యిక్కడేకాకుండా యావద్భారతంలో నియంతృత్వ పరిపాలనకు దారితీయ గలదు. మన రాష్ట్రంలో ప్రజానీకానికి శ్రేయస్సు కలుగజేసే సంపూర్ణమైన పోపులిస్టిక్ ప్రజాస్వామ్యము నెలకొల్పుటకు కాంగ్రెసు ప్రభుత్వం ప్రయత్నించాలి ప్రతిపక్షంగానుండి విమర్శలు చేయడం గాని ప్రజలకు వాగ్దానాలు చేయడం గాని సులభం అధికారంలో వచ్చేటప్పుడు అటి వాగ్దానాలను అమలుపరచడం కష్టం కాంగ్రెసువాదులు యిటువల అనుసరించిన పద్ధతులను చూచి జనసామాన్యంలో సన్నిహిత సంబంధములను కలుగజేసుకొని ప్రజల కష్టసుఖాలను అరసి వారికి రాజకీయ స్వరాజ్యమే కాకుండా ఆర్థిక స్వరాజ్యం కూడా లభింపచేయటానికి కృషి చేయాలి అట్టి విశేష భాగ్యతను శ్రీ రాజాజీ వాయకత్వాన ఏర్పడిన మంత్రివర్గం సాధించునని ఆశిస్తున్నట్లు శ్రీ గిరిగారు అన్నారు.

డాక్టరు యం వి కృష్ణరావుగారు సభవారు తమకుచేసిన గౌరవమునకు కృతజ్ఞతను తెలిపి మూతన రాజ్యాంగంలో ప్రథమ జనరలు ఎన్నికల అనంతరం ఏర్పడ్డమంత్రివర్గంలో తమకుస్థానం లభించడం గొప్ప విశేషంగా భావిస్తున్నామని అందులో గల బాధ్యతి పయితం గుర్తెరిగి యున్నామని చెప్పారు శ్రీ గిరిగారు చెప్పినట్లు జనసామాన్యం అభ్యుదయాన్ని చేకూర్చగల ప్రజాస్వామ్యమును పాటించే ఆదర్శము పెటుకొని అట్టి బాధ్యతను నిర్వహించుటకు శక్తికొలది కృషి చేయగలమని అన్నారు తమ ప్రయత్నంలో ప్రజలు తోడ్పడగల్గుదురని ఆశిస్తున్నామని చెప్పారు జనరలు ఎన్నికలలో పోటీచేసిన వివిధపక్షాల విధానములలో జేరియడల ప్రజా సమ్మతము కలదనే పంగతి నిర్ధారణగా తేలినపిమయున్నదనియు యీ విషయమై ప్రజాభిప్రాయం పీరూపణ చేసే ముఖ్యభాధ్యతి పట్టభద్రుల నియోజకవర్గంలోని వివిధ రంగాలలోనుండే విజ్ఞానవంతులకు ఓటర్లమీద నున్నదని శ్రీ కృష్ణరావుగారు చెప్పారు. పార్టీల విభేదాలుగాని వ్యక్తిగత ద్వేషాలుగాని లెక్కచేయకుండా తాము ప్రజాభ్యుదయ కరమైన కార్యములను సాధించుటకు శక్తికొలది కృషి చేయగలమని అన్నారు

శ్రీ యస్. వి. పి. పట్టాభిరామరావుగారు తమకు శ్రీ కృష్ణరావుగారికి యిచ్చినరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డా॥ పి ఆర్. రెడ్డిగారి నాయకత్వమున పని చేసే భాగ్యం లభించి కొంతి అనుభవం చేకూరినదని యిపుడు శ్రీ రాజాజీకంటే గొప్పనాయకుని నాయకత్వంక్రింద పనిచేసే అవకాశం కలగడం మహాభాగ్యమని పెంచుచున్నారని చెప్పారు ఆంధ్రలో గ్రామాలు వివిధ కక్షులవల్ల చీలిపోయి యుంటున్న పనియం గ్రామాభ్యుదయ శాఖా మంత్రిత్వం తమకు చేకూరియున్నందున తాను గ్రామాలలోని కక్షులు విభేదాలతో యే మాత్రం ప్రమేయం లేకుండా మొత్తం గ్రామ ప్రయోజనమను లక్ష్యముగా పెట్టుకొని వ్యవహరించుటకు శక్తికొలది కృషి చేయ వెంచియున్నట్లు చెప్పారు శ్రీ వి యస్ జి రావుగారి ధన్యవాదాలతో సభ ముగిసింది.

ధాన్యం కంట్రోలు ధరలో మినహాయింపు

చెల్లనేరదని కోర్టుతీర్పు

(స్వకీయ విలేఖరి)

సుడివాడ, ఏప్రిల్ 10. ధాన్యం కంట్రోలు ధరలో మినహాయింపు చెల్లనేరదని స్థానిక ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టువారు ఈ పట్టణ వాస్తవ్యుడు వెంకటపురుషోత్తమ శాస్త్రిగారు ప్రభుత్వంపై వేసిన ఒకదావాలో తీర్పుచెప్పి, వాదికి వడ్డీఖర్చులతో డిక్రీ ఇచ్చారు.

దావా వివరాలు ఇవి. కృష్ణాజిల్లా లోని రైతులు తమవద్దవున్న మిగులు ధాన్యమును కంట్రోలు రేటుప్రకారం 1949 ఆగస్టు 15-వ తేదీ లోగా ప్రభుత్వానికి అమ్మవలెనని, ఆతేదీ దరిమిలా అమ్మిన ధాన్యానికి బస్తా 1 కి 12 అణాలు మించకుండా కంట్రోలురేటులో తిగ్గించడమనునదీ కృష్ణాజిల్లా కలెక్టరు జల్లాగెజట్‌లో ప్రకటించారు వాది 1949 ఏప్రిల్ లో తిరిధాన్యమును ఎవరూ కొనటంలేదని కలెక్టరుకు తెలియచేశాడు తర్వాత పెసెంబరులో ధాన్యం అమ్మాడు గడువు దాటిన మీదట అమ్మినందున బస్తా 1 కి 12 అణాల చొప్పున మినహాయించి వారికి డబ్బు లెక్కించబడింది. ఆ మినహాయింపు లా ప్రకారం చెల్లదనీ, మినహాయించిన మొత్తంకూడా ఇప్పించవలెననీ వాది కలెక్టరుకు నోటీసుఇచ్చాడు అయినా అది చెల్లించనందున వాది ఈ దావా వేశాడు.

వాది తరఫున కొజ కృష్ణారావు, అట్లూరి ధర్మారావుగార్లు వాదించారు.

ఆ కడుపునొప్పి బాధను ఇప్పుడే అణిచి వేయండి!

నిర్లక్ష్యంచేయబడిన అజీర్ణబాధ బాలాప్రమాదకరమౌతుంది

మీకు వాస్తవంగా ఇష్టమైన అనేక ఆహారపదార్థాలను అజీర్ణభయం మూలంగా తినడం మానివేస్తే, జీవితం పగం భర్తినట్లుంటుంది. మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు ప్రమాదకరమైన అనేక వేదనలనుండి అజీర్ణతా విముక్తులౌనర్చి తోడ్పడినది. అదే విధంగా దానిని మీకుకూడా తోడ్పడ నివ్వండి

బక్క మోతాదు కొన్ని క్షణాలోపునే అజీర్ణబాధను నివారిస్తుంది. దీనిని నియమంగా సేవిస్తే, అజీర్ణానికి మూలకారణమైన వర్షిత బాలావరకు తక్కువగుతుంది. నిర్లక్ష్యంచేయబడిన అజీర్ణబాధ బాలాప్రమాదకరమైనదనీ, నేటి అవ్యవస్థతే మన్మంటు తీవ్రవేదనకలుగుచుండునని, తుదకు అతిప్రమాదకరమైనదనీ, పరిశీలకులనట్టే వర్షిత ఏర్పడుచుందన్న సంగతి జ్ఞానం ఉంచుకొంటే కనుక మీరు మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరుని భరంచేసి, జీవితాన్ని పార్థకమొనర్చుకోదాలిస్తే, మీకు వచ్చినట్టి పుష్టికరమైన రకరకాల దుష్యమైన ఆహారపదార్థాలను సేవించే భాగ్యంపొందండి.

జ్ఞానం ఉంచుకొండి. మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు అగణ్యమైన ప్రయోజనకరమైనది-కనుక, అనేకమంది దీనిని అనుకరించడానికి ప్రయత్నిస్తారు. అందువల్ల "అలెక్స్ పి. మెక్లీన్" సంతకం ఉన్న ఆకుపచ్చ పడుకనే మీరు జాగ్రత్తగా కనిపెట్టకొనాలి.

మెక్లీన్ బ్రాన్డ్ స్టమక్ పౌడరు

వ్యాపారి వివరాలకు శ్రీ ఎల్. మోరినా, నన అండ్ కోస్ (ఇండియ) లిమిటెడ్ పో బా 6527, బొంబాయి 26, పో బా. 387 కలకత్తా. పో బా 1870, మద్రాసు.

ట్రెడ్ రబ్బర్

మరియు మరమ్మతు పరికరాలు

* శ్రేష్ఠమైన ఫోం ప్రొడక్టులు
* రిబ్ రబ్బర్ మాటింగులు
* ఆటోమోబైల్ & సైకిల్ సామానులు
* పారిశ్రామిక రబ్బరు షీటింగులు
* పాదరక్షల సామానులు, సోల్ & హీల్, ట్యూబింగులు వగైరా.



National
Tyre&RubberCo.of India.Ltd.

కోట్టయం

దిగువ పేర్లు దీపోలు.

వైట్ రోడ్ అంబాతోపేట. కెంబుగాగ 2 | 330 తంబుచెట్టి వీధి, మద్రాసు | 36 పిడ్డాకర్ వీధి

టెండరు నోటీసు

డివిజనల్ ఇంజనీరుగారి ఆఫీసు, (హైదేసు) అనంతపురము

అనంతపురము, హైదేసు డివిజనల్ యింజనీయర్ గారు వేలు వేసిన టెండర్లు 7—5—52 తేదీన సాయంత్రము 4 గంటలవరకు అనంతపురము, తాడిపత్రి రోడ్డు, తాడిపత్రి మునిసిపల్ లిమిట్సులోపల 82/2-84/3 మైలు పిమెంటు కాంక్రీటు వేయుటకు గాను టెండర్లు తీసుకొందురు అదే దినము సాయంత్రము 4-15 నిమిషములకు తెరవబడును.

2. డిపాజిట్టు మొత్తము పనికి గాను దలవాలు టెండర్లుతో పంపవలయును అట్లు లేనియెడల ఆ టెండరు నిరాకరింపబడును

3. డిపాజిట్టు మొత్తము రూ 8800/- హైదేసుకు రిజిస్ట్రీ డిపాజిట్టునకు చెల్లించవలెను

4. టెండరు షెడ్యూలులందుగల ప్రతి ఒక పేజీయందు టెండరు దేయువారు సంతకము చేసి పంపవలెను.

5. ప్రతి టెండరు మొబిలిమాడి అదాయపు పన్ను చెల్లించినట్లుగ ఇన్‌కంటాక్సు

రాయలసీమ క్షామ నివారణకు కృషి

విద్యార్థులకు ఫెడరేషన్ నాయకుల విజ్ఞప్తి

గుంటూరు, ఏప్రిల్ 9 ఆంధ్ర రాష్ట్రవిద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు తిల్లాప్రగడ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి యస్ ఆర్. దాసరి రాయలసీమకు తక్షణం జరగవలసిన సహాయాన్ని గురించి ఇల్లా ప్రకటిస్తున్నారు.

గత మాసం రోజులనుండి పత్రికలు జిల్లాల్లో వివిధప్రాంతాల్లో క్షామపరిస్థితి నివారణకు చేస్తూ యిరిగి ప్రజాసేవకులతోపాటు క్షామనివారణ కార్యక్రమంలో ముందుకు వస్తున్నందుకు విద్యార్థిసోదరులకు అభినందనలర్పిస్తున్నాం. కాని నేడు నెమ్మదిగ పడుతున్న క్షామనివారణ కార్యక్రమాన్ని గ్రామాల్లో, పట్టణాలలో విద్యార్థి యువకులుకలిసి మరింత తీవ్రతరం చేయాలని, ప్రతిప్రాంతానికి వంట చేసి వ్యాపింపచేయాలని కోరుతున్నాం. మన సేవకు చేసనిశెలవులు మంచి తరుణం. యిందు కమగుణ్యంగా యీ క్రందివిధంగా కరువునివారణ కార్యక్రమాన్ని తీవ్రతరం చేయాల్సిందిగా విద్యార్థి యువజనసోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

గ్రామాల్లో, పట్టణాల్లో విద్యార్థులు, యువకులుకలిసి దళాలుగాయేర్పడి రాయలసీమ కరువునుగురించి, తిక్కణాంధ్ర రాష్ట్ర నిర్మాణాన్నిగురించి ప్రభోధించే పాటికలు, పద్యాలు, పాటలు, యింకా యితర వైజ్ఞానిక ప్రదర్శనాల ద్వారా, బహిరంగసభల్లో పుస్తకాల పంపిణీద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి అవివాదగ్రస్త ప్రాంతాలతో తక్షణం రాష్ట్రాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ పిటిషన్ మీద వేలాదిప్రజల సంతకాలను సేకరించాలి సభల్లో తీర్మానాలు చేసి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలి యింటింటికి తిరిగి ధనధాన్యరూపాల్లో కరువు నివారణ నిధిని సేకరించాలి ప్రత్యేకంగా రైళ్ళలో, బస్సు స్టాండ్లలో దళాలు పై విధంగా ప్రచారం జరుపుతూ నిధి వసూళ్ళను విరివిగా చేయాలి వసూలు చేసిన నిధిని మీ ప్రాంతాలలోగల ఐక్యకమిటీకి లేక కొద్దిజిల్లాల్లో పనిచేస్తుందో ఆ రాష్ట్ర ఐక్య క్షామనివారణ కమిటీకిగాని పంపాలి

పైకార్యక్రమాన్ని అమలుజరపడం మాత్రమేగాక ఎప్పుడు పరిస్థితి అప్పుడు కరువు ప్రాంతాలకు వెళ్ళి వాలంటీరుగా పనిచేయడానికి సిద్ధంగా వుండాలి మృత్యువాతబడకుండా కర్షకులుప్రాంతాల్లో ప్రజలను రక్షించాలి, అంటువ్యాధులను నివారించడానికిగాను వైద్యసేవకు వంట చేరావలసిందిగా మెడికల్ విద్యార్థి సోదరులకు, యువకడాక్టర్లకు విజ్ఞప్తిచేస్తున్నాం

విద్యార్థులకు విజ్ఞప్తి

గుంటూరు, ఏప్రిల్ 8 హిందూ కాలేజి సంఘ సేవాసమితి అధ్యక్షుడు మందలపర్తి ఉపేంద్రకిర్త గారు విద్యార్థులకు ఈ దిగువ విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ సెలవులలో క్షామనివారణ విధులను వసూలుచేసే కరువుప్రాంతములలో అవి వినియోగమగునట్లు మాడవలసి యున్నది రామకృష్ణ మిషన్ హైస్కూలు కృషించి పనిచేయుచున్నారు. జట్లు జట్లుగాపోయి విద్యార్థి సోదరులు వారికి పాయముచేయుటకూడ అవసరము ఇది ముఖ్యమైన సంఘసేవగా భావించి మన విద్యార్థులకు ఈ పూనికకలుగు పట్లుగ ఉపాధ్యాయులందరూ ప్రోత్సహింతురని ప్రార్థించుచున్నాను.

కడప, చిత్తూరు జిల్లాలలో రామకృష్ణసేవాసమితివారికి ఎందరైనా సేవకులు అవశ్యకమగుచున్నారు ఈ విషయమై ఆంధ్ర విద్యార్థులందరూ ఐకమత్యముతో పనిచేసే అన్నాచెల్లెలకు సేవదిర్చ కడంగుదురుగాక యని కోరుచున్నాను

ఇక పశుగ్రాసమును గూర్చి ఒక మాట. పశ్చిమ గోదావరిలోని కొన్ని తాలూకాలవారు (ముఖ్యముగా తాడేపల్లిగూడెము తాలూకావారు) దాళ్వాలగా వచ్చిన కొల్లేరు భూములలోని గడ్డిని కరవు జిల్లాలకు ఎగుమతి చేసిన అది పద్దెనియోగమగును. అంగుళ ప్రభుత్వము, రైతులు పూనుకొనవలసి యున్నది

చిల్లపల్లిలో ఐక్యసంఘం ఏర్పాటు

చల్లపల్లి, ఏప్రిల్ 10 రాయలసీమ క్షామ నివారణకృషి సందర్భంలో దివితాలూకాలోని వివిధ రాజకీయ సంఘాలకు చెందినవారు 15 మంది చిరువోలు కుటుంబరావుగారి అధ్యక్షతన యీ మధ్య ఇక్కడ సమావేశమయ్యారు క్షామనిధి వసూలు చేయుటకు ఈ క్రింది వారితో తాత్కాలిక కమిటీని ఎన్నుకోవడమైంది అధ్యక్షుడు: కె. వి. ఆర్. దీక్షితులు, ఉపాధ్యక్షులు చండ్ర రామలింగయ్య (ఎం ఎల్ ఎ) కార్యదర్శి కొవూరి కుటుంబరావు, సహాయ కార్యదర్శులు మండవ శ్రీరామకృష్ణయ్య, డా॥ టి హెచ్. రావు, కోశాధ్యక్షులు చిరువోలు దుర్గాప్రసాదరావు, కాట్రగడ్డ భాస్కరరావు, డా॥ జి. వి. కృష్ణయ్య, సభ్యులు బుచ్చి కోటయ్య (పార్లమెంటు సభ్యులు) మీర్ వాహెగుల్లా, మొదలగువారు

సమావేశములో రూ 152/-లు 18 బస్తాల ధాన్యము, 5 బండి గడ్డి 4 జతల బట్టలు యిచ్చుటకు తీర్మానములు చేయబడినవి.

అనంతపురం జిల్లాలో క్షామ నివారణ పనులు

సంజీవరెడ్డి వెంకట్రావుగార్ల పరిశీలన

అనంతపురము, ఏప్రిల్ 10: ఆంధ్ర ప్రజా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారును, శ్రీ కళావెంకట రావుగారు రాయలసీమ క్షామ ప్రాంతాలలో సంచారం చేస్తూ, 8, 9 తేదీలయందు యీ జిల్లాలోని కదిరి ధర్మవరం - అనంతపురం తాలూకాలలోని వివిధ ప్రదేశములను దర్శించారు. అధికారులచేతను, అనధికార సంస్థలచేతను నిర్వహింప బడుతున్న క్షామ నివారణ కార్యక్రమములను పరిశీలించి తమ వలహాల నొసగిరి. ఇతర జిల్లాలకంటె ఇచ్చట కార్యక్రమము వారికి కొంత తృప్తికలిగించినట్లు తెలియుచున్నది.

పార్లమెంటు సభ్యులు శ్రీ పైడి లక్ష్మయ్యగారును జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ. వి వేమారెడ్డి ఎం ఎల్. ఎ. తాడూరు వారితోపాటు క్షామ ప్రాంతములందు తిరిగి అచటి ప్రజల కష్టసుఖములను విచారించారు.

కల్యాణదుర్గం గ్రామాలకు లారీలద్వారా మంచినీటి సరఫరా

అనంతపురం ఏప్రిల్ 11 త్రాగునకు నీళ్లులేక బాగా అవస్థలు పడుతున్న కల్యాణదుర్గం తాలూకాలోని తిగ్గుపర్తి మొదలగు గ్రామములకు సుమారు 10 మైళ్ల దూరంలో ఉన్న పెన్నానది నుంచి లారీలద్వారా నీరు తెప్పించి సరఫరా చేయుటకు అధికారులు యేర్పాటు చేశారు. రోజుకు ఆరు తడవలు లారీ నీళ్లు నింపుకొని వచ్చి గ్రామములకు అందించుటకు సమ్మతించినట్లు తెలియుచున్నది

కొత్తగూడెంలో రాయలసీమ క్షామనివారణ కమిటీ

కొత్తగూడెం, ఏప్రిల్ 9 రాయలసీమ క్షామనివారణ నిధి వసూలుచేయుటకై శ్రీ వేముల లక్ష్మీనారాయణగారు చెప్పిన కృషి ఫలితంగా పేటి పాయంకాలము 7-30 గం॥లకు, కూలీలైన వెల్ ఫేర్ సెంటరులో శ్రీ వి రామచంద్రన్ గారి అధ్యక్షతను ఒక సభ జరిగినది పలువురు పురప్రముఖులు, కార్మికప్రముఖులు, పత్రికప్రముఖులు సభకు వచ్చారు

కులమత విచక్షణకు, రాజకీయపార్టీలకు సంబంధము లేకుండా అందరూ వ్యక్తిగతంగా, కమిటీని నిర్ణయించుటకు శ్రీ వేముల లక్ష్మీనారాయణగారు ప్రతిపాదించిన సూచనపై చాలా సేపు వర్చలు జరిగినవి ఆకుల లక్ష్మీనారాయణగారు, ఎం. ఎస్ జార్జిగారు, టి యం. రెడ్డిగారు, పి. చలపతిరావుగారు లతో కనుకంది పాల్గొన్నారు

తదుపరి, పార్టీలతో సంబంధము లేకుండా కమిటీని ఎన్నుకొనుటకు non party కేంద్రమునకే వసూలు చేసిన విధిని పంపుటకు సభవారు ఏకగ్రీవముగా తీర్మానించి పిమ్మట ఈ క్రింది కమిటీని ఎన్నుకొన్నారు అధ్యక్షుడు వి బెల్లి ఎస్ పి కంపెనీ జనరల్ మేనేజరు, ఉపాధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్ గవర్నమెంటు లేబర్ వెల్ ఫేరు ఆఫీసరు), డి ఆర్. కాలే (బిల్డింగ ఇంజనీరు) కె ఆర్. అబ్బయ్య ఎం వై. విస్వామి, ఆకుల లక్ష్మీనారాయణ, కార్యదర్శి. వి. రామచంద్ర, సహాయ కార్యదర్శులు ఎం బాలకృష్ణయ్య, కోశాధికారి ఎం ఎస్ జార్జి, తారల సోమశేఖరం, సభ్యులు పి చలపతిరావు, వేముల లక్ష్మీనారాయణ, ఎం కొమరయ్య, ఎం రాజారావు, ఎస్ శేషగిరిరావు, పులిపాక రాజం, టి యం రెడ్డి, టి పమ్ములు, కె దేవదాస్, వి సత్యనారాయణరావు వాయాసు, బి బుల్లయ్య, యం. శివదర్శిని, బి ఎన్. రెడ్డి, మోరిశెట్టి వెంకటనారాయణ, అవధారి, టి రాములు ఎ వి గోపాలరావు, డి కోదండం, సి హెచ్ హనుమంతరావు, రావుల రాజం, సి హెచ్ బాబయ్య

విజయవాడ క్షామ నివారణకమిటి

విజయవాడ, ఏప్రిల్ 11 ఈ పట్టణ రాయలసీమ క్షామ నివారణ సంఘ సభ్యులు 9 వ తేదీన, విజయవాడ బట్టల వర్తకుల సంఘ కార్యాలయంలో, మున్సిపల్ కౌన్సిల్ డా॥ టి వి యస్ చలపతిరావుగారి అధ్యక్షతన సమావేశమై, యీ దిగువ వారిని క్షామ నివారణసంఘ కార్యనిర్వాహక వర్గమునకు ఎన్నుకొన్నారు

అధ్యక్షుడు డా॥ టి వి యస్ చలపతిరావు, ఉపాధ్యక్షులు శ్రీ శంకర శివరామచంద్రరావు (అడ్వొకేట్ వ్యాయవాది సంఘ అధ్యక్షుడు) డా॥ కాగంటి సూర్యనారాయణ (మెడికల్ ఆఫీసర్ పేటేమేక్ అధ్యక్షుడు) శ్రీ గొల్లపాని కొలు (బోకు వస్త్ర వ్యాపారుల సంఘ అధ్యక్షుడు) శ్రీ కొట్రగడ్డ మధుసూధనరావు శ్రీ తిమ్మన పోతిరాజు (ఎం ఎల్ ఎ) కార్యదర్శి టి కె విశ్వనాథం సహాయ కార్యదర్శులు బనవ అప్పలస్వామి కొత్తపీతి రామాంజనేయులు కోశాధికారి కొజ అయోధ్యారామయ్య (బోకు వస్త్ర వ్యాపారి)

సాధ్యమైనంతత్వరలో కనీసం 10 వేల రూపాయలు వసూలుచేయడానికి, నిల్వయించుకొన్నారు. ఆంధ్ర ఐక్యక్షామ నివారణ సంఘాన్ని యేర్పాటుచేసే నిమిత్తం కొద్దిరోజుల్లో జరుగనున్న సమావేశానికి, పలువురు ప్రతినిధులను నియమించారు. శ్రీయుత అధ్యక్షుడు, కార్యదర్శి కె మధుసూధనరావు, కెరుమూరి అంజయ్య గారలు.

క్షుధార్తులకు సహాయంలో మోసాలు

హరిసర్వోత్తమరావుగారి హెచ్చరిక

ఆనందాశ్రమం, ఏప్రిల్ 9 గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి పిట్లు వ్రాయుచున్నారు.

క్షామబాధిత ప్రాంతాల్లో కష్టనివారణకుగాను ఐచ్ఛికసేవ చేయదలచుకున్న యువకులకును, ఇతరులకును కొద్దిపాటి శిక్షణయేగా యిప్పుడవసరమని యెంచి అటి శిక్షణకు తగిన ఏర్పాట్లు కావించిన ఆనందాశ్రమం వారిని నేను అభినందించుచున్నాను ప్రభాకరాచార్యులుగారుండి ఆ కార్యక్రమములో పాల్గొనుటచేత యెంతవరకు దానివలన ప్రయోజనము కలిగిందో వారికు అర్థమైంది. మన దేశములోను, ఇతర దేశములలోను, నేటి రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిస్థితులను బట్టిమానవస్వభావము విచిత్రముగానడచుచున్నది క్షామకాలములోకూడాతన స్వలాభముకొరకు మానవుడు తన సంస్కారము లేని విపరీతాల్లో కలిగిపోవుకొని కృశించి నశిస్తువుండే బీదసాదల సొమ్మును అపహరించడం విషాదకరమైన మానవపతనంగా కనిపిస్తున్నది

బాధుల అప్పటికు జీవనపు టప్పులకు పత్రికాధిపతులు ఏర్పాట్లుచేసి వేలకొలది దరఖాస్తు సమావాలు అచ్చువేసి ఉచితంగా పంచిపెట్టుతుంటే, డబ్బిస్తేగాని దొరకనివి ప్రచారం చేసే, తాను స్వయంగా అమ్మవేయించి ఘోరానికి రూపాయిరెండూ లాగిన మానవుడున్నాడంటే ప్రజల అజ్ఞానాన్ని ఇతడు ఎంతవరకు స్వలాభంకోసం ఉపయోగించుకోడానికి ప్రయత్నించివాడో స్పష్టము అవుతోంది నోటిమాటగా దరఖాస్తుచేస్తే దానికి చర్య అంతా పుచ్చుకొని లోన్సు తహసీల్ దారు దరఖాస్తుదారు గ్రామానికిపోయి డబ్బు పంచిపెట్టవలసినదిగా అధికారులు ఉత్తర్వు చేసియుంటే, అదికాదని ప్రజల మధ్య పెట్టి క్రింది ఉద్యోగస్థులు చెందినవలసిన అప్పులో మూడవ వంతువరకు కాజేయడం కొన్ని చోట్ల పరిపాటయినట్లు రూఢిగా తెలుస్తున్నది ఇటీవలి జరుగగ రాదని లోక్ తహసీల్ దారే ప్రత్యేకంగా శిక్షణ శిబిరంలో వివరించి నపుడు వాపోటవారికి నిజంగా ఆనందం కలిగింది ఆకురజ్జాపంలేని ప్రజలు 100 కి 95 మంది యింతే ఈ దేశంలో ఏర్పాటే నియమాలు నిబంధనలు మాత్రాలు తెలియక అల్లాడే ప్రజలను మోసగించడం అతిసులువు అటువంటి మోసాలు జరుగడంచేతి ప్రభుత్వానికి ప్రభుత్వములవారి అధికారులకు ఇతర శాఖవారికి పనిచేసే పెద్దలకు అందరికి పేరుప్రతిష్ఠలు చెడి అవసరమైన ప్రజా సంక్షోభం కలుగడానికి వీలున్నది అందులో కడుపు కాలి పశు మందుతుంటే ఈ సంక్షోభం చాలా ఎక్కువైదుండు నగీండకుఅవకాశాలు ఏర్పడుతుని కాబట్టి పరిణామ విషయ వివరణలో కానికి అందచేయడం నేటి క్లిష్ట పరిస్థితులలో అవశ్యకము, అత్యవసరము

నెల్లూరు జిల్లాలో తిండికీ, నీటికీ కరువు

కరువునివారణ సంఘం ఏర్పాటు

నెల్లూరు, ఏప్రిల్ 10 ఈ మధ్య ఇక్కడ జరిగిన జిల్లా రైతు సంఘ సమావేశంలో దర్శి, పొదిలి, ఉదయగిరి, కనిగిరిలాంటి మెట్ట ప్రాంతాలలో తీవ్రతర మౌతున్న కాటక పరిస్థితుల గురించి చర్చించారు తక్షణం కరవు నివారణ కార్యక్రమం కొనసాగించి, బాధిత ప్రజలకు తోడ్పడను అన్ని పార్టీల సంయుక్త కమిటీని నిర్మించవలెనని తీర్మానించి, యీ క్రింది వారితో నెల్లూరుజిల్లా కరువు నివారణ కమిటీని ఏర్పరిచారు యీ కమిటీ యితర అన్ని పార్టీలతోనూ, వ్యక్తులతోనూ, సంప్రదించి కలసివచ్చే అందరినీ యింగులో కో-ఆప్టు చేసుకొనుటకు, అన్ని తాలూకాలలోనూ తక్షణం కరువు నివారణ కమిటీలను యేర్పరుచుటకు ధాన్యం, ధనం, గడ్డి మొదలైన తక్షణ సహాయాన్ని పోగుచేయుటకు తీర్మానించారు

కమిటీ సభ్యులు మంగళగిరి వారాదాసు, పి వి రఘుపయ్య, (పార్లమెంటు సభ్యులు), జి.సి కొండయ్య వి శంకరయ్య, జి యలమందారెడ్డి, కాళారెడ్డి, కె కృష్ణారావు, బి రామకృష్ణారెడ్డి, కె రామయ్య, శింగరాజు రామకృష్ణయ్య, యస్. వేమయ్య (యం యల్ ఏ లు) అల్లంపాటి రామచంద్రారెడ్డి, యం శంకరయ్య, మహాదేవయ్య (రైతు సంఘాధ్యక్షులు) పందిరెడ్డి కేశయ్య, దుగ్గినేని మూలకొండ్రాయుడు, అప్ప బాచార్యులు, యం కేశవులు, పి పి రెడ్డి, బి. వగ సింహులుశెట్టి, వేణుంబాక విరాఘవరెడ్డి, పి జి కె రెడ్డి, పి సి రెడ్డి గారు. ఈ కమిటీ సమావేశములు జి సి కొండయ్య (యం. యల్ ఏ) గారిని కమిటీ కన్వీనరుగా ఎన్నుకున్నారు కరువుతో బాధపడుతున్న మెట్ట ప్రాంతాలలో పర్యటించి వాస్తవిక పరిస్థితుల సేకరించడము, ఆయా ఏరియాలలో, ఐక్య కరువు నివారణ సంఘాలను యేర్పరచను ఒక సబ్ కమిటీని జిల్లాలో డెల్టా ప్రదేశాలు పండితే తాలూకాలలో పర్యటించి విభజనాల సేకరణకు మరొక సబ్ కమిటీని నియమించారు

నెల్లూరుజిల్లా మెట్ట తాలూకాల్లో

క్షుద్బాధితులకు ధాన్య దానము

కదిరి తాలూకాలో రామకృష్ణ మిషన్‌వారి కృషి

అనంతపురం, ఏప్రిల్ 8 అనంతపురంజిల్లా కదిరితాలూకా క్షామ ప్రాంతములోని ప్రజల క్షుద్బాధ తీర్చుటకు రామకృష్ణ మిషన్ వారు అప్పటప్పట కేంద్రములు నేర్పరచి ధాన్య దానము చేస్తున్నారు. ఇదివరకు నిర్వహింపబడుచున్నవి గాక ఒంటెద్దిపల్లె, పెదబల్లె గ్రామములందు మరిరెండు కేంద్రములు స్థాపింప తీర్మానించుకొన్నారు సుమారు రెండు వందల కుటుంబములకు ధాన్యము ఉచితముగా పంపిణీచేయబడుచున్నట వైరెండు కేంద్రములును నేడో రేపో జిల్లా కలెక్టరు టి జె దేవప్పగారి యొక్కయు, ఆయన పత్నీ మణి యొక్కయు యాజమాన్యమున ప్రారంభింప నేర్పాట్లు జరిగినవి రామకృష్ణ మిషన్‌కు చెందిన శ్రీ లోకనాథన్ గారు ఈ కేంద్రముల నిర్వహణ బాధ్యత వహింతురని తెలిసినది.

పశుగ్రాసము సరఫరాచేయు కేంద్రములూడా ఇంతిలోనే ప్రారంభింపబడునని తెలియుచున్నది.

ఆర్ యస్ యస్ క్షామ నివారణ సహాయ సమితి

అనంతపురం, ఏప్రిల్ 11: క్షామ ప్రాంతంలోని ప్రజల సంరక్షణకు విరాళాలు వసూలుచేసి నిర్మాణ కార్యక్రమముద్వారా పని కల్పించుటకు బావులను లోతుచేసి మంచినీటి వసతి కల్పించుటకు గంజికేంద్రాలు, పశుపోషణ కేంద్రాలు మొదలగువాటిని యేర్పాటు చేయుటకు ఆవిరాళములను వినియోగించే నిమిత్తం అనంతపురం జిల్లా ఆర్. యస్. యస్ సమితి ఒకటి 9వ తేదీన స్థాపింపబడినది ఈ క్రిందివారు కమిటీ సభ్యులుగా నియమింప బడినారు

శ్రీయుతులు యం భాయప్ప, (అధ్యక్షుడు), డా॥ వి కె రాజారావు (ఉపాధ్యక్షుడు), ఎ. వెంకటస్వామి (కార్యదర్శి), డి సూర్యప్రకాశరెడ్డి (సహాయ కార్యదర్శి) టి వంకయ్యరాయశెట్టి (ట్రజరరు), గొంది సూర్యనారాయణ శెట్టి, పి లక్ష్మీకాంతిరావు, జి. పుల్లన్నగారు (ఇతర సభ్యులు)

7 4-52వ తేదీ బెజవాడ తీర్మానము వంగీకరిస్తూ విరాళములు వసూలుచేయుటకును, 4 గంజికేంద్రములు ఈ 15వ తేదీనుండి ప్రారంభించి ప్రతి కేంద్రములోను 300 మందికిగంజిపోయుటకు, గ్రామములేక కృశించు పాడిపశువుల సంరక్షణకొరకు గోశాల స్థాపించుటకు చేతివారికి పనికల్పించుటకొరకు కేంద్రం స్థాపించుటకు నిశ్చయించు నున్నారు అవసరమైనచోట బావులను లోతుచేసి నీటివసతి కల్పించుటకుగూడా పంకల్పించారు (స్వ వి)

ఆనందాశ్రమంవారి సహాయ కృషి

ఆనందాశ్రమం, ఏప్రిల్ 9.

రాయలసీమ నిర్మాణ కార్యకర్తల సంఘ కార్యదర్శులు ఆర్. కె రామలింగారెడ్డి వి వీరబ్రహ్మము గార్లు ఇట్లు వ్రాయుచున్నారు -

ఈ సంఘ కార్యవర్గం తీర్మానించిన మేరకు కడపజిల్లాలో క్షామ నివారణకు గాను 4 కేంద్రములు ఏర్పాటు జరిగినది 2-వ బస్సులు తాలూకా మల్లెపల్లెలో విశోభాజీ క్షామ నివారణ కేంద్రమును ప్రభుత్వ గ్రామాభ్యుదయశాఖ డైరెక్టరుగారు ప్రారంభించారు.

ఈ ప్రాంతములో ఖాదీ ఉత్పత్తికి ఎక్కువ అవకాశము లున్నవి ఇప్పట్లో ఈ పరిశ్రమ స్త్రీలకు వృద్ధులకు ఎక్కువ తోడ్పడుతుంది. బీదవారిలో రాట్నములు లేని వారికి ఉచితముగా రాట్నములయిచ్చుటకు ప్రయత్నించుచున్నాము నూలు పడకు పూలీకు ధాన్యము యిచ్చుటకుకూడా ప్రయత్నములు చేయుచున్నాము కమలాపురం తాలూకాలో కూడా ఈ పరిశ్రమకు మంచి అవకాశములున్నవి ఈ కేంద్రములలో గర్భిణీలకు గంజిలేకుండా గటి ఆహారము యివ్వదలచినాము మేము స్థాపించిన కేంద్రములకు ధాన్యము, పైకము, విరాళములు యివ్వదలచినదిగా ఆయా సంస్థలను నిర్మాణ కార్యకర్తలను ప్రభుత్వము వారిని కోరుచున్నాము

పొట్టేలుకు కుర్రవాని బలి

ఇల్లెందు, ఏప్రిల్ 7 పూసపల్లి గ్రామంలో బదరంగి బొమ్మయ్య అనే 11 సంవత్సరాల ఒకబాలుడు ఎడ్లనతోలుకొని పోయియుండి ఒక ఇప్పచెట్టు నీడలో ఆడుకొనుచుండగా ఆ గ్రామానికి చెందిన ఒక పొట్టేలు వానిపైనబడి పాటలో పొడిచి దంపివేసింది

దర్శి, పొదిలి, ఉదయగిరి, కనిగిరి, కందుకూరు, ఆత్మకూరులలో కొన్ని ప్రాంతాలు, తీవ్రమైన నీటి కరువుతో బాధపడుతున్నాయి కనిగిరిలోను ఉదయగిరి, సీతారాంపురం గ్రామాదులు. ఇల్లా నే యింకా నెల్లూరుజిల్లాలో బావులు సంపూర్ణంగా ఎండి పోయ్యాయి యిటి నీటికరువున్న ప్రదేశాలకు తక్షణ నివారణను కలిగించాలి ప్రభుత్వం తక్షణం కలుగచేసుకొని పోరింపవలెను - బావులుపూడిక తీయించుటకు క్రొత్త బావుల నిర్మాణంలాంటి నివారణ పర్యలకు పూనుకోవాలని తీర్మానించారు.

ప. గోదావరి జిల్లాలో క్షామనిధి వసూళ్ళు

ప్రదేశ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి పర్యటన

[స్వకీయ విలేఖరి]

ఏలూరు, ఏప్రిల్ 8 ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుల ఆదేశం ప్రకారం, సంఘ ప్రధాన కార్యదర్శి గారు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు, శ్రీయుతులు పడిమ పల్లి తిరుపతిరాజు, కొండ కృష్ణంరాజు, కొండ గాంధీరాజు, దత్తాడ రామరాజు, లప్పక ముని స్వామిగార్లతోగలసి, జాతీయవారపంద ర్భంలో, రాయలసీమ క్షామనిధి వసూళ్ళనిమిత్తం జిల్లాలో పర్యటిస్తున్నారు వారు 6, 7 తేదీలలో, ఏలూరు, భీమవరం, పూళ్ళ గ్రామాలలో యింటింటతిరిగి ఈ క్రింద తెల్పబడిన ధాన్యం, రొఖ్కమూ, వసూలు చేశారు.

మొత్తం జాతీయవారంలో 1000 బస్తాలకు తక్కువకాకుండా వసూలు చేయవలెనే సంకల్పంతో, శ్రీ సత్యనారాయణరాజుగారువగైరాలు పర్యటిస్తున్నారు. వారుచేసిన వసూళ్ళ వివరములు ఈ క్రింద యివ్వబడినవి

శ్రీ గారపాటి చినకనకయ్యగారు, ఏలూరు 100 బస్తాలు శ్రీ వర్రినిడి చలమయ్యగారు, పూళ్ళ, 25 బస్తాలు, శ్రీయుతులు కళ్ళి వెంకటేశ్వరరావుగారు, పూళ్ళ, శ్రీ పుప్పాల రామమూర్తిగారు పూళ్ళ, 20 బస్తాలు, శ్రీ కొండ సీతారామరాజుగారు, సుండుగొలను 15 బస్తాలు, శ్రీమతి భొమ్మదేవర, హేమలతాదేవి, పంగిడిగూడెం, శ్రీ పట్టిబంగారయ్య పూళ్ళ, శ్రీ పట్టి పార్థసారథి పూళ్ళ, 12 బస్తాలు. శ్రీ కొండ వెంకట్రాజు, భీమడోలు, శ్రీ ముద్దుల పాపకాలరావు, పూళ్ళ 10 బస్తాలు, శ్రీ తోట కృష్ణమూర్తి. పూళ్ళ 8 బస్తాలు, శ్రీ పుప్పాల గోపయ్యశాత్రి, పూళ్ళ, శ్రీ పంజా సత్యనారాయణ, పూళ్ళ, శ్రీ పునికలి వెంకట్రాజు, సుండుగొలను, తిలా 6 బస్తాలు, శ్రీ చెట్టిపల్లి గాంధీరావు, జగన్నాథపురం, శ్రీ దుర్గంపూడి ధర్మరాజు సుండుగొలను, శ్రీ మామిళ్ళపల్లి బాపయ్య, సుండుగొలను, శ్రీ వగ్వాల వెంకట్రామారావు, సుండుగొలను, శ్రీ తాడి రామరాజు, వీరుడోలు, శ్రీ ఎలమర్తి భీమశంకరం, భీమడోలు, శ్రీ తోట భావాని, పూళ్ళ, తిలా 5 బస్తాలు శ్రీమతి దుర్గంపూడి రామమ్మ, సుండుగొలను, శ్రీ కొండ వరిసింహరాజు, సుండుగొలను, శ్రీ దత్తాడ సత్యనారాయణరాజు, భీమడోలు, శ్రీ బాదర్వాడ వెంకట్రాజు, భీమడోలు, శ్రీ పడపట సూర్యనారాయణర్తి, భీమడోలు గార్లు తిలా 4 బస్తాలు శ్రీ కళ్ళి వాగేశ్వరరావు పూళ్ళ, శ్రీ ఇళ్ళ పోమన్న భీమడోలు, శ్రీ కొండ కృష్ణంరాజు, భీమడోలు, శ్రీ పెప్పాల పోతురాజు, పూళ్ళ, శ్రీ ఆళ్ళ రామారావు, పూళ్ళ శ్రీ ముద్దుల చెంచువాగపూర్ణ గోపాలరత్నం, పూళ్ళ, శ్రీ నూకల వెంకటేశ్వరరావు, పూళ్ళ, తిలా 8 బస్తాలు శ్రీ నూకల సుబ్బారావు పూళ్ళ, శ్రీ పిరవలి అప్పారావు, పూళ్ళ, శ్రీ పూళ్ళ కోదండరామయ్య పూళ్ళ, శ్రీ యలమర్తి లక్ష్మణరావు, భీమడోలు శ్రీ అప్పక మునిస్వామి, భీమడోలు, శ్రీ బాదర్వాడ వెంకటసుబ్బరాజు, భీమడోలు, శ్రీ బి ఎస్ రాజు, భీమడోలు, శ్రీ మావులేటి ఈశ్వరరాజు, సుండుగొలను, శ్రీ దుర్గంపూడి పర్వీజారాయణరాజు, సుండుగొలను శ్రీ బాదర్వాడ బ్రహ్మశివాచ్యుతి హరహర నారాయణరాజు, సుండుగొలను మామిళ్ళపలి సుబ్బారావు, సుండుగొలను, శ్రీ కొండ పీతారామరాజు, భీమడోలుగార్లు తిలా 3 బస్తాలు. శ్రీ పాపాయి సత్యనారాయణ, సుండుగొలను, శ్రీ బాదర్వాడ గోపాలరాజు, సుండుగొలను, శ్రీ గుర్గంపూడి వెంకట్రాము, సుండుగొలను, శ్రీ మావులేటి చిరంజీవసత్యనారాయణరాజు, సుండుగొలను, శ్రీ మావులేటి రాధాకృష్ణంరాజు, సుండుగొలను, శ్రీ బాదర్వాడ నాగరాజు, సుండుగొలను, శ్రీ యలమర్తి గంగరాజు, భీమడోలు, శ్రీ మంచిరాజు చినవంకటరత్నం, భీమడోలు, శ్రీ కందులపాటి రంగయ్య, పూళ్ళ, తిలా 1 బస్తా ధాన్యం విరాళములు యిచ్చారు

వీరుగాక, శ్రీ రాజాబొమ్మ సేవరి వరసింహరావునాయుడు జమీందారు పంగిడిగూడెం రు 500/-లు న్నూ, శ్రీ కొండ పాండురంగరాజుగారు సుండుగొలను, రు 200/లున్నూ విరాళము యిచ్చారు యిప్పటికి, 6, 7 తేదీలలో మొత్తం 871 బస్తాల ధాన్యం రు 700 రొఖ్కమున్నూ వసూలైనది.

రేపల్లె తాలూకాలో కృషిక్ పార్టీ వసూళ్ళు

రేపలె, ఏప్రిల్ 9 రేపలె తాలూకా రాయలసీమ క్షామనివారణ సంఘాధ్యక్షులు శ్రీ పేలూరు వారయ్యగారి విజ్ఞప్తిచేస్తున్నారు. లోక్ పార్టీ కార్యకర్తలున్నూ, అభిమానులున్నూ, ఆయా గ్రామ క్షామనివారణ సంఘాలున్నూ చందాలు వీలయినంత త్వరగా వసూలుచేయవలెను ఇంతవరకు సేకరించిన ధన, ధాన్య, వివరములను వీలయినంత తొందరగా కోశాధికారి శ్రీ పాతూరి అదివారాయణగారికి అప్పగింతిపెట్టవలెను. వారు రేపల్లె కిషాన్ బజారులో శ్రీ పసుగళ్ళ సుబ్బయ్యగారి కొట్లు తీసుకొని ఖాళీగా వుంచారు.

వసూళ్ళు

కృషిక్ పార్టీవారు మూరెపల్లిగ్రామములో 20 బస్తాల ధాన్యమున్నూ, 5 బండ్లగడ్డిన్ని వసూలు చేశారు

కొవూరు గ్రామములో మహిళామండలితరఫున శ్రీయుతి తుమ్మల శ్రీరామమ్మగారు 8 బస్తాల ధాన్యం వసూలు చేశారు

సజ్జావారిపాలెం

పల్లభి సేని వెంకటప్పయ్యగారు 2 బస్తాలధాన్యం, 1 బండి గడ్డి పల్లభి సేని కుటుంబరామయ్యగారు 1 బస్తా ధాన్యం, 1 బండిగడ్డి పల్లభి సేని వెంకట సుబ్బయ్యగారు 2 బస్తాల ధాన్యం, 1 బండిగడ్డి పల్లభి సేని పరంధామయ్య 1 బస్తా. మైసేని పుండరీకాక్షయ్య 1 బస్తా దండెమూడి సుబ్బయ్య 15 మానికలు, మైసేని వెంకటనరసయ్య 10 మానికలు పల్లభి సేని వెంకటప్పయ్య 10 మా బొప్పన కుమారరాజా 25 మా యార్లగడ్డ వెంకటసుబ్బయ్య 20 మా దండెమూడి సుబ్బయ్య 25 మా. పల్లభి సేని నరసయ్య రూ 1. దండెమూడి సుబ్బయ్య 25 మా. ఈ సత్యనారాయణ 4 మా పల్లభి సేని సుబ్బారావు 10 మా దండెమూడి సుబ్బయ్య 5 మా పల్లభి సేని కృష్ణయ్య 10 మా. పల్లభి సేని కోటేశ్వరరావు 40 మా. శివకపల్లి గురవయ్య 1మా పల్లభి సేని రాజారావు 5 మా ఈ కృష్ణమూర్తిగారు 4 మా దండెమూడి అప్పయ్య 5 బొలిశెట్టి నాగయ్య 20 మా. బొప